


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

వాలంటీర్లు పౌరసేవకు పరిమితం కావాలి. వారు రాజకీయ జోక్యం చేసుకుంటే కుదరదు. ప్రజల వ్యక్తిగత సమాచారం సేకరించడం ద్రోహం. వాలంటీర్ల తీరుతో చాలా ప్రమాదం పొంచి ఉంది. గుంటూరులో వాలంటీర్ల అత్యుత్సాహమే ఇందుకు నిదర్శనం.
– టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

## గత నాలుగేళ్లుగా...

# ఏమున్నది గర్వకారణం?



- జగన్‌రెడ్డి పాలన సమస్తం.. పరపీడన పరాయణత్వం !
- ఎంతో ఆశించి ఒక ఛాన్స్ ఇస్తే ఒరిగిందేమిటి?
- ఏ వర్గమూ ఎందుకు సంతోషంగా లేదు?
- నలుగురిలో నవ్యాంధ్ర ఎందుకు నవ్వులపాలౌతోంది?
- జగన్ మూలాలు, వికృత మానసికతే ఈ అరిష్టానికి కారణం

3

జగన్ నాశనం చేసిన

## రాష్ట్రాన్ని గాడిన పెడతా!



- అసమర్థతతో పోలవరాన్ని..... కక్షతో అమరావతిని నాశనం చేశారు
- అధికారంలోకి వచ్చాక సవాళ్లను అధిగమించి సంపద సృష్టిస్తాం... సంక్షేమం అందిస్తాం
- జల్లికట్టుకోసం తమిళనాడు ఏకం అయ్యింది... రాష్ట్రం కోసం మనం ఏకం కాలేమా?
- వాలంటీర్లకు ప్రజల వ్యక్తిగత సమాచారం ఎందుకు?
- మహాశక్తి కార్యక్రమం ద్వారా మహిళల జీవితాల్లో పెను మార్పులు
- మీడియాతో చిట్ చాట్ కార్యక్రమంలో టీడీపీ అధినేత చంద్రబాబు

4



## వైసీపీ ఫేక్ ప్రాపగాండపై లోకేష్ న్యాయపోరాటం

వివరాలు 7వ పేజీలో..

## రాయలసీమలో ఇంకా తగ్గని యువగళం ప్రకంపనలు!

వివరాలు 8వ పేజీలో..

## పోలింగ్ కేంద్రాలు మార్పు చేయండి

కలెక్టరు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే గద్దె

వివరాలు 11వ పేజీలో..

యువగళం దెబ్బకి

## ప్యాలస్ పిల్లి షేక్ అయింది!



- అడుగుపెట్టనీయమన్నారు, 2వేల కి.మీ.లు నడిచా!
- మీది పోలీసు బలం... నాది ప్రజాబలం
- హామీలు నెరవేర్చమంటే లాఠీలతో కొట్టిస్తారా?
- అంగన్ వాడీల పోరాటానికి టిడిపి సంఘీభావం
- బాబాయ్ మర్డర్ జగనాసుర రక్తచరిత్రే!
- దళిత సిఐ ఆత్మహత్య చేసుకుంటే పోలీసు సంఘాలు ఎక్కడ?
- ఉదయగిరిలో 3వేల ఎకరాలు కొట్టేయడానికి సజ్జల స్కెచ్
- కొండాపురం బహిరంగసభలో యువనేత నారా లోకేష్

5,6

**కపట సాక్షి**

## రాష్ట్రంలో రోడ్లు మెరిసిపోతున్నాయట- జగన్ అక్రమ మానస పత్రిక కపట 'సాక్షి'



- గుంతలమయమైన రహదారులు గాలిలో ఎగిరే ముఖ్యమంత్రికి కనిపించవుకదా!
- బడ్జెట్ దామాషా ప్రకారం గత తెదేపా ప్రభుత్వం కంటే రోడ్లపై తక్కువ ఖర్చు చేసిన జగన్ రెడ్డి
- అయినా.. వాస్తవాలను గుంతల్లో కప్పిపెట్టచూస్తున్న జగన్ సొంత పత్రిక

11

| యువగళం జైత్రయాత్ర | ఇప్పటి వరకు నడిచిన దూరం: 2039.4 కి.మీ. | 12-7-2023 నడిచిన దూరం: 19.5 కి.మీ. |
| --- | --- | --- |

చైతన్యరథం

# యువగళం-జనవాణి
# 154వ రోజు




## 12-07-2023

**కొండాపురం, ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గం (శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా).**

**తీరప్రాంత ప్రజల అవసరాలకు కూడా వైసిపి ఇసుక మాఫియాల అనుమతి తీసుకోవాలా?!**

ఈరోజు చోడవరం క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభించాను. అడుగడుగునా వివిధవర్గాల ప్రజలు చెబుతున్న సమస్యలు వింటుంటే నాలుగేళ్ల రాక్షసపాలనలో జనం ఎంతలా అవస్థలు పడుతున్నారో అర్థమైంది. నేలటూరుకు చెందిన దారపునేని నారాయణ తమ కష్టాలను తెలియజేస్తూ... గత ప్రభుత్వంలో ఎన్ ఆర్ఈజిఎస్ కింద రూ.14లక్షలతో గ్రామంలో సిసి రోడ్లు వేశాను. గ్రామంలో తాగునీటి సమస్య ఉండటంతో రోజుకు 7 ట్యాంకర్ల చొప్పున ఆరునెలలపాటు తోలాను. రెండింటికీ కలిపి రూ.20లక్షల బిల్లులు రావాల్సి ఉంది. ఎం.బుక్ లు కూడా ఎండిఓ వద్దే ఉన్నాయి. వైసిపిలో చేరితే బిల్లులు ఇప్పిస్తామంటూ వైసిపినేతలు వత్తిడి చేస్తున్నారని వాపోయాడు. మొగిలిచర్లకు చెందిన పల్లపోతు నరసింహ మాట్లాడుతూ... మా గ్రామంలోని మన్నేరువాగులో ఇసుక పుష్కలంగా లభిస్తోంది. వైసిపి నాయకులు అడ్డగోలుగా తవ్వి, రోజూ 20 ట్రాక్టర్ల వరకూ అక్రమంగా తరలిస్తున్నారు. ఊరిలో ఎవరైనా ఇల్లు కట్టుకోవడానికి ఇసుక తోలుకుంటే మాత్రం బెదిరించడం, పోలీసులకు ఫోన్ చేసి ఇబ్బందులు పెట్టడం లాంటివి చేస్తున్నారు. చెరువులో మట్టిని కూడా రైతుల పొలాలకు తోలుకోనీయకుండా అమ్ముకుంటున్నారని చెప్పాడు. రాష్ట్రంలో వైసిపి ఇసుక మాఫియాకు అడ్డూ అదుపూ లేకుండా పోతోంది. నదీతీర ప్రాంతాల్లోని ప్రజలు వారి అవసరాలకోసం ఉచితంగా ఇసుక తీసుకెళ్లవచ్చని నిబంధనలున్నా బేఖాతరు చేస్తున్నారు. తీరప్రాంతానికి కూతవేటు దూరంలో గల ప్రజలకు దొరకని ఇసుక... చెన్నయ్, బెంగుళూరులో మాత్రం విరివిగా దొరుకుతోంది. గత నాలుగేళ్లుగా జగన్, ఆయన సామంతరాజులు ఇసుక అక్రమరవాణా ద్వారా 10వేలకోట్లు దోచుకున్నారు. రాబోయే చంద్రన్న ప్రభుత్వం మాఫియాలకు తావులేని మెరుగైన ఇసుక పాలసీని అందుబాటులోకి తెస్తుంది.

మార్గమధ్యలో కొండాపురానికి చెందిన ప్రవీణ్ కుమార్ తమ సమస్యను చెబుతూ...నేను బి.టెక్ చదివాను. ప్రైవేటు కంపెనీలో ఉద్యోగావకాశాలు వచ్చినా వెళ్లకుండా పోలీస్ డిపార్ట్ మెంట్ లో చేరాలన్న కోరికతో గత నవంబర్ లో పరీక్ష రాసి, క్వాలిఫై అయ్యాను. మార్చిలో ఫిజికల్ టెస్ట్, మెయిన్స్ ఎగ్జామ్స్ నిర్వహించాల్సి ఉండగా, ప్రభుత్వం వాయిదా వేయడంతో ప్రస్తుతం ఖాళీగా ఉంటున్నానని చెప్పాడు. కాకొల్లువారిపాలెంకు చెందిన రిజ్వానా, నాగసుబ్బులు తమగోడు విన్పిస్తూ... మా బిడ్డలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. పంచాయితీ ఎన్నికల్లో టిడిపికి ఓట్లు వేశామని అమ్మఒడి ఎగ్గొట్టారు. వాలంటీర్లను అడిగితే ఓట్లువేసిన వారివద్దకు వెళ్లి తీసుకోవాలని సమాధానమిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పథకాల అమలులో పార్టీలు, కులం, మతం చూడమని వేదికలపై ఉపన్యాసాలు ఇస్తున్న జగన్మోహన్ రెడ్డి ఈ తల్లులకు ఏమని సమాధానం చెబుతారు?

పాదయాత్ర దారిలో పార్లపల్లికి చెందిన కోటేశ్వరమ్మ తమ బాధలను చెబుతూ... మాకు ఎటువంటి పొలం లేకపోవడంతో కూలీపనులకోసం హైదరాబాద్ వలసవెళ్లాము. గతంలో రెండునెలలకు ఒకసారి వచ్చి రేషన్ తీసుకునేవాళ్లం. గతనెలలో స్థానికంగా ఉండటం లేదంటూ కార్డు తొలగించారు. ఊళ్లో లేనివారికి ఉపాధి హామీ కింద మస్టర్లు వేసి డబ్బులు ఇస్తున్నారు. పొట్టకూటి కోసం హైదరాబాద్ వెళ్లిన మాకు మాత్రం కార్డు తొలగించారని వాపోయింది. మహిళా రైతు కొమ్మి భారతి తమ కష్టాలను తెలియజేస్తూ... ఎకరా 10వేల చొప్పున కౌలుకు తీసుకుని 20ఎకరాల్లో వేరుశనగ నాటాను. నకిలీ విత్తనాల కారణంగా ఎకరాకు 10క్వింటాళ్లు రావాల్సిన దిగుబడి 3, 4 క్వింటాళ్లకు మించలేదు. పంట కూడా నాసిరకంగా ఉండటంతో తక్కువధరకు అమ్ముకోవాల్సి వచ్చింది. రెండేళ్లుగా వరుస నష్టాలు వస్తుండటంతో ఈ ఏడాది వ్యవసాయం మానేసి ఖాళీగానే ఉన్నానని తెలిపింది. రాష్ట్రంలో వైసిపినేతలే నకిలీవిత్తనాల మాఫియాను నడుపుతున్నారు. వ్యవసాయంపై అవగాహన లేని అసమర్థ ముఖ్యమంత్రి అప్పుల్లో రాష్ట్ర రైతాంగాన్ని దేశంలోనే ముందువరుసలో నిలిపాడు. గతంలో రూ.75వేలు ఉన్న మన రైతుల సగటు అప్పు ప్రస్తుతం రూ.2.5లక్షలకు చేరింది. దేశవ్యాప్తంగా ఏపిని రైతు ఆత్మహత్యల్లో 3వస్థానం, కౌలు రైతుల ఆత్మహత్యల్లో 2వస్థానానికి తీసుకెళ్లాడు. రైతులకోసం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇన్ పుట్, డ్రిప్ సబ్సిడీలను జగన్ సర్కారు రద్దుచేసింది. యువగళం పాదయాత్ర ద్వారా రైతుల కష్టాలను తెలుసుకున్నాకే చంద్రబాబునాయుడు అన్నదాత పథకం కింద ఏడాదికి రూ.20వేలు ఇస్తామని ప్రకటించారు. మీకోసం పనిచేసే నాయకుడ్ని ముఖ్యమంత్రిని చేసేందుకు సహకరించాల్సిందిగా కర్షకలోకానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

Yours
Nara Lokesh

**యువగళం పాదయాత్ర షెడ్యూల్**

ఇప్పటి వరకు నడిచిన మొత్తం దూరం: **2039.4** కి.మీ

నిన్న నడిచిన దూరం: **19.5** కి.మీ.

## విరామం

**13, 14 తేదీల్లో యువగళానికి విరామం, 15వ తేదీన 155వ రోజు పాదయాత్ర ఉదయగిరి నియోజకవర్గం కొండాపురం శివారు క్యాంప్ సైట్ నుంచి యథావిధిగా ప్రారంభ మవుతుంది.**



**రాయలసీమ క్షామం**

అగ్రనటుడిగా విరామం లేకుండా నటిస్తున్న రోజులలో 1952 రాయలసీమ క్షామం వచ్చినప్పుడు ప్రజాక్షేమం ఆలోచించి తానే జోలెపట్టి చందాలు సేకరించి రాయలసీమ వాసులకు సహాయం అందించిన ప్రజల మనిషి అన్న ఎన్.టి.ఆర్.

– టి.డి.జనార్ధన్



**వాలంటీర్లకు రెయిన్ కోట్స్ పంపిణీ**

యువ నాయకుడు నారా లోకేష్ చేపట్టిన "యువగళం" పాదయాత్ర 153 రోజుల్లో 2000కిలో మీటర్లు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా, తెలుగుయువత రాష్ట్ర నాయకులు అడుసుమిల్లి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో 'NRI - TDP(Europe&Swiss) సహకారంతో వాలంటీర్లకు మరియు సిబ్బందికి 250 రెయిన్ కోట్స్ పంపిణీ చేశారు. యువనేతను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



**మన చంద్రన్న**

అభివృద్ధి, సంక్షేమ విజనరీ

**రాము బాట ముఖ్యం...**

"రాముని కన్నా రామ బాట ముఖ్యం" అని రామునితోనే యుద్ధం చేసిన ఆంజనేయునిలా దుష్టశక్తి బారి నుండి అన్న గారి సిద్ధాంతాలు నిలబెట్టటం కోసం పార్టీ బాధ్యతలు చేపట్టారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్

చైతన్యరథం

# గత నాలుగేళ్లుగా...

# ఏమున్నది గర్వకారణం?



- జగన్‌రెడ్డి పాలన సమస్తం.. పరపీడన పరాయణత్వం !
- ఎంతో ఆశించి ఒక ఛాన్స్ ఇస్తే ఒరిగిందేమిటి?
- ఏ వర్గమూ ఎందుకు సంతోషంగా లేదు?
- నలుగురిలో నవ్యాంధ్ర ఎందుకు నవ్వులపాలౌతోంది?
- జగన్ మూలాలు, వికృత మానసికతే ఈ అరిష్టానికి కారణం

ప్రజాస్వామ్యంలో ప్రజల మద్దతుతో అధికారంలోకి రావటం ఒక మహత్తర అవకాశం. ప్రజల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా కొన్ని మంచి పనులు చేసి ప్రజలకు గుర్తుండిపోయేలా నడుచుకోవాలని ఏ ముఖ్యమంత్రి అయినా ఆశిస్తారు. ఒక తుఫానులాగ రాజకీయ యవనికపై అరంగేట్రం చేసి పలు సంక్షేమ, పరిపాలనా సంస్కరణలు చేపట్టి చిరస్మరణీయులైన మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఈ కోవకు చెందుతారు. అదే విధంగా.. నారా చంద్రబాబునాయుడు తన నిరంతర శ్రమతో, దార్శనికతతో ప్రజా శ్రేయస్సు కోసం అదే బాటలో నడిచి సమగ్రాభివృద్ధి కోసం తపించి తనదైన ముద్రను వేసుకున్నారు.

ఈ కోణంలో నుంచి చూస్తే గత నాలుగేళ్లకు పైగా అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏ బాటలో నడిచారు? ఇంకొద్ది నెలల్లో తన పదవీ కాలాన్ని పూర్తి చేసుకోనున్న జగన్‌రెడ్డి తనను గుర్తుంచుకునే విధంగా ఏం చేశారు? తన పాలన గురించి రాష్ట్ర ప్రజలు గర్వంగా చెప్పుకో గలిగే విషయాలేమైనా ఉన్నాయా? ఈ విషయాలన్నింటిని లోతుగా పరిశీలించాల్సిన అవసరముంది.

అధికారాంతంలోకి జగన్‌రెడ్డి వచ్చిన తరుణంలో ఆంధ్రప్రదేశ్ పరిస్థితి ఏమిటి? గత నాలుగేళ్లకు పైగా ప్రజలు, పలు రాజకీయ పార్టీలు, ప్రచార మాధ్యమాలు గమనిస్తున్నది, గర్హిస్తున్నది ఏమిటి? అప్పుల కుప్పగా మారిన రాష్ట్రం.. సంక్షేమం ముసుగులో పేదలకు వెన్నుపోటు.. పూర్తిగా కుదేలైన మౌలిక వసతులు.. అగమ్యగోచరమైన రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలపై రోజురోజుకి పెరుగుతున్న దాడులు, దాష్టీకాలు.. హద్దూ, అదుపు లేకుండా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు.. నానాటికి దిగజారుతున్న రైతుల పరిస్థితి.. నైరాశ్యంలోకి కృంగిపోతున్న యువత.. ఛిద్రమైపోతున్న సన్న, చిన్నకారు వ్యాపారస్తులు.. భయంతో పారిపోతున్న పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు..గతంలో ఎన్నడూ లేని విధంగా వంచనకు గురై ఆత్మగౌరవాన్ని కోల్పోతున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు.. విధ్వంసానికి గురౌతున్న పలువ్యవస్థలు.. ప్రశ్నించేవారు, ప్రతిపక్షాలపై నిరంతర ఆంక్షలు, దాడులు.. చెప్పుకోవటానికి కనీసం రాజధాని కూడా లేని మన రాష్ట్ర దుస్థితి. వెరసి గాఢంగా అలుముకున్న అంధకారంలో చిక్కుకొని అలమటిస్తున్న నవ్యాంధ్రప్రదేశ్. ఇదీ నాలుగేళ్ల అనంతరం జగనాంధ్రప్రదేశ్ రూపు రేఖలు. ఇదేనా.. అఖండ మెజార్టీతో అధికారాన్నిచ్చిన ప్రజలు ఆశించింది?

అంధకారంలో కొట్టుమిట్టాడుతున్న నవ్యాంధ్ర నేటి దుస్థితిని చూసి మీడియాలో జోకులు పేలుతున్నాయి. 2014-19 కాలంలో మన రాష్ట్రంలోనే కాక దేశవ్యాప్తంగా ఎంతో ఆసక్తిని కలిగించిన నవ్యాంధ్ర ప్రగతిపథం నేడు దశ దిశ లేని జగన్ రెడ్డి పాలనా నిర్వాకాలతో ఇరుగు పొరుగు రాష్ట్రాల్లో నవ్వులపాలైంది.

## జగన్ రెడ్డి మానసికత

ఎంతగానో ఆశించి ప్రజలిచ్చిన మహత్తర అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా రాజ్యాంగ, ప్రజాస్వామ్య విలువలకు తీవ్ర విఘాతం కలిగిస్తూ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఎందుకిలా ప్రవర్తిస్తున్నారు? ఈ వికృత ప్రవర్తనకు మూలాలు జగన్‌రెడ్డి మానసికతలో దాగివున్నాయి. ఒక మనిషి వ్యక్తిత్వం ఆయన జన్మించిన కుటుంబ నేపథ్యం, విలువలు, తాను చూసిన, పెరిగిన వాతావరణంపై ఆధార పడి ఉంటుందనేది శాస్త్రీయంగా నిరూపితమయింది. ఈ సూత్రం జగన్ రెడ్డికి పూర్తిగా అన్వయిస్తుంది.

జగన్‌రెడ్డి తాత వైఎస్ రాజారెడ్డి ఎదుగుదల, వ్యవహారశైలి, నేరప్రవృత్తి, సహజ వనరుల దోపిడీ, అక్రమార్జన,తన మాటే శాసనమంటూ నడుచుకున్న తీరు పులివెందుల ప్రజలకు మాత్రమే కాకుండా రాష్ట్రమంతటా తెలుసు. డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తిరస్కరించి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేసిన వైనం సర్వవిదితం. చాలావరకు అదే రీతిలో డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి కూడా వ్యవహరించారు. అలాంటి చరిత్ర గల కుటుంబ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న జగన్‌రెడ్డి భిన్నంగా ఎలా ఆలోచించగలరు? ముఖ్యమంత్రి అయ్యాక కూడా తీరు మార్చుకోనందునే జగన్‌రెడ్డికి అధికారమిచ్చిన రాష్ట్ర ప్రజలు నేడు తగు మూల్యం చెల్లిస్తూ మార్పు కోసం ఆతృతతో ఎదురుచూస్తున్నారు.

గత నాలుగేళ్ల కాలంలో అన్నివర్గాల ప్రజలు దోపిడీకి, పీడనలకు గురయ్యారు. ఉన్నత భవిత వైపు ఉరుకులు వేయాలని ఉవ్విళ్లూరిన నవ్యాంధ్ర ఆశలకు అనుగుణంగా.. రాష్ట్ర ప్రజలు గర్వంగా చెప్పుకునే విధంగా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఏమీ చేయలేదని.. ఆయన పాలన సమస్తం పరపీడన పరాయణత్వంగా ముగుస్తోందని వంచనకు గురైన ప్రజలు వాపోతున్నారు.

2014-19 కాలంలో నవ్యాంధ్రకు కొత్త వెలుగులు సంతరింపజేయటానికి అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేసిన బృహత్తర కృషి నేపథ్యంలో.. గత నాలుగేళ్లుగా తన నేర, విధ్వంసకర మానసికతతో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రాష్ట్రంలో నెలకొల్పిన గాఢాంధకారానికి, సకల జన పీడనకు సంబంధించిన పలు అంశాలను వివరంగా తదుపరి సంచికల్లో తెలుసుకుందాం.



# జగన్ నాశనం చేసిన రాష్ట్రాన్ని గాడిన పెడతా!



అమరావతి: రాష్ట్ర విభజన సమయంలో ప్రజలు బాధను అనుభవించారు... రాష్ట్రం కూడా నష్టపోయింది... కానీ రాష్ట్రానికి విభజనతో జరిగిన నష్టం కంటే వైసీపీ పాలనలోనే ఎక్కువ నష్టం జరిగిందని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. సీఎం జగన్ మూర్ఖత్వపు నిర్ణయాలకు రాష్ట్రం బలయ్యిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ తన అసమర్థతో పోలవరాన్ని.... కక్షతో అమరావతిని నాశనం చేశారన్నారు. దీని వల్ల అంతిమంగా నష్టపోయింది రాష్ట్రం, ప్రజలే అని ఆయన అన్నారు. ఉండవల్లిలోని తన నివాసంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో బుధవారం చంద్రబాబునాయుడు చిట్‌చాట్ చేశారు. రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితులు, పాలనా వ్యవహారాలు, ప్రజల సమస్యలు, టీడీపీ నిర్వహించబోయే కార్యక్రమాలపై వారితో తనఆలోచనలు పంచుకున్నారు.

## మహిళల జీవితాలు మార్చేలా మహాశక్తి

మహానాడులో భవిష్యత్‌కు గ్యారెంటీకార్యక్రమంలో భాగంగా ప్రకటించిన పథకాలను మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. ఇప్పటికే బస్సు యాత్ర నడుస్తుందని... మహిళలకు ప్రక టించిన పథకాలపై ప్రత్యేకంగా ప్రచార కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈనెల 14వ తేదీన పార్టీ కార్యాలయంలో మహాశక్తి కార్యక్రమంపై ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని చంద్రబాబునాయుడు చెప్పారు. బస్సులు, కార్ల ద్వారా మహిళా నేతలు, కార్యకర్తలు రాష్ట్ర వ్యాప్తంగా 50 రోజుల పాటు పర్యటనలు చేస్తారని తెలిపారు. ఇందులో భాగంగా వేలాది గ్రామాల్లో డోర్ టు డోర్ ప్రచారం ఉంటుందని చెప్పారు. అన్ని అంశాలు చర్చించిన మీదటే మహిళలకు సంబంధించి తల్లికి వందనం, మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆడబిడ్డ పథకం కింద నెలకు రూ.1500, ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాలు ప్రకటించినట్లు తెలిపారు. ఇవి మహిళల జీవితాల్లో...వారి కుటుంబాల్లో పెనుమార్పులు తెస్తాయని చంద్రబాబునాయుడు అన్నారు. ఆయా పథకాల అమలు ప్రభావాన్ని, ఫలితాలను వివరించారు. మహిళలకు ఇప్పుడు ప్రకటించిన పథకాలే కాకుండా... ఇంకా ఏంచేయవచ్చు అనేవిషయంలో కూడా ఆలోచనలు చేస్తున్నామని చెప్పారు.దసరా రోజున పూర్తి మేనిఫెస్టో విడుదల చేస్తామని చంద్రబాబునాయుడు తెలిపారు.

## సవాళ్లను అధిగమించి సంపద సృష్టిస్తాం... సంక్షేమం చేస్తాం

వైసీపీ ప్రభుత్వ విధ్వంసంకారణంగా టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత అనేకసవాళ్లు ఉంటాయని... అయితే తనకు ఉన్న బ్రాండ్‌తో, పాలసీలతో వేగంగా సంపద సృష్టిచేస్తామని చంద్రబాబునాయుడు చెప్పారు. తద్వారా మెరుగ్గాసంక్షేమ పథకాలు అందిస్తాం అన్నారు. సోలార్ విద్యుత్‌ను సమర్ధ వంతంగా వినియోగించుకుంటే... విద్యుత్ చార్జీలను తగ్గించవచ్చని తాను గతంలో ప్రణాళికలు రచించి.. వాటిని అమలు చేశానని అన్నారు. అందుకే తమ ఐదేళ్ల పాలనలో తాము విద్యుత్ చార్జీలు పెంచలేదు అని చెప్పారు. ఇప్పుడు 50వేల కోట్ల రూపాయల మేర విద్యుత్ చార్జీలభారం పడడానికి కారణం జగన్ ప్రభుత్వ విధానాలు కాదా అని ప్రశ్నించారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన తరువాత విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని చెప్పారు.సోలార్ ఎనర్జీ విషయంలో అమెరికా వ్యాపారవేత్త ఎలాన్ మస్క్ సూచనలకు అనుగుణంగానే తాను సోలార్ విద్యుత్‌ను గతప్రభుత్వ హయాంలో ప్రోత్సహించినట్లు తెలిపారు.పూర్తిస్థాయిలో సోలార్ విద్యుత్ వస్తే...విప్లవాత్మకమైన మార్పులువస్తాయని తెలిపారు.

## పోలవరం పాపం జగన్ దే

రాష్ట్రానికి జీవనాడి లాంటి పోలవరం ప్రాజెక్టును జగన్ తన అసమర్థతతో నాశనం చేశారని చంద్రబాబునాయుడు అన్నారు. పోలవరం పూర్తి అయ్యి ఉంటే రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు నీరు అందేదని అన్నారు. నదుల అనుసంధానంలో భాగంగా తాను ప్రతిపాదించిన ప్రణాళికను చేపట్టి ఉంటే నీటి కరువు అనేది ఉండేది కాదని అన్నారు. అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసి... నీటిని నింపి ఉంటే... వర్షాభావాన్ని సులభంగా అధిగమించవచ్చు అన్నారు. తెలంగాణ కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిచేసుకుందని... ఏపీ మాత్రం పోలవరాన్ని పూర్తి చేయలేక పోయింది అన్నారు.

## జగన్ తాజా దోపిడీ అనంతపురం లేపాక్షి హబ్

జగన్ దోపిడికీ హద్దే లేకుండా పోతుందని... ఇసుక, మద్యం, గనులు దోచుకుంటున్నా జగన్‌కు చాలలేదని అన్నారు. కృష్ణపట్నం, గంగవరం, విశాఖ దస్‌పల్లా భూములు, ఇలా అన్నింటిలోను జగన్ అవినీతికి పాల్పడ్డారన్నారు. ఇది చాలదు అన్నట్లు 8 వేల ఎకరాల లేపాక్షి భూములను మింగేశారన్నారు. బెంగుళూరు ఎయిర్ పోర్టుకు దగ్గర్లో 8 వేలఎకరాలు అంటే కనీసం 10 నుంచి 20వేల కోట్ల రూపాయల ఆస్తి అని అన్నారు. ఈ స్థాయి అవినీతికి పాల్పడ్డవారిని మీడియా కూడా గట్టిగా ప్రశ్నించాలని అన్నారు.

## పెద్ద నోట్ల రద్దు జరగాలి

ఎన్నికల్లో నోట్ల పంపిణీకి, అక్రమాలకు చెక్ పెట్టాలి అంటే పెద్దనోట్ల రద్దు జరగాలని చంద్రబాబు డిమాండ్‌చేశారు.రాజకీయపార్టీలు ఎందుకు ఈ విషయంలో మౌనంగా ఉంటున్నాయి అని ప్రశ్నించారు. జగన్‌లాంటి వాళ్లను అడ్డుకోవాలి అంటే ఈ తరహా సంస్కరణలురావాలి అని అన్నారు.

## దొంగ ఓట్లపై పోరాటం

రాష్ట్రంలో దొంగఓట్ల వ్యవహారంపై పోరాటం తీవ్రతరం చేస్తామన్నారు.దొంగ ఓట్లపై కూడా వైసీపీ ఎదురు దాడిచేస్తోందని... అపార్టీకి అది ఒక్కటే తెలుసని చంద్రబాబు అన్నారు. ఈ విషయంలో డిల్లీలోని కేంద్ర ఎన్నికలసంఘాన్ని కూడా వదిలేది లేదు అన్నారు. ఓట్ల అక్రమాలను అడ్డుకోవటంలో కేంద్ర ఎన్నికల సంఘం కూడా తన నిబద్ధతను నిరూపించుకోవాలన్నారు.

## వాలంటీర్లతో పొలిటికల్ పనులా?

రాష్ట్రంలో వాలంటీర్ల వ్యవస్థ తప్పుడు పనులకు, రాజకీయ వ్యవహారాలకోసం పనిచేయడాన్ని చంద్రబాబునాయుడు తప్పుపట్టారు. వాలంటీర్లు అంటే ప్రభుత్వ సొమ్ముతో జీతం తీసుకుంటున్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాలికానీ...రాజకీయపార్టీకి ఎలా పనిచేస్తారని ప్రశ్నించారు. ప్రజల వ్యక్తిగత సమాచారం వాలంటీర్లు ఎలాసేకరిస్తారని..దీన్ని సహించేదిలేదు అన్నారు. ప్రతివ్యక్తి వ్యక్తిగత సమాచారం వాలంటీర్లు సేకరించడం,దాన్ని రాజకీయపక్షాలతో పంచుకోవడం అత్యంత ప్రమాదక రం అని చంద్రబాబు అన్నారు. వాలంటీర్ల సేవలను గౌరవిస్తాం... కానీ వాలంటీర్లు వైసీపీ కార్యకర్తల్లా పనిచేస్తాం, ప్రజలపై నిఘా పెడతాం అంటే సహిం చబోమని అన్నారు.

## రాష్ట్రమే నాకు ఫస్ట్

వచ్చే ఎన్నికల్లో బీజేపీతో పొత్తు ఉంటుందా అని చిట్‌చాట్‌లో మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు.తాను ఇప్పుడు పొత్తుల గురించి ఏమీచెప్పలేనని... తనకు రాష్ట్రం,రాష్ట్రప్రయోజనాలే ఫస్ట్ అని చంద్రబాబునాయుడు అన్నారు. జగన్‌పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిన సమయంలో తాను తిరిగి దాన్ని గాడిన పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. సీనియర్ పొలిటీషియన్‌గా అది తన బాధ్యత అని... ఒక వేళ ఆ పని తాను సమర్థవంతంగా చేయలేక పోతే తరువాత ఆ బాధ నాకు ఎప్పటికీ ఉండి పోతుంది అని చంద్రబాబునాయుడు అన్నారు.

జల్లికట్టుకోసం తమిళనాడు మొత్తం ఏకం అయ్యింది... రాష్ట్రం కోసం మనం ఏకం కాలేమా? అన్నారు.

దాదాపు రెండు గంటల పాటు జరిగిన ఈ చిట్‌చాట్‌లో మీడియా అడిగిన అనేక ప్రశ్నలకు చంద్రబాబునాయుడు సమాధానాలు ఇచ్చారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడంలో మీడియా భాగస్వామ్యాన్ని గుర్తు చేశారు. మీడియా వాళ్ళు కేసులకో, ఒత్తిళ్లకో భయపడితే.... రాష్ట్రానికి నష్టం చేసిన వాళ్ళు అవుతారని చంద్రబాబునాయుడు అన్నారు.

## కక్ష పూరిత రాజకీయాలతో రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ

ఒక విజన్‌తో నాడు హైదరాబాద్‌ను అభివృద్ధి చేశామని ఆఫలితాలు మనకళ్ల ముందు ఉన్నాయని చంద్రబాబునాయుడు అన్నారు. అలాంటి రాజధాని మనకు ఉండాలని, పెట్టు బడులకు, ఉద్యోగాల కల్పనకు కేంద్రం కావాలని తాను అమరావతిని తలపెట్టినట్లు చెప్పారు. అయితే జగన్ తన కక్షపూరిత రాజకీయాలతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని అన్నారు. దీని వల్ల నష్టపోయింది ప్రజలు, రాష్ట్రం కాదా అని ఆయన ప్రశ్నించారు. ప్రజల ఆస్తిని నాశనం చేసే హక్కు జగన్‌కు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. ఇప్పుడు రాజధాని కేసు డిసెంబర్‌కు వాయిదా పడిందని..అది ఎప్పుడుతేలుతుందో తెలీదు అని అన్నారు. ఈ కారణంగా 5 ఏళ్లపాటు రాజధాని లేకుండా చేసినపాపం జగన్‌దే అని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. తెలంగాణలో మారుమూల ప్రాంతంలో కూడా ఎకరం అమ్మితే రూ.50 లక్షలు వస్తుందని... కానీ నేడు ఏపీలో 10ఎకరాలు అమ్మినా ఆ సొమ్ము వచ్చే పరిస్థితి లేదు అన్నారు. ఒక కియా పరిశ్రమ తెస్తే అక్కడ భూములు రేట్లు పెరిగాయి. సంపద సృష్టి అంటే ఇదే కదా అని ప్రశ్నించారు. ఒక మూర్ఖుడి నిర్ణయానికి తెలుగు జాతి బలి అవ్వాలా... దీనిపై జనం మౌనంగా ఉండాలా అని ప్రశ్నించారు.తాను ఈ వ్యాఖ్యలు జగన్‌పై ఉక్రోషంతో చేయడం లేదని... జరుగుతున్న నష్టం వల్ల ఆవేదనతో అంటున్నాను అని చంద్రబాబు అన్నారు.

ఈనాడుపై అక్కసుతోనే

## మార్గదర్శిపై కేసులు

జగన్ తనను ప్రశ్నించేవారిపై దాడులు చేయడమే విధా నంగా పెట్టుకున్నారని అన్నారు. పవన్‌కళ్యాణ్ ప్రశ్నిస్తే అయనపై వ్యక్తిగత వ్యాఖ్యలుచేసి దాడి చేస్తున్నారని... తాను అడిగితే కూడా అదే తీరున వ్యవహరించారని అన్నారు. తాను అడిగాననే ప్రజావేదిక కూల్చివేశారని... తాను ఉంటున్నాను అని అద్దె ఇంటిపై అవినీతి ఆరోపణలు చేసి తనకు మరక అంటించే ప్రయత్నం చేశారని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను మీడియా సంస్థగా ఈనాడు ప్రశ్నిస్తుందనే అక్కసుతో... మార్గదర్శిపై కేసులుపెట్టారని అన్నారు. మార్గదర్శి చిట్ ఫండ్ చందాదారులకు నోటీసులు ఇవ్వడంపై అయన మండి పడ్డారు. అసలువారిని ప్రశ్నించేహక్కు రాష్ట్ర ప్రభుత్వానికి లేదనిచెప్పారు. పద్మ విభూషణ్ రామోజీరావు వంటి వారిని గౌరవించుకునే విధానం ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. తన వేధింపులకు సహకరించాలని అధికారులపై జగన్ ఒత్తిడి తెస్తున్నారని... ఇందులో భాగంగానే సీఐడీ చీఫ్ సంజయ్ అనారోగ్యం పాలయ్యారని అన్నారు. అధికారులు భయంతో నిబంధనలకు విరుద్ధంగా జగన్ కోసం పనిచేస్తున్నారని అన్నారు.

# యువగళం దెబ్బకి ప్యాలస్ పిల్లి షేక్ అయింది!

ఉదయగిరి: సింహపురిలో నేను సింహంలా అడుగుపెట్టా. అడుగుపెట్టనివ్వం అన్న వాళ్లు అడ్రస్ లేరు, ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 10 నియోజకవర్గాల్లో పాదయాత్ర చేశా, నన్ను నెల్లూరు ఆదరించింది... ప్రజల కష్టాలు నేరుగా చూసా, మీ కన్నీళ్లుతుడుస్తానని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఉదయగిరి నియోజకవర్గ కొండాపురంలో నిర్వహించిన బహిరంగసభలో యువనేత లోకేష్ మాట్లాడుతూ... ఒక్క అడుగు కూడా వెయ్యనివ్వం అన్నారు. 2 వేల కిలోమీటర్లు నడిచాను, ప్రజల్ని కలవకుండా అడ్డుకుంటాం అన్నారు. 154రోజులుగా ప్రజల్లోనే ఉన్నా. మాట్లాడనివ్వం అన్నారు. యువగళం దెబ్బకి ప్యాలస్ పిల్లి షేక్ అయ్యింది. జగన్ ది పోలీసు బలం.. లోకేష్ ది ప్రజా బలం. జగన్ ది రాజారెడ్డి రాజ్యాంగం... లోకేష్ ది అంబేద్కర్ గారి రాజ్యాంగం. అమ్మకి అన్నం పెట్టని వాడు అంగన్వాడీ టీచర్లకు బంగారు గాజులు కొనిస్తానని చెప్పాడు. అంగన్వాడీ కార్యకర్తలకు ఎన్నికల ముందు జగన్ అనేక హామీలు ఇచ్చాడు. నాలుగేళ్లు అయ్యింది ఒక్క హామీ నెరవేర్చలేదు. హామీలు నెరవేర్చకపోగా పోరాడుతున్న అంగన్వాడీ టీచర్లను పోలీసులతో కొట్టిస్తున్నాడు జగన్. అంగన్వాడీ టీచర్ల రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి టిడిపి మద్దతు ఇస్తుంది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ టీచర్ల న్యాయమైన డిమాండ్లు పరిష్కరిస్తాం.

## ఉదయగిరిలో పాదయాత్ర చేయడం అదృష్టం

ఉదయగిరి యూత్ ఉత్సాహం అదుర్స్. శ్రీ కృష్ణ దేవరాయలు పాలించిన గడ్డ ఉదయగిరి. ఉదయగిరి కోటకి ఎంత పౌరుషం ఉందో ఇక్కడి ప్రజలకు అంత పౌరుషం ఉంది. శ్రీ ఘటిక సిద్దేశ్వర స్వామి ఆలయం ఉన్న పుణ్య భూమి ఉదయగిరి. దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన వెంకయ్య నాయుడు గారి రాజకీయ ప్రస్థానం మొదలైంది ఉదయగిరి నుండే. ఎంతో ఘన చరిత్ర ఉన్న ఉదయగిరి నేలపై పాదయాత్ర చెయ్యడం నా అదృష్టం.

## ఎపికి ఎంపికి ఎంతతేడానో చూడండి!

ఆంధ్రప్రదేశ్‌కి మధ్యప్రదేశ్‌కి ఎంత తేడా ఉందో తెలుసా? సైకో సిఎం కి ఇక మంచి సిఎం కి మధ్య ఎంత తేడా ఉంటుందో తెలుసా? మధ్యప్రదేశ్ లో ఒక గిరిజనుడిపై ఒక దుర్మార్గుడు ఉచ్చ పోసి బూతులు తిడుతూ అవమానించాడు. వెంటనే మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ గారు నిందితుడిని అరెస్ట్ చేయించి అతడు అక్రమించుకొని కట్టిన ఇల్లు కూడా కూల్చారు. గిరిజనుడు రావత్‌ని ఇంటికి పిలిచి అతని కాళ్లు కడిగారు. ఆంధ్రప్రదేశ్ లో సైకో సిఎం ఏమి చేసాడు? దళిత యువకుడు సుబ్రమణ్యంని చంపేసిన అనంతబాబుపై చర్యలు తీసుకోలేదు. పైగా బెయిల్ రావడానికి సహకరించారు. ఇప్పుడు ఏకంగా అనంతబాబుకి సన్మానాలు, ఊరేగింపులు చేస్తున్నారు. దళితుడిని చంపిన అనంతబాబు మీటింగులు పెడుతున్నాడు.

## జగన్ డిల్లీ ఎందుకు వెళ్లాడు?

ఇప్పుడు మీకో క్విజ్ పెడతాను. జగన్ స్పెషల్ ఫ్లైట్‌లో మళ్లీ ఢిల్లీ ఎందుకు వెళ్లాడు? మొదటి ఆప్షన్ బాబాయ్ మర్డర్ కేసులో ఏ8 అవినాష్‌కి కాపాడటానికి. రెండో ఆప్షన్ ఏ9 గా జగన్ పేరు పెట్టకుండా ఢిల్లీ పెద్దల కాళ్లు పట్టుకోవడానికి.



మూడో ఆప్షన్. భార్య భారతీరెడ్డి గారిని కేసు నుండి తప్పించాడనికి. నాలుగో ఆప్షన్. అల్ ది ఎబోవ్. ఇప్పుడు చెప్పండి పిన్ని పసుపు, కుంకుమ చెరిపేసింది ఎవరు? పిన్ని తాళి తెంచింది ఎవరు? చెల్లిపై నిందలు వేసింది ఎవరు? బాబాయ్ మర్డర్ ఎవరి రక్త చరిత్ర? జగనాసుర రక్త చరిత్ర.

## జగన్ కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టర్!

జగన్ ఒక కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్. ఫిట్టింగ్ ఎలా పెడతాడో చెబుతా. జగన్‌కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 9 సార్లు బాదుడే బాదుడు, ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడే బాదుడు, చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. కిలో టమాటో రూ.100, కిలో పచ్చిమిర్చి రూ.100, చిక్కుడు ధర రూ.100, మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు. జగన్ కి దమ్ముంటే స్టిక్కర్ ఇంటికి కాదు... కరెంట్ బిల్లుకి, బస్సు టికెట్ మీద, పెట్రోల్, డీజిల్ బిల్లు మీద, చెత్త పన్ను మీద, ఇంటి పన్ను మీదా వెయ్యాలి.

## 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దుచేశాడు!

జగన్ కట్టింగ్ మాస్టర్. అది ఎలాగో చెబుతాను. అన్న క్యాంటీన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ జగన్. జగన్ మహిళల్ని నమ్మించి మోసం చేసాడు. సంపూర్ణ మద్యపాన నిషేధం తర్వాతే ఓట్లు అడుగుతా అన్నాడు. ఇప్పుడు ఏం మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు.

ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి ఇస్తా అని మోసం చేసాడు.

## కన్నీళ్లు తుడిచేందుకే మహాశక్తి!

2వేల కి.మీ.ల పాదయాత్రలో మీ కష్టాలు చూసాను... కన్నీళ్లు తుడుస్తాను. భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించాం. మహాశక్తి పథకం కింద... ఆడబిడ్డ నిధి:- 18 ఏళ్లు నిండిన మహిళలకు - నెలకు రూ.1500 అంటే ఏడాదికి రూ.18 వేలు, 5 ఏళ్లకు రూ.90 వేలు. 2) తల్లికి వందనం:- ప్రతి తల్లికి ఏడాదికి రూ.15 వేలు. ఇద్దరు ఉంటే రూ.30 వేలు. 3) దీపం పథకం: ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం 4) ఉచిత ప్రయాణం: మహిళలకు ఉచిత ప్రయాణం.

## మోటార్లకు మీటర్లు పెడితే పగులగొట్టండి!

జగన్ రైతులు లేని రాజ్యం తెస్తున్నాడు. జగన్ పరిపాలనలో నకిలీ విత్తనాలు,ఎరువులు, పురుగుల మందులతో రైతులు నష్టపోతున్నారు. రైతుల ఆత్మహత్యల్లో ఏపీ నంబర్ 3, కౌలు రైతుల ఆత్మహత్యల్లో నంబర్ 2.రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మోటార్లకు మీటర్లు పెడుతున్నాడు. ఆ మీటర్లు రైతులకు ఉరితాళ్లు. మీటర్లు బిగిస్తే పగలగొట్టండి. టిడిపి మీకు అండగాఉంటుంది. రైతుల బాధలు చూసాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాతకు ఏడాదికి రూ.20 వేలుఇస్తాం. జగన్ ఉద్యోగస్తులను వేధిస్తున్నాడు. వారంలో సీపీఎస్ రద్దుచేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. ఇప్పుడు జిపిఎస్ అంటూ కొత్త డ్రామా మొదలు పెట్టాడు. పోలీసులకు 4 సరెండర్స్, 8 టిఎ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జీపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. పోలీసులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు. నేను ప్రతి రోజూ మాట్లాడుతుంటే భయపడి కొంత బకాయి తీర్చాడు. ఇంకా రావాల్సింది చాలా ఉంది.ఆఖరికి పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వలేని దివాలాకోరు ప్రభుత్వం ఇది.

## బిసిలను వేధిస్తున్న ప్రభుత్వం

బీసీలు పడుతున్న కష్టాలు నేను నేరుగా చూసాను. సైకోపాలనలో 26వేల బిసిలపై అక్రమకేసులు, నిధులు, కుర్చీలు లేని కార్పొరేషన్లు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపకులాల వారీగా నిధులు, బీసీల కోసం ప్రత్యేక రక్షణచట్టం తీసుకొస్తాం. 15 ఏళ్ల పిల్లాడిని పెట్రోల్ పోసి తగలబెట్టి చంపేస్తే సీఎం స్పందించలేదు. అమర్నాధ్ గౌడ్ చేసిన తప్పేంటి? తన అక్కని వేధిస్తున్న వైసిపి కార్యకర్త వెంకటేశ్వరరెడ్డిని అడ్డుకున్నాడు. బీసీలు అంటే జగన్‌కి చిన్నచూపు. అమర్నాధ్ గౌడ్ బీసీ కాబట్టే జగన్ కుటుంబాన్ని పరామర్శించాడనికి కూడా వెళ్లలేదు. టిడిపి అమర్నాథ్ కుటుంబాన్ని ఆదుకుంది. మేం వచ్చాక అమర్నాధ్ గౌడ్‌ని చంపిన వారిని కఠినంగా శిక్షిస్తాం.

(మిగతా వివరాలు 6వ పేజీలో)

## యువత భవితను దెబ్బతీసిన జగన్!

జగన్ యువత భవిష్యత్తుపై దెబ్బకొట్టాడు. యువత ఎప్పుడూ పేదరికంలో ఉండాలి అని జగన్ కోరుకుంటున్నాడు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు, 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, ప్రతి ఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు, గ్రూప్2 లేదు, డిఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జీఓ.77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికి ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు. యువగళాన్ని విన్నాం. ప్రభుత్వ, ప్రైవేట్,స్వయం ఉపాధి ద్వారా 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నిరుద్యోగ యువతకు యువగళం నిధి కింద నెలకు రూ.3000 ఇస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతిఏడాది జాబ్ నోటిఫికేషన్ ఇస్తాం. పెండింగ్ పోస్టులు అన్ని భర్తీ చేస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం.

# యువగళం దెబ్బకి ప్యాలస్ పిల్లి షేక్ అయింది!



## దళితులను వేధించిన వారిని కఠినంగా శిక్షిస్తాం!

డాక్టర్ సుధాకర్ దగ్గర నుండి డాక్టర్ అచ్చెన్న వరకూ జగన్ పాలనలో దళితుల్ని ఎలా చంపారో చూసారు. దళితుల్ని చంపడానికి జగన్ వైసిపి నాయకులకు స్పెషల్ లైసెన్స్ ఇచ్చాడు. 27దళిత సంక్షేమ కార్యక్రమాలు రద్దుచేసాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులను వేధించిన వారిని కఠినంగా శిక్షిస్తాం. జగన్ రద్దు చేసిన 27 దళిత సంక్షేమ కార్యక్రమాలను తిరిగి ప్రారంభిస్తాం. తాడిపత్రి లో వైసిపి నేతల ఒత్తిడి తట్టుకోలేక దళిత సిఐ ఆనందరావు గారు ఆత్మహత్య చేసుకున్నారు. టిడిపి నేత జేసి ప్రభాకర్ రెడ్డి, కార్యకర్తల పై కేసులు పెట్టాలని ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఒత్తిడి చెయ్యడంతోనే ఆనందరావు గారు ఫ్యాన్ కి ఉరి వేసుకొని చనిపోయారు. తాడిపత్రి వచ్చినప్పటి నుండి నాన్న కి టెన్షన్స్ పెరిగి ట్రాన్స్ ఫర్ కోసం ప్రయత్నం చేసారని పెద్ద కుమార్తె భవ్యశ్రీ చెప్పింది. ఒక పోలీసు ఆత్మహత్య చేసుకుంటే మిగిలిన వాళ్ళు, సంఘాలు స్పందించలేదు. జగన్ ఆ కుటుంబానికి అన్యాయం చేసాడు. ఆనందరావు కుటుంబాన్ని టిడిపి ఆదుకుంటుంది. ఆనందరావు ఆత్మహత్యకు కారణం అయిన వారిని టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే శిక్షిస్తాం.

## జగన్ పాలనలో మైనారిటీలకూ చిత్రహింసలే!

జగన్ పాలనలో మైనార్టీలను చిత్ర హింసలకు గురిచేసాడు. అబ్దుల్ సలాం, కరీముల్లా, ఇబ్రహీం, మిస్బా, హాజీరా. ఇలా ఎంతో మంది బాధితులు. మైనార్టీలకు ఉన్న అన్ని సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. దుల్హన్, విదేశీ విద్య, రంజాన్ తోఫా, ఇమామ్, మౌజమ్ లకు గౌరవ వేతనం, మసీదుల అభివృద్ధి కి నిధులు కూడా ఇవ్వడం లేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పాత పథకాలు అమలు చెయ్యడంతో పాటు, ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తాం. రెడ్డి సోదరులు కూడా ఆలోచించాలి. 2019 ఎన్నికల్లో మీరు ఎంతో డబ్బు ఖర్చు చేసి కష్టపడి జగన్ ని గెలిపించుకున్నారు. ఇప్పుడు మీకు కనీస గౌరవం దక్కడం లేదు. అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేసింది టిడిపి మాత్రమే.

## నెల్లూరు జిల్లాను ఎంతో అభివృద్ధి చేశాం

స్వర్గీయ శ్రీ ఎన్టీఆర్ గారు సోమశిల, కండలేరు ప్రాజక్టుల ద్వారా ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 8 లక్షల ఎకరాలకు సాగునీరు అందించారు. 2014 లో మాకు ఉమ్మడి నెల్లూరు జిల్లాలో టిడిపి కి మూడు సీట్లే ఇచ్చారు. అయినా నెల్లూరు జిల్లాని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసాం. సాగు, తాగునీటి ప్రాజెక్టులు, టిడ్కో ఇళ్లు నిర్మించాం. ఒక్క నెల్లూరు సిటీ ని అభివృద్ధి చెయ్యడానికే 4,500 కోట్లు ఖర్చు చేసాం. ఇది నెవ్వర్ బిఫోర్, ఎవ్వర్ ఆఫ్టర్. నెల్లూరు సిటీ లో వెయ్యి కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మిస్తే. నాలుగేళ్లలో 100 కోట్లు ఖర్చు చేసి పూర్తి చెయ్యలేని వేస్ట్ ఫెల్లోస్ వీళ్లు. ఒక్క నెల్లూరు లోనే 43 వేల టిడ్కో ఇళ్లుకట్టాం.

## 1.30లక్షల ఎకరాలకు సాగునీరిచ్చాం

నెల్లూరు బ్యారేజ్ 90 శాతం, సంగం బ్యారేజ్ 70 శాతం, ఎస్ఎస్ కెనాల్ పనులు ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్క రోజు సరిపోదు. కోపరేటివ్ జాయింట్ ఫార్మింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఉన్న 70 వేల ఎకరాల్లో రైతులకు పూర్తి హక్కులు కల్పిస్తూ పట్టాలు ఇచ్చాం. తెలుగుగంగ ప్రాజెక్టు కింద 2.30 లక్షల ఎకరాల అయకట్టు ఉంటే అటవీ అనుమతులు లేక కేవలం లక్ష ఎకరాలకు మాత్రమే సాగునీరు అందేది. టిడిపి హయాంలో కేంద్ర ప్రభుత్వం తో పోరాడి అటవీ అనుమతులు తీసుకొని అదనంగా జిల్లాలో మరో 1.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాం.

## 32వేలమంది యువతకు ఉద్యోగాలిచ్చాం

టిడిపి హయాంలో నెల్లూరు జిల్లాకి అనేక పరిశ్రమలు తీసుకొచ్చాం. వాటి ద్వారా 18 వేల కోట్ల పెట్టుబడి, 32 వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయి. గమేషా విండ్ టర్బైన్స్, థర్మల్ పవర్ టెక్, సీపీ ఆక్వాకల్చర్, ఫెడోరా సీ ఫుడ్స్, అంజని టైల్స్, ఇండస్ కాఫీ ప్రై.లి, సౌత్ ఇండియా కృష్ణా ఆయిల్ అండ్ ఫాట్స్ ప్రై.లి, జెల్ కాప్స్ ఇండస్ట్రీస్, యూపీఐ పాలిమర్స్, పిన్నే ఫీడ్స్, బాస్ఫ్ ఇండియా లి., దొడ్ల డెయిరీ, పెన్వేర్ ప్రొడక్ట్స్ ప్రై.లి, అమరావతి టెక్స్ టైల్స్,అరబిందో ఫార్మా, ఓరెన్ హైడ్రోకార్బోన్స్ లాంటి ఎన్నో కంపెనీలు వచ్చాయి. నెల్లూరు జిల్లా కి చంద్రబాబు గారు చేసింది జగన్ చెయ్యాలంటే నాలుగు జన్మలెత్తాలి. 2019 లో ప్రజలు ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఉన్న 10 కి 10 సీట్లు వైసిపి కి ఇచ్చారు. నెల్లూరు జిల్లాని వైసిపి నేతలు నాశనం చేసారు. ల్యాండ్, స్యాండ్, వైన్, మైన్, క్రికెట్ బెట్టింగ్ మాఫియాలకు అడ్డాగా మార్చేసారు. 2024 లో 10 కి 10 సీట్లు మాకు ఇవ్వండి... అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తాం.

## ఆక్వారంగాన్ని ఆదుకుంటాం!

జగన్ పాలనలో వరి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా వరి రైతులు నాలుగేళ్లలో రూ.3400 కోట్లు నష్టపోయారు. చంద్రబాబు గారి హయాంలో రూ.20 వేల పెట్టుబడి అయితే జగన్ పాలనలో పెట్టుబడి రూ.40 వేలకు పెరిగింది. జగన్ పాలనలో ధాన్యం కొనడు. కొన్న ధాన్యానికి డబ్బులు ఇవ్వడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వరి రైతుల పెట్టుబడి తగ్గిస్తాం. గిట్టుబాటు ధర కల్పిస్తాం. చంద్రబాబు గారి హయాంలో ఏపీ ఆక్వా రంగంలో నంబర్ 1. జగన్ పాలనలో ఆక్వా రంగం తీవ్ర సంక్షభంలో ఉంది. కరెంట్ ఛార్జీలు విపరీతంగా పెంచేసారు, ఫీడ్ ధర పెరిగింది, పరికరాల ధర పెరిగింది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆక్వా రైతులను ఆదుకుంటాం. తక్కువ ధరకే విద్యుత్ అందిస్తాం, ఆక్వా రంగాన్ని దెబ్బతీస్తూ జగన్ తెచ్చిన సీడ్, ఫీడ్ యాక్ట్ లను రద్దు చేస్తాం. ఫీడ్, పరికరాలు తక్కువ ధరకే అందిస్తాం. ఉమ్మడి నెల్లూరు జిల్లాకి పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఇక్కడే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం.

## భూఅక్రమాలపై సిట్ వేస్తాం!

ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారని మీరు భారీ మెజారిటీ తో వైసిపిని గెలిపించారు. కానీ జరిగింది ఏంటి? జగన్ ఉదయగిరి ప్రజల్ని అవమానించాడు. మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి గారిని జగన్ అవమానించాడు. నియోజకవర్గం అభివృద్ధి గురించి ప్రశ్నించినందుకు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి గారిని పార్టీ నుండి సస్పెండ్ చేసారు. ప్యాలస్ బ్రోకర్ సజ్జల కన్ను ఉదయగిరి నియోజకవర్గం మీద పడింది. అందుకే కుట్ర చేసి మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి గారిని బయటకి పంపాడు. ఉదయగిరి నియోజకవర్గంలో ఉన్న దాదాపు 3 వేల ఎకరాల ప్రభుత్వ భూములు కాజేసేందుకు భారీ స్కెచ్ వేసాడు. బినామీల పేరు మీద సేకరిస్తున్నాడు. ఏకంగా దీని కోసం ఒక ఆఫీస్ కూడా తెరిచారంట. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉదయగిరి నియోజకవర్గంలో జరిగిన భూ అక్రమాల పై సిట్ వేస్తాం. ప్యాలస్ బ్రోకర్ సజ్జల, అతని బినామీలు కొట్టేసిన భూములు వెనక్కి తీసుకొని పేదలకు పంచేస్తాం.

## డయాలసిస్ సెంటర్లు ఏర్పాటుచేస్తాం

ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది టిడిపి. సాగు, తాగునీటి ప్రాజెక్టులు, రోడ్లు, పేదలకు ఇళ్లు, ఆసుపత్రులు, అంగన్వాడీ భవనాలు, పంచాయతీ భవనాలు నిర్మాణం చేసింది టిడిపి. నియోజకవర్గంలో ఫ్లోరైడ్ సమస్య తీవ్రంగా ఉంది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ప్రజలకు సురక్షిత తాగునీరు అందిస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కిడ్నీ పేషేంట్స్ కోసం మెరుగైన ఉచిత డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం.

## ఉదయగిరిని మోడల్ టౌన్‌గా అభివృద్ధిచేస్తాం

ఉదయగిరి టౌన్ లో రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ బాలేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉదయగిరిని మోడల్ టౌన్ గా అభివృద్ధి చేస్తాం. సాగు, తాగు నీరు అందించేందుకు వెలుగొండ ప్రాజెక్టు, సోమశిల నార్త్ కెనాల్, పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ పనులు పూర్తి చేస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పాలిటెక్నిక్ కాలేజ్ నిర్మాణం పూర్తిచేస్తాం. ఉదయగిరిలో షాదీ మంజిల్ అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తాం. ఉదయగిరి కోటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. వెంగమాంబ ఆలయం, సిద్దేశ్వర స్వామి ఆలయం అభివృద్ధి చేస్తాం. వింజమూరు దగ్గర సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేస్తాం. నియోజకవర్గంలో బత్తాయి, పసుపు రైతులు పడుతున్న కష్టాలు నాకు తెలుసు. మీ పెట్టుబడి తగ్గించి గిట్టుబాటు ధర కల్పిస్తాం. ఉదయగిరిలో టిడిపి జెండా ఎగరేయండి. టిడిపి నాయకులు, కార్యకర్తల భవిష్యత్తు నా బాధ్యత. టిడిపి నాయకులు, కార్యకర్తల జోలికి వచ్చిన ఏ ఒక్కరినీ వదిలి పెట్టను. వడ్డీతో సహా చెల్లిస్తా.

# ఉదయగిరిలో హోరెత్తిన యువగళం పాదయాత్ర

- అడుగడుగునా యువనేతకు మహిళల నీరాజనాలు
- కొండాపురం బహిరంగసభకు పోటెత్తిన జనం
- 13,14 తేదీల్లో యువగళానికి విరామం



ఉదయగిరి: యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గం హోరెత్తింది. కార్య కర్తలు, అభిమానుల కోలాహలం నడుమ 154వ రోజు పాదయాత్ర ఉత్సాహంగా సాగిం ది. చోడవరం క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం కాగా, అడుగడుగునా మహిళలు, యువకులు యువనేతకు అపూర్వ స్వాగతం పలికారు. కొమ్మి గ్రామంలో మహిళలు పసుపు చీరలను ధరించి యువనేతపై పూలు చల్లి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పాద యాత్ర దారిలో కొమ్మిలో యువనేత లోకేష్ ఎలిమెంటరీ స్కూలును సందర్శించారు. స్కూలు పిల్లలను కలిసి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించిన లోకేష్, స్కూలులో సౌకర్యాలపై ఆరా తీశారు. మంచిగా చదువుకొని తల్లిదండ్రుల ఆకాంక్షల ను నెరవేర్చాలని చిన్నారులకు చెప్పి, అక్కడ నుంచి బయలుదేరారు. భోజన విరామానం తరం సాయంత్రం కొండాపురం జరిగిన బహిరంగసభకు జనం పోటెత్తారు. నియోజక వర్గం నలుమూలల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. 154వ రోజున యువనేత లోకేష్ 19.5 కి.మీ.ల దూరం పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 2039.4 కి.మీ. మేర పూర్తయింది. కోర్టు కేసుల నిమిత్తం మంగళగిరి వెళ్లాల్సి ఉన్నందున 13,14 తేదీల్లో యువగళానికి విరామం ప్రకటించారు. 155వరోజు పాదయాత్ర ఉదయగిరి నియోజకవర్గం కొండాపురం నుంచి యథావిధిగా ప్రారంభమవుతుంది.





# వైసీపీ ఫేక్ ప్రాపగాండపై లోకేష్ న్యాయపోరాటం

- గుర్రంపాటి దేవేందర్ రెడ్డి, పోతుల సునీతలపై క్రిమినల్ కేసులు దాఖలు
- మంగళగిరి అడిషనల్ మేజిస్ట్రేట్ ముందు వాంగ్మూలం ఇవ్వనున్న లోకేష్
- కోర్టుకి హాజరవుతున్న కారణంగా 13,14 తేదీలలో యువగళం పాదయాత్రకి బ్రేక్

తనపైనా, తన కుటుంబంపైనా అసత్య ఆరోపణలని ప్రచారం చేస్తున్న వైసీపీ నేతల ఫేక్ ప్రాపగాండపై టీడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ న్యాయపోరాటం మొదలుపెట్టారు. గతంలో తప్పుడు వార్తలు రాస్తూ, తనని అప్రతిష్టపాలు చేయడమే లక్ష్యం గా పనిచేస్తున్న సాక్షిపై పరువునష్టం దావా వేశారు. అనంతరం వైసీపీ నేతలు, సోషల్ మీడియా బాధ్యులుకూడా తనని టార్గెట్ చేస్తూ చేసిన అసత్య ప్రచారంపై క్రిమినల్ కేసులు దాఖలు చేశారు. వైసీపీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్, ఏపీ ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొ రేషన్ చైర్మన్, ఏపీ ప్రభుత్వ చీఫ్ డిజిటల్ డైరక్టర్ గుర్రంపాటి దేవేందర్‌రెడ్డి, వైసీపీ ఎమ్మె ల్సీ పోతుల సునీతలపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళగిరి మెజిస్ట్రేట్ కోర్టులో క్రిమినల్ కేసులు దాఖలు చేశారు.

లోకేష్ పిన్ని కంఠమనేని ఉమామహేశ్వరి అనారోగ్య సమస్యలతో బలవన్మరణానికి పాల్ప డ్డారు. ఈ ఆత్మహత్యపై వైసీపీ సోషల్ మీడి యా కోఆర్డినేటర్ గుర్రంపాటి దేవేందర్‌రెడ్డి లోకేష్‌పై సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం చేశారు. ఉమామహేశ్వరి మరణానికి జూబ్లీ రోడ్డు నెం.45 సర్వే నెం. 273, 274, 275, 276 లలోని 5.73 ఎకరాల భూమి వివాదమే కారణం అని తన సోషల్ మీడియా ఖాతాల ద్వారా విషప్రచారం చేశారు. ఆ వివాదం, ఆ సర్వే నంబర్లూ ఫేక్ అని తేలింది. అయినా గుర్రంపాటి దేవేందర్ రెడ్డి మరో కట్టుకథ అల్లి ప్రచారంలో పెట్టారు. హెరిటేజ్ లో రూ.500 కోట్ల పెట్టుబడులు పెట్టిన ఉమామహేశ్వరిని మోసం చేయడంతో ఆమె ఆత్మహత్య చేసుకుం దని తప్పుడు రాతలు రాశారు. తప్పుడు రాతల పై గుర్రంపాటి దేవేందర్‌రెడ్డికి తన లాయర్ దొద్దాల కోటేశ్వరరావు ద్వారా నోటీసులు పం పారు. గుర్రంపాటి దేవేందర్‌రెడ్డి వైసీపీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్, ఏపీ ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ఏపీ ప్రభుత్వ చీఫ్ డిజిటల్ డైరక్టర్ గా పనిచేస్తుండడంతో ఆయా కార్యాలయాలకు నోటీసులు పంపితే తీసుకో లేదు. చివరికి గుర్రంపాటికి వాట్సప్ ద్వారా నోటీసులు పంపారు.

సెప్టెంబరు 2022లో తాడేపల్లి వైసీపీ కేం ద్ర కార్యాలయంలో వైసీపీ ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడుతూ నారా చంద్రబాబుని సారా చంద్రబాబు నాయుడు అని పిలవాలని కోరారు. హెరిటేజ్ సంస్థద్వారా వ్యాపారం చేస్తు న్నామని చెబుతూ సారా పరిశ్రమ నడుపు తున్నారని ఆమె ఆరోపించారు. బీ-3 అంటే భువనేశ్వరి, బ్రాహ్మణి, బాబు అని, వీరు రాష్ట్రంలో సారా ఏరులై పారించి కోట్లు గడించారని తప్పుడు ఆరోపణలు చేశారు. భువనేశ్వరి, బ్రాహ్మణి కొట్టుకున్నారని, లోకేష్‌కి మగువ, మందు లేనిదే నిద్ర పట్టదంటూ.. చంద్రబాబు, లోకేష్ లకు మందు తాగనిదే మాట పెగలదని సునీత వ్యాఖ్యానించారు. వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం తనపైనా, తన కుటుంబంపైనా పోతుల సునీత చేసిన దారుణమైన తప్పుడు వ్యాఖ్యలపై నారా లోకేష్ మంగళగిరి కోర్టులో క్రిమినల్ కేసు దాఖలు చేశారు.

గుర్రంపాటి దేవేందర్ రెడ్డి, పోతుల సునీతలపై దాఖలు చేసిన కేసుల్లో ఐపిసి సెక్షన్ 499, 500 ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోర్టును కోరారు. ఈ కేసులో పిటిషనర్ అయిన నారా లోకేష్ వాంగ్మూలాన్ని మంగళగిరి అడిషినల్ మేజిస్ట్రేట్ కోర్టులో 14వ తేదీ శుక్రవారం నమోదు చేయనున్నారు. యువగళం పాదయాత్రలో ఉన్న నారా లోకేష్ 12న పాదయాత్ర ముగించుకొని బయలుదేరి అమరావతి రానున్నారు. కోర్టు పనిమీద వస్తుండడంతో యువగళం పాదయాత్రకి 13,14వ తేదీలలో విరామం ప్రకటించారు.

చైతన్యరథం

# రాయలసీమలో ఇంకా తగ్గని యువగళం ప్రకంపనలు!

- వైసిపికి భారీ షాకిచ్చిన నంద్యాల లాయర్ తాతిరెడ్డి తులసిరెడ్డి
- 2 వేల మంది అనుచరులతో లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిక





యువగళం పాదయాత్ర రాయలసీమను దాటి నెలరోజులైనా అక్కడి వైసిపిలో ఇంకా ప్రకంపనలు సృష్టిస్తూనే ఉంది. నంద్యాలకు చెందిన వైసిపి నేత, అడ్వకేట్ తాతిరెడ్డి తులసిరెడ్డి తన 2వేల మంది అనుచరులతో వచ్చి యువనేత నారా లోకేష్ సమక్షాన టిడిపిలో చేరి భారీ షాకిచ్చారు. యువగళం పాదయాత్ర కొనసాగుతున్న ఉదయగిరి నియోజక వర్గం పార్లపల్లి వద్ద తులసిరెడ్డి తమ అనుచరులతో వచ్చి పార్టీతీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ యువనేత లోకేష్ పసుపుకండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

వైసిపి అరాచక పాలనను అంతమొందించడానికి కలసి వచ్చే వారందరికీ తెలుగుదేశం పార్టీ ఆహ్వానం పలుకుతుందని లోకేష్ చెప్పారు. సీనియర్లు, కొత్తగా చేరినవారు కలసికట్టుగా పనిచేసి రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయానికి కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంటు అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ గౌడ్, కర్నూలు పార్లమెంటు అధ్యక్షుడు బి.టి.నాయుడు, మాజీ మంత్రులు భూమా అఖిలప్రియ, ఎన్ఎండి ఫరూక్, భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన ప్రముఖుల్లో కొత్తపల్లి సర్పంచ్ చాకలి నారాయణ, అయ్యలూరు సర్పంచ్ ఓబులేసు, దళిత బహుజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు బాలస్వామి,మాజీ వక్ఫ్‌బోర్డుమెంబర్ పఠాన్ జాకీర్, మాజీ నీటిసంఘం అధ్యక్షుడు మండ్ల గురప్ప, బిసి సంక్షేమసంఘం నంద్యాల జిల్లా అధ్యక్షుడు వై.నాగశేషుడు, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, బిసి, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వంకిరి రామచంద్రుడు, ఎంఆర్ పిఎస్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు ఎన్.లక్ష్మణ్, ఎ.ఈశ్వర్, నంద్యాల పట్టణం, పెదకొట్టాల, కొత్తపల్లి, చాబోలు, అయ్యలూరు గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపిటిసిలు ఉన్నారు.

## గ్రామచెరువుకు నీటి సౌకర్యం కల్పించాలి: రామానుజపురం గ్రామస్తులు

ఉదయగిరి నియోజకవర్గం రామానుజపురం గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.రామానుజపురం గ్రామ చెరువుకు సోమశిల నుంచి నీటి సౌకర్యం కల్పించాలి.కొమ్మి కావలి రోడ్డునుండి రామానుజపురం మీదుగా తిమ్మసముద్రం వరకు ఆర్అండ్‌బి రోడ్డు నిర్మించాలి. రామానుజపురం నుండి పొలాల మీదుగా కేశవరానికి గ్రావెల్ రోడ్డు నిర్మించాలి.పొలాలకు వెళ్లే పుంతరోడ్లు నిర్మించాలి.

**నీరందించే ఏర్పాటు చేస్తాం.**

జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఇరిగేషన్ వ్యవస్థను సర్వనాశనం చేశాడు.గత టిడిపి హయాంలో చిన్ననీటివనరుల అభివృద్ధికి అత్యధికంగా ప్రాధాన్యత నిచ్చినీరు-ప్రగతి కింద రూ.18,265 కోట్లు ఖర్చుచేశాం.టిడిపి మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామీణ రహదారులు, పొలాలకు వెళ్లే పుంతరోడ్లు నిర్మిస్తాం.రామానుజపురం చెరువుకు నీరందించే ఏర్పాటు చేస్తాం.

## లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరివ్వాలి: సత్యవోలు గ్రామ రైతులు

ఉదయగిరి అసెంబ్లీ నియోకవర్గం సత్యవోలు గ్రామప్రజలు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో పంచాయితీరాజ్‌శాఖ పరిధిలోని కుమ్మరికుంట చెరువు కింద 150ఎకరాల ఆయకట్టుఉంది. ఈ చెరువుకు వర్షాధారంగానే నీరు వస్తోంది, బాగా వర్షాలు కురిసినా చాలీచాలకుండా నీరుచేరుతోంది. మేము వరినార్లు పోసుకొని నాట్లు వేసిన నెలకే చెరువు ఎండిపోతోంది.దీనివల్ల పెట్టిన పెట్టుబడి మొత్తం నష్టపోతున్నాము. మెట్టపైరు వేసుకోవడానికి చెరువులో నీరు లేనందున పొలాలను పెట్టుకోవాల్సి వస్తోంది. చెరువుకు 500మీటర్ల దూరంలో సోమశిల కాల్వ ఉంది.దానినుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మాకు నీరందించే ఏర్పాటుచేయాలి.

**చెరువులకు నీరు అందించేలా చర్యలు**

జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఇరిగేషన్ వ్యవస్థను నిర్లక్ష్యంచేసి అన్నదాతలకు తీవ్ర అన్యాయం చేశారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్‌కు అత్యధిక ప్రాధాన్యతనిచ్చి రూ.68,293 కోట్లు ఖర్చుపెట్టాం.ఈ ప్రభుత్వం వచ్చాక కమీషన్ల కక్కుర్తితో రాష్ట్రానికి జీవనాడి లాంటి పోలవరం ప్రాజెక్టును సైతం గోదాట్లో కలిపేశారు. టిడిపి అధికారంలోకి రాగానే పెండింగ్ ప్రాజెక్టులకు పూర్తిచేసి ప్రతిఎకరాకు సాగునీరు అందిస్తాం. కుమ్మరికుంట చెరువుతోపాటు గ్రామీణ చెరువులకు నీరు అందించేలా చర్యలు తీసుకుంటాం.





## రహదారులు మెరుగుపర్చాలి: కొమ్మి గ్రామస్తులు

ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గం కొమ్మి గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కొమ్మి గ్రామచెరువుకు గానుగపెంట నుండి కొమ్మివరకు సప్లై ఛానెల్‌ను ఆధునీ కరణ చేసి, చెరువులకు నీటిపారుదల మెరుగుపర్చండి. కొమ్మి గ్రామ ఎస్సీ కాలనీ నుండి బీమవరప్పాడు అరుంధతీవాడ వరకు గల గ్రావెల్ రోడ్డును బి.టి రోడ్డుగా మార్చాలి. కొమ్మి గ్రామ శివాలయం నుండి మాగాణి పొలాల మీదుగా ఊళ్లవాగు వరకు రహదారిని నిర్మించండి. గండికట్ల చెరువు వద్ద నుండి పొలిమేర మీదుగా ముత్తంవారిపాలెం వరకు రహదారిని ఫార్మేషన్ రోడ్డుగా మార్చండి.గండికట్ల చెరువు మాగాణి పొలం మీదుగా ముత్తంవారిపాలెం వరకు ఫార్మేషన్ రోడ్డును బి.టి.రోడ్డుగా మార్చండి.

**గ్రామీణ రహదార్ల నిర్మాణానికి పెద్దపీట**

జగన్మోహన్‌రెడ్డి, ఆయన సామంత రాజులకు అడ్డగోలు దోపిడీపై ఉన్నశ్రద్ధ ప్రజాసమస్యలపై లేదు. గత నాలుగేళ్ల చేతగానిపాలనలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ రహదార్లు అస్తవ్యస్తంగా తయారయ్యాయి.టిడిపి హయాంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 25 వేల కి.మీ.ల సిసి రోడ్లువేశాం. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రోడ్లపై తట్టమట్టిపోసే దిక్కులేదు, దివాలాకోరు ప్రభుత్వాన్ని చూసి కాంట్రాక్టర్లు భయపడి పారిపోతున్నారు. మళ్లీ టిడిపి అధికారంలోకి వచ్చాక గ్రామీణ రహదార్ల నిర్మాణానికి పెద్దపీట వేస్తాం.



చైతన్యరథం

# ఆంధ్రప్రదేశ్‌ని మింగేయ్యనున్న అప్పుల భూతం!




కోరలు చాసిన అప్పులు భూతం ఆంధ్రప్రదేశ్‌ని మింగెయ్యబోతుంది. వారం,వారం అప్పు ఉరుముతున్న ముప్పు.అప్పులు చేయడంలో జగన్ రెడ్డి ప్రభుత్వం ఆల్ టైమ్ రికార్డు సృష్టించింది. మంగళవారాన్ని అప్పుల వారంగా మార్చిన రాష్ట్ర ప్రభుత్వం,తాజాగా మరో రెండు వేల కోట్లను అప్పు తెచ్చింది. ఈ అప్పుతో కేవలం 90 రోజుల్లోనే దాదాపు రూ. 27,500 కోట్లు అప్పు చేసి చరిత్ర సృష్టించింది ప్రభుత్వం.ఇవి కేవలం రిజర్వ్ బ్యాంక్ వద్ద సెక్యూరిటీ బాండ్లను వేలం వేయడం ద్వారా సేకరించిన అప్పుమాత్రమే.ఈ రూ 2000 కోట్లతో మొత్తం అప్పు రూ. 27,500 కోట్లకు చేరింది. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఎఫ్ఆర్‌బీఎంలో రూ. 30,500 కోట్లలో ఇచ్చిన పరిమితిలో ఇక మిగిలింది రూ. 3వేల కోట్లు మాత్రమే. ఇవి కాక విద్యుత్ సంస్కరణలు వేగంగా అమలు చేస్తున్నందుకుగాను ఏపీ ప్రభుత్వానికి మరో రూ. 9వేల కోట్లు రుణం తీసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల అనుమతి ఇచ్చింది. దీనిద్వారా మరికొన్ని మంగళవారాలు ఆర్‌బీఐ వద్ద సెక్యూరిటీ బాండ్ల వేలం ద్వారా రుణ సేకరణ కొనసాగించే అవకాశం వుంది. కేవలం 90 రోజుల్లో రూ. 45,000 వేల కోట్ల మేర అప్పులు చేసింది జగన్ ప్రభుత్వం. ఇష్టాను సారం చేస్తున్న అప్పులు రహస్యంగా ఉంచుతున్నా రు. ప్రభుత్వం గ్యారంటీ లు ఇచ్చి వివిధ బ్యాంకుల నుంచి తీసుకొంటు న్న రుణాల వివరాలు వెల్లడించడం లేదు. పబ్లిక్ ఎకౌంట్ నుంచి ఎంత ఋణం తీసుకొంటున్నా రో చెప్పడం లేదు. కాగ్ ఎప్పటి కప్పుడు లెక్కలు అడుగుతున్నా అప్పుల వివరాలు ప్రభుత్వం ఇవ్వడం లేదు. రిజర్వు బ్యాంకు రుణాలకు సంభందించి వెల్లడిస్తున్న లెక్కలకు, జగన్ ప్రభుత్వం కాగ్‌కు ఇస్తున్న లెక్కలకు మధ్య పొంతనలేదు. ఆర్థిక అరాచకత్వంతో అంధ్రప్రదేశ్ ని అధోగతి పాలు చేస్తున్నారు. ఆర్బీఐ నుంచి తెచ్చే వేలకోట్లు అప్పులు కాకుండా, కార్పొరేషన్లు, బ్యాంకుల నుంచి తెస్తున్న అప్పులు కూడా సరిపోవడం లేదు.విచ్చల విడిగా అప్పులు తెస్తూ, పారదర్శకత లేని పాలనా విధానాలతో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్‌ను బలి పీటంపైకి ఈడ్చింది జగన్ ప్రభుత్వం. వారం, వారం అప్పులు తెచ్చిన డబ్బును భావితరాల అభివృద్ధి తోడ్పడే ఆస్తుల సృష్టికి కాకుండా వడ్డీలు, అసలు, సబ్సీడీలు చెల్లింపునకు, ప్రభుత్వ నిర్వహణకు వెచ్చిస్తున్నారు. రాజకీయంగా బలపడేందుకు ప్రజాకర్షక పథకాల యావలో పడి దొరికిన ప్రతిచోటా అప్పులు దూసి తెచ్చి రాష్ట్రం పుట్టి ముంచబోతుంది జగన్ ప్రభుత్వం. అభివృద్దేతర వ్యయం కళ్ళు బైర్లు కమ్మే స్థాయికి చేరింది. మౌలిక సదుపాయాలపై పెద్ద ఎత్తున ఖర్చు చేస్తే రాష్ట్రాన్ని దివాళా ప్రమాదం నుండి గట్టెక్కించ వచ్చు. మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై వ్యయం పెరిగితే ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. రాష్ట్ర సొంత ఆదాయం, తెస్తున్న అప్పులు కలిపి ఏడాదికి రూ. 2లక్షల కోట్ల పైన వస్తుంది. మరి ఇన్ని లక్షల కోట్లు ఏమవుతున్నట్లు? ఎవరి జేబుల్లోకి వెళుతున్నట్లు? కొత్తగా ఒక్క సాగునీటి ప్రాజెక్టు నిర్మించలేదు? కొత్తగా ఒక్క ఎకరం సాగు విస్తీర్ణం పెంచలేదు. కొత్తగా ఒక్క రోడ్డు వెయ్యక పోగా రోడ్లపై గుంటలు పూడ్చిన దిక్కు లేదు. ఒక్క హాస్పటల్స్ నిర్మించలేదు. పాఠశాలలు, కళాశాలలు నిర్మించ లేదు. ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసింది లేదు. రాజధానిని చంపేశారు. ప్రతినెలా ఉద్యోగులకు మూడోవారం వచ్చినా జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. కాంట్రాక్టర్లకు, ఇతర చెల్లింపులకు ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులు లక్షన్నర కోట్ల వరకు ఉన్నట్లు సమాచారం. రానున్న ఎన్నికల్లో ఎట్లాగూ తానూ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదు కాబట్టి వచ్చే ప్రభుత్వం వడ్డీ లకు,అసలు చెల్లింపులకు తప్ప మరే ఇతర పనులు చేపట్ట కుండా పైసా మిగల కుండా అప్పులు చేసి వెళ్లిపోవాలని జగన్ నిర్ణయించుకున్నట్లు కనపడుతుంది. ఇప్పటికే రాష్ట్ర మొత్తం అప్పు రూ. 12 లక్షల కోట్లకి చేరింది. సంపద సృష్టించడం ద్వారా రాష్ట్రాభివృద్ధికి కృషి చెయ్యమంటే దానిని మహా పాపంగా భావిస్తున్నారు. జగన్ చేతలు రాష్ట్రం నెత్తిన భస్మాసుర హస్తాలు అవుతున్నాయి. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించి దారిలో పెట్టాల్సిన కేంద్రప్రభుత్వం ఎప్పటికప్పుడు అదనపు అప్పులు తెచ్చుకునేందుకు అనుమతి ఇస్తుంది. రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయి. దేశంలో శ్రీలంక, పాకిస్థాన్ లాంటి ఆర్థిక సంక్షోభం తలెత్తకూడదు అంటూ ఒక పక్కన కేంద్రం నీతులు చెబుతూ మితి మీరిన అప్పులు రాష్ట్రాలకు ఏమాత్రం మంచిది కాదని స్వయం గా ప్రధాని మోదీ రాజ్యసభ సాక్షిగా హెచ్చరించారు. రాష్ట్రాలు ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని కూడా సూచించారు. కానీ కేంద్రం చెబుతున్న నీతులు, హెచ్చరికలు ఉత్తీతివిగానే మిగిలిపోతున్నాయి. నీతులు చెబుతూనే, హెచ్చరికలు చేస్తూనే అప్పుల తెచ్చుకొనే విషయం లో కేంద్రం జగన్ ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం యథేచ్ఛగా నిబంధనలు ఉల్లంఘించి అప్పులు తెస్తున్నా, తెచ్చిన అప్పుల వివరాలు వెల్లడించకపోయినా కేంద్రం అను మతి ఇస్తునే వున్నది. ఒక ఆర్థిక సంవత్సరంలో ఏ రాష్ట్రానికి అయినా రెండు సార్లు మాత్రమే కొత్త అప్పులు తెచ్చుకోవడానికి కేంద్రం అనుమతి ఇస్తుంది. కానీ ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ప్రభుత్వం వారం, వారం కొత్త అప్పులు తెచ్చుకోవడానికి అనుమతి ఇస్తూ కేంద్రం తాను చెప్పే నీతులకు నీళ్ల వదులుతుంది. జగన్ రెడ్డి ప్రభుత్వం కార్పొరేషన్ల ద్వారా అడ్డగోలు అప్పులు తెస్తోందని తెలిసినా కేంద్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకుండా చూసి చూడనట్లు అడిగిందే తడవుగా, అవసరమైనప్పుడల్లా అదనపు అప్పులకు అనుమతి ఇస్తూనే ఉంది. తిరిగి చెల్లించే సామర్థ్యం లేదని తెలిసీ కూడా కొత్త అప్పులు తెచ్చుకు నేందుకు అనుమతులు ఇవ్వడం అంటే కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను ఎం చెయ్యదలుచుకొన్నది? ఇతర రాష్ట్రాలు అప్పులు తెచ్చుకు నేందుకు అనుమతి ఇచ్చే విషయంలో కఠినంగా ఉన్నప్పటికీ జగన్ ప్రభుత్వం పట్ల ఉదారత ప్రదర్శించ డంలో ఆంతర్యం ఏమిటో అర్థం కాదు. ఒక పక్కన తానే అప్పులు తెచ్చుకునేందుకు అనుమతులు ఇస్తూనే రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయి, ఆర్థిక క్రమ శిక్షణ పాటించాలంటూ కేంద్రం నీతులు చెబుతుండటం సిగ్గుచేటు. రాష్ట్ర ప్రభుత్వం తెస్తున్న అప్పులకు సంబంధించి వివరణ కోరినా, ప్రభుత్వం స్పందించడం లేదని కాగ్ నివేదిక తెలిపింది.అంతే కాదు ఆదాయం కంటే చేస్తున్న అప్పులే అధికంగా ఉన్నాయని కాగ్ తెలిపింది. ఆ మధ్య నీతి ఆయోగ్ సమావేశంలో నీతులు వల్లించారు. ఆర్థిక వ్యవస్థ వేగంగా పురోగమించాలి అంటే ఆరోగ్యకరమైన పెట్టుబడులు ద్వారా మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాలని జగన్ రెడ్డి ప్రవచనాలు చెప్పారు. మరి ఆ మేరకు రాష్ట్రంలో ఆయన చేస్తున్నది ఏమిటి? వివిధ రూపాల్లో ఎన్నెన్ని అప్పులు తెచ్చారన్నా సమాచారాన్ని జగన్ ప్రభుత్వం ఏనాడూ బయటికి వెల్లడించలేదు. అప్పులు దాచి పెట్టి అనుమతి కంటే అప్పులు ఎక్కువ తెస్తున్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం అప్పులు తెచ్చుకునేం దుకు కేంద్ర ప్రభుత్వం లోలోన సహకరిస్తూ పైకి మాత్రం ఉత్తిత్తి హుంకరింపులు చేస్తుంది. నాలుగేళ్లలో జగన్ ప్రభుత్వం రూ. 8 లక్షల కోట్ల అప్పులు చేసినా రాష్ట్రంలో సృష్టించిన ఆస్తి ఒక్కటి లేదు. వైసిపి నాయకులు మైన్ మాఫియా,శాండ్ మాఫియా అందరు కల కలిసి పొలిటికల్ మాఫియాగా ఆవిర్భవించి సహజ వనరులను దోపిడీ చేస్తున్నారు. సహజవనరుల ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాకు చేర్చి ఉంటే సంక్షేమం, అభివృద్ధి చెయ్యవచ్చు. కానీ ప్రభుత్వం ఆదాయం పెంచే ప్రయత్నం చెయ్యకుండా అప్పులు తెచ్చి జనాకర్షణ పథకాలతో తన వ్యక్తిగత పరపతిని పెంచుకొంటున్నారు. అధిక పన్నులు, చార్జీల రూపంలో చివరిగా ఆ అప్పుల భారాన్ని మోయాల్సింది ప్రజలే. ఆదాయంతో సంభంధం లేకుండా విచ్చలవిడిగా అప్పులు చేస్తున్న ప్రభుత్వాలకు శ్రీ లంక ఆర్థిక సంక్షోభమే ఒక హెచ్చరిక అని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నా ప్రభుత్వం పెడచెవిన పెడుతుంది. ఇష్టా రాజ్యంగా అప్పులు తెస్తున్న ప్రభుత్వం ప్రజలకోసం ఖర్చుపెడుతున్నామని చెప్పడం పచ్చి అబద్ధం. నాలుగేళ్లుగా చేసిన అప్పులు దాస్తున్నారు. చేసిన అప్పులకు లెక్కలు చూపడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న విచ్చలవిడి తప్పుడు అప్పులకు కేంద్రం అనుమతులు ఇవ్వడం అంటే ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల వ్యధశిల మీదకు నెట్టడమే అవుతుంది. ఆర్థిక క్రమశిక్షణ పాటించని రాష్ట్రాలను అదుపు చేయాల్సిన కేంద్రం తన రాజకీయ అవసరాల కోసం తన బాధ్యతను విస్మరించి ఎడా, పెడా అప్పులు తెచ్చుకోవడానికి అనుమతులు ఇస్తున్నది. ఏది ఏమైనా కోరలు చాసిన అప్పులు భూతం ఆంధ్రప్రదేశ్‌ని మింగెయ్యబోతుంది. ఆంధ్రులూ తస్మాత్ జాగ్రత్త.

చైతన్యరథం





# యువనేతకు ఘన నీరాజనాలు

154వ రోజు యువగళం పాదయాత్ర ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో యువనేత నారా లోకేష్‌కు అడుగడుగునా టీడీపీ అభిమానులు కార్యకర్తలు అపూర్వస్వాగతం పలికారు.





















చైతన్యరథం

# రాష్ట్రంలో రోడ్లు మెరిసిపోతున్నాయట- జగన్ అక్రమ మానస పత్రిక కపట 'సాక్షి'

- గుంతలమయమైన రహదారులు గాలిలో ఎగిరే ముఖ్యమంత్రికి కనిపించవుకదా!
- బడ్జెట్ దామాషా ప్రకారం గత తెదేపా ప్రభుత్వం కంటే రోడ్లపై తక్కువ ఖర్చు చేసిన జగన్ రెడ్డి
- అయినా.. వాస్తవాలను గుంతల్లో కప్పిపెట్టచూస్తున్న జగన్ సొంత పత్రిక



జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులను పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో రహదారులన్నీ గుంతలమయమై ప్రయాణికుల నడ్డి విరగడంతోపాటు వాహనాలు కూడా గుల్ల అవుతున్న వాస్తవ నేపథ్యంలో.. అదేంకాదు రోడ్లన్నీ మిలమిల మెరిసిపోతున్నాయని తన పాఠకులను నమ్మించే కుటిల ప్రయత్నం చేసింది జగన్ అక్రమ మానస పత్రిక 'సాక్షి' నిన్నటి సంచికలో. అంతకు ముందురోజు ఒక తెలుగు అగ్రగామి దినపత్రిక నవ్యాంధ్రలోని రోడ్ల దుస్థితిపై ఫోటోలతో సహా ఫుల్ పేజీ రిపోర్టు ప్రచురించింది. దానికి కౌంటర్ గా 'ఫ్యాక్ట్ చెక్' అంటూ వాస్తవాలను కప్పిపుచ్చే విఫల ప్రయత్నం చేసింది కపట సాక్షి.

ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తరపున వకాల్తా పుచ్చుకొని ప్రతిరోజు అసత్యాలు వండి వార్చే ఆయన మానస పత్రిక చెప్పిన ప్రధాన విషయమేమంటే.. గత తెదేపా ప్రభుత్వ హయాంలో కంటే జగన్ రెడ్డి ప్రభుత్వం రహదారుల కోసం అధికంగా ఖర్చు చేసి వాటిని ఎంతో అభివృద్ధి చేసిందని. వాస్తవాలను పరిశీలిద్దాం.

కపట సాక్షి వెల్లడించిన అంకెలను బట్టి గత తెదేపా ప్రభుత్వం ఐదేళ్లలో రహదారుల కోసం పెట్టిన ఖర్చు కంటే జగన్ ప్రభుత్వం మొదటి నాలుగేళ్లలో రూ.686 కోట్లు అధికంగా ఖర్చు చేసిందని. ఈ అంకెల వెనుక దాగివున్న అసలు మర్మాన్ని తెలుసుకుంటే సాక్షి బాగోతం స్పష్టంగా వెల్లడౌతుంది. చంద్రబాబు హయాంలో వార్షిక బడ్జెట్ ఒక లక్ష నలభై వేల కోట్ల రూపాయలు మాత్రమే. జగన్ హయాంలో వార్షిక బడ్జెట్ సగటున రెండు లక్షల నలభై వేల కోట్ల రూపాయల పైనే. దీనిమేరకు జగన్ పాలన మొదటి నాలుగేళ్లలో మొత్తం బడ్జెట్ స్థాయి చంద్రబాబు హయాంలోని మొదటి నాలుగేళ్ల బడ్జెట్ కంటే నాలుగు లక్షల కోట్ల రూపాయల పైమాటే. ఇంత భారీ స్థాయిలో జగన్ రెడ్డి ప్రభుత్వం అధకంగా ఖర్చు చేసినప్పటికి రోడ్లపై అదనంగా ఖర్చు చేసింది కేవలం రూ.686 కోట్లు మాత్రమే. ఈ మాత్రం ఖర్చుతోనే చెరువులుగా మారిన రహదారులు నున్నగా మెరిసిపోతాయా ముఖ్యమంత్రి గారూ? చంద్రబాబు హయాంలో రహదారుల కోసం బడ్జెట్ మొత్తంలో 0.50 శాతం ఖర్చు చేయగా అది ఈ ప్రభుత్వ హయాంలో 0.40 శాతానికి పడిపోయింది. వాస్తవాలు ఈ విధంగా వుంటే.. వాటిని కప్పిపుచ్చి జగన్ రెడ్డికి కాపుకాచే కుటిల యత్నాల్లో కపట సాక్షి రహదారుల విషయంలో మరోసారి బోర్లపడింది.

ఏ విషయం మీదైనా ప్రభుత్వ చిత్తశుద్ధి బడ్జెట్ కేటాయింపులు, వాస్తవ ఖర్చులను పరిశీలిస్తే స్పష్టమౌతుంది. చంద్రబాబు హయాంలో రవాణా రంగానికి చేసిన బడ్జెట్ కేటాయింపులను మించి 117 శాతం వాస్తవ ఖర్చు జరిగింది. అదే జగన్ రెడ్డి హయాంలో కేటాయింపుల్లో కేవలం 46 శాతమే ఖర్చు చేశారు. దీన్ని బట్టి రహదారుల ప్రాధాన్యత పట్ల జగన్ రెడ్డి అవగాహనా రాహిత్యం, నిర్లక్ష్యం వెల్లడవుతున్నాయి. దీని పరిణామమే నవ్యాంధ్రలోని నేటి రోడ్ల దుస్థితి.

ప్రధాన పత్రికల్లో జగన్ రెడ్డి ప్రభుత్వంపై పావుపేజీ విమర్శనాత్మక కథనం వస్తే దానికి కౌంటర్ గా మరుసటి రోజు ఫుల్ పేజి కేటాయించే కపట సాక్షి రహదారుల విషయంలో తన బేలతనాన్ని వెల్లడించుకుంది. రహదారుల దుస్థితిపై తెలుగు అగ్ర దినపత్రిక 6 జిల్లాల్లో గుంతలమయమైన 16 రహదారుల ఫొటోలతో ఫుల్ పేజి కథనం రాయగా.. కపట సాక్షి కేవలం 3 ఫొటోలతో అర పేజీ కూడా లేని రిపోర్టుతో రాష్ట్రంలో రోడ్లు మిలమిల మెరుస్తున్నాయని నమ్మబలకడానికి విఫలయత్నం చేసింది.

2022-23 సాధారణ బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం గ్రామీణ రహదారుల పథకం కింద మన రాష్ట్రానికి రూ.1,500కోట్లు కేటాయిస్తే జగన్ ప్రభుత్వం అందులో సగానికిలోపే..అంటే రూ.655 కోట్లే ఖర్చు చేయగలిగింది. ఈ నిర్వాకం ఫలితంగా 2023-24 బడ్జెట్ లో మనకు కేవలం రూ.413 కోట్లు మాత్రమే కేంద్రం కేటాయించింది.

జగన్ రెడ్డి ప్రభుత్వం యొక్క ఇట్టి నిర్లిప్తత, నిర్లక్ష్యం, నిధులున్నా ఖర్చు చేయలేని అసమర్థత వలనే మన రాష్ట్రంలో రోడ్లు అధ్వాన్నంగా మారాయని కపట సాక్షి చెప్పకనే చెప్పింది.

సత్యమేవ జయతే!

# పోలింగ్ కేంద్రాలు మార్పు చేయండి

## కలెక్టరు వినతిపత్రం అందజేసిన గద్దె రామమోహన్

విజయవాడ (చైతన్యరథం): విజయవాడ తూర్పు నియోజకవర్గంలో ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు అనువుగా దగ్గరగా ఉండేదందుకు పోలింగ్ కేంద్రాలు మార్పు చేయాలని శాసనసభ్యులు గద్దె రామమోహన్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావును కోరారు. బుధవారం ఉదయం బందర్ రోడ్డులోని కలెక్టర్ కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావును కలిసి పోలింగ్ కేంద్రాల మార్పుపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని బూత్ కేంద్రాలు 27, 28, 29, 30, 31, 3243, 60లలోని పోలింగ్ కేంద్రాల్లో మొత్తంగా 6,390 మంది ఓటర్లు ఉంటే అందులో 5,500 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు సుమారు మూడు నుంచి నాలుగు కి.మీల ప్రయాణం చేయాల్సి వస్తోందన్నారు. వీరందరి పోలింగ్ కేంద్రాలు నేషనల్ హైవే దాటుకుని ఆంధ్రలయోలా కాలేజీ మరియు గుణదల ప్రాంతంలోని పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడంతో జాతీయ రహదారికి తూర్పునున్న కాలనీల్లోని సీనియర్ సిటిజన్లు, అనారోగ్యంతో ఉండే వారు, పెద్దలు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ మధ్య కాలంలో పై ఓవర్లు నిర్మాణం జరిగినందున, ట్రాఫిక్ నియంత్రణను దృష్టిలో ఉంచుకుని లయోలా కాలేజీ వైపునకు వెళ్ళడానికి ఒకటి రెండు చోట్ల మాత్రమే అవకాశం ఇవ్వడంతో దూరం పెరిగిందన్నారు. జాతీయ రహదారిని మరియు రెండు సర్వీసు రోడ్లను దాటుకుని వెళ్ళడానికి వృద్ధులకు, అనారోగ్యంతో ఉన్నవారికి, మహిళలకు తీరని ఇబ్బందిగా మారిందని గద్దె రామమోహన్ కలెక్టర్‌కు వివరించారు.



ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం ఓటర్లు 2కిలో మీటర్లు పరిధిలోనే పోలింగ్ కేంద్రం ఉండాలని, వాస్తవానికి ఇక్కడి ఓటర్లు 3 కిలో మీటర్లు దాటి రావాల్సి ఉన్నందున, ఓటర్లకు దగ్గరగా అనేక ప్రభుత్వ భవనాలు, విశాల భవనాలు, సచివాలయ భవనాలు, ప్రభుత్వ పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలలు ఉన్నాయని, వాటిల్లో ఆయా ప్రాంతాల వారికి పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని గద్దె రామమోహన్ కోరారు. సదరు విషయంపై కలెక్టర్ స్పందిస్తూ పూర్తిస్థాయిలో పరిశీలన చేసి అన్ని పార్టీల వారిని సంప్రదించి, ఓటర్లకు ఇబ్బంది లేకుండా ఉండేలా చర్యలు తీసుకుంటామని, అలాగే ఈ విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి కూడా తీసుకువెళ్ళి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

పత్రికా సమావేశాలు

చైతన్యరథం

# రాజధాని విధ్వంసంతో ప్రజల ఆశల్ని చిదిమేశారు

- రాష్ట్రప్రగతిని తొక్కేసిన వ్యక్తిగా జగన్ చరిత్రలో నిలిచిపోతారు
- రాష్ట్ర రాజధానిగా అమరావతినే కొనసాగించాలని హైకోర్టు చెప్పినా వినకుండా మూర్ఖత్వంతో సుప్రీంకోర్టుకు వెళ్లి ఏం సాధించారు
- బెయిల్‌పై వచ్చిన వ్యక్తి ముఖ్యమంత్రి పీఠంపై ఉంటే ఏం జరుగుతుందనేందుకు రాజధాని విధ్వంసమే నిదర్శనం
- మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్



అమరావతి (చైతన్యరథం): ప్రజారాజధాని అమరావతిపై ముఖ్యమంత్రికి ఎందుకంత కక్ష, కార్పణ్యం, ఈర్ష్య, ద్వేషమో ఆయనే సమాధానం చెప్పాలని టీడీపీ నేత, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ నిలదీశారు. బెయిల్ పై బయట తిరుగుతున్న వ్యక్తి, ప్రజల్ని పాలించే స్థానం లోకి వచ్చాక రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయిందని, న్యాయస్థానాల తీర్పుల్ని ధిక్కరిస్తూ, జగన్మోహన్ రెడ్డి రాజధానిపై విషం కక్కడం బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... రాజధాని అమరావతికి సంబంధిం చిన పిటిషన్లపై విచారణను సుప్రీంకోర్టు డిసెంబర్‌కు వాయిదా వేశాక ముఖ్యమంత్రి ఏమనుకుంటున్నాడో తెలియదు గానీ, యావత్ తెలుగుజాతి మాత్రం సిగ్గుపడుతోందన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకపోవ డం ఎంత అవమానకరమో ముఖ్యమంత్రి ఆలోచిం చాలి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్రరాజధానిగా అమ రావతిని స్వాగతించిన జగన్మోహన్ రెడ్డి, ముఖ్యమంత్రి అయ్యాక మూడు రాజధానుల పేరుతో అటు ప్రజల్ని, ఇటు రాష్ట్రాన్ని దశాదిశా లేని స్థితికి తీసుకెళ్లారన్నారు.

### పేదలకు ఇళ్లస్థలాలని కొత్తనాటకం

రాజధాని నిర్మాణం కోసం 33వేలకు ఎకరాలకు పైగా భూములిచ్చిన రైతులపై కేసులు పెట్టి వేధించడం, ఎస్సీ, ఎస్టీ రైతులపైనే అట్రాసిటీ కేసులుపెట్టడం జగన్మోహన్ రెడ్డికే చెల్లిందని ఆలపాటి అన్నారు. 1302 రోజుల నుంచి రాజధాని రైతులు తమకు న్యాయం చేయాలని నిరసన దీక్షలు, ధర్నాలు చేస్తున్నా ముఖ్యమంత్రి ఏనాడూ వారిముఖం చూసింది లేదు. వారి దీక్షలు, పోరాటాల్ని అవహేళన చేస్తూ, డబ్బులిచ్చి తన పార్టీ వారితో ఉత్తుత్తి ఉద్య మాలు చేయించారు. ప్రభుత్వం రైతులతో చేసు కున్న ఒప్పందం ప్రకారం వారికి ఇవ్వాల్సిన ప్లాట్లు, కౌలు ఇవ్వకుండా జగన్ వారిపై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారు. రాజధానిని విచ్ఛిన్నం చేయడా నికి, ఆ ప్రాంతంలోని ప్రజల మధ్య చిచ్చు పెట్టడానికే జగన్ రాజధానిలో పేదలకు ఇళ్లస్థలాల పంపిణీ అనే కొత్త నాటకం మొదలుపెట్టారు. టీడీపీ ప్రభుత్వం రాజధానిలో పేదల నివాసానికి కేటాయిం చిన ప్రదేశంలో కాకుండా, ఎలక్ట్రానిక్ సిటీ నిర్మించా లనుకున్న చోట ఇళ్లస్థలాలు ఇవ్వాలనుకోవడం ముఖ్యమంత్రి మూర్ఖత్వంకాదా? ప్రశాంతంగా ఉండే రాజధానిలో చిచ్చుపెట్టడానికే జగన్ ఇళ్లస్థలాల పంపిణీ అంటున్నారు తప్ప నిజంగా పేదలకు న్యాయం చేయడానికి కాదని ఆలపాటి అన్నారు. భవిష్యత్‌లో సుప్రీంకోర్టు తీర్పు రాజధాని రైతులకు అనుకూలంగా వస్తే, ఇళ్లస్థలాలు పొందిన పేదల పరిస్థితి ఏమిటని ముఖ్యమంత్రి ఎందుకు ఆలోచించరన్నారు.

### రాజధానిలోని నిర్మాణ సామగ్రిని దోచేస్తుంటే జగన్ ఆనందించారు

రాజధాని నిర్మాణంలో భాగంగా టీడీపీ ప్రభుత్వం కొన్ని నిర్మాణాలు 80 శాతం నిర్మాణాలు పూర్తి చేసిందని ఆలపాటి చెప్పారు. రోడ్లు, ఇతర మౌలికవసతుల కల్పనకు సంబంధించిన పనుల్ని వేగంగా జరిగేలా చేసింది. జగన్ ముఖ్యమంత్రి కాగానే చంద్రబాబునాయుడి హయాంలో జరిగిన పనులన్నీ ఎక్కడివక్కడే నిలిచిపోయాయి. నిర్మాణాలు నిలిచిపోయిన ప్రాంతాల్లో వైసీపీ వాళ్లు రోడ్లను తవ్వి, మట్టి, గ్రావెల్, ఇసుక, ఇనుము వంటి వాటిని అమ్ముకుంటున్నా ముఖ్యమంత్రి ఏనాడూ స్పందించలేదు. ప్రజల ఆస్తుల్ని ధ్వంసం చేస్తున్నా, ప్రభుత్వ సంపదను తనపార్టీ వారు కొల్లగొడుతున్నా జగన్మోహన్ రెడ్డి స్పందించలేదు. అమరావతిని నాశనం చేయాలనుకున్న తన ఆలోచనల్ని తన పార్టీవారు అమలు చేస్తున్నారన్న ఆనందంతోనే రాజధానిలో జరిగే విధ్వంసాలపై ముఖ్యమంత్రి స్పందించలేదు. పరిణితితో కూడిన ఆలోచనలే చేయని ముఖ్యమంత్రి పాలన ఎలా ఉంటుందో ఇప్పటికే ప్రజలకు అర్థమైంది. రాష్ట్ర ప్రగతిపై, ప్రజలపై, రాజధానిపై ముఖ్యమంత్రికి ఎలాంటి ఆలోచనాలేదు. విధ్వంసంతో కూడిన విఘాతపు ఆలోచనలు తప్ప, జగన్‌కు మరో ఆలోచన లేదు. టీడీపీ హయాంలో ఇన్ సైడర్ ట్రేడింగ్ జరిగిందని, రూ.6లక్షల కోట్ల అవినీతి జరిగిందని దుష్ప్రచారం చేసిన జగన్మోహన్ రెడ్డి తాను అధికారంలోకి వచ్చాక ఏం నిరూపించారు? ముఖ్యమంత్రి స్థానంలో ఉండి తాను చేస్తున్న అవినీతిని, తండ్రి అధికారంలో ఉన్నప్పుడు కొట్టేసిన లక్ష కోట్లను కాపాడుకోవడానికే ప్రజల మనసుల్లో విషబీజాలు నాటారు. రాజధాని అమరావతికి సంబంధించి రాష్ట్రహైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చినా, కేవలం మొండితనం, మూర్ఖత్వంతోనే జగన్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకి వెళ్లింది. అమరావతిపై హైకోర్టు ఇచ్చిన తీర్పుని శిరసావహించకుండా సుప్రీం తలుపు తట్టినప్పుడే జగన్ దోపిడీ ఆలోచనలు అర్థమయ్యాయి. అమరావతికి భూములిచ్చిన రైతులతో పాటు, రాష్ట్ర ప్రజల్ని జగన్ నిలువునా మోసగించారు. ప్రజల ఆశలు, యువత భవిష్యత్‌ను తన దుర్మార్గపు ఆలోచనలతో చిదిమేశారు. బెయిల్ పై తిరుగుతూ, దుర్మార్గపు ఆలోచనలతో జగన్ సాగిస్తున్న అరాచక పాలనకు ప్రజలు స్వస్తిచెప్పే రోజు దగ్గర్లోనే ఉందని ఆలపాటి హెచ్చరించారు.

# దళిత అధికారుల్ని వాడుకొని వదిలేసిన జగన్

- సీఐడీ చీఫ్‌గా సునీల్ కుమార్ ముఖ్యమంత్రి చెప్పిందల్లా చేసి. చివరకు ఏమయ్యారు
- సీఎం ఆదేశాలతో రెచ్చిపోయి మార్గదర్శిపై తప్పుడుకేసులు పెట్టిన సంజయ్ ఎక్కడికెళ్లారో తెలియదు
- సీఐడీ కొత్త బాస్ సీతారామాంజనేయులైనా ఐపీఎస్ రూల్స్ పాటించాలి
- మాజీ మంత్రి పీతల సుజాత



అమరావతి (చైతన్యరథం): ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డిని నమ్మి ఓట్లేసి గెలిపించి, ముఖ్యమంత్రి అయ్యాక ఆయన పల్లకీ మోసిన దళితుల్ని ముఖ్యమంత్రి వాడుకొని వదిలేయడం బాధాకరమని, దళితవర్గానికి చెందిన ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు జగన్ వికృత క్రీడకు బలయ్యారని టీడీపీ నాయకురాలు, మాజీమంత్రి పీతల సుజాత విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. సీఐడీ చీఫ్‌గా నిబంధనలకు విరుద్ధంగా, వైసీపీ రూల్స్ ప్రకారం పనిచేసిన సునీల్‌కుమార్ పరిస్థితి ఏమైందని ప్రశ్నించారు. సునీల్ కుమార్ ముఖ్యమంత్రి చెప్పిందల్లా చేసి చివరకు కోర్టులతో చీవాట్లు సైతం తిన్నారు. చివరకు అప్రాధాన్య విభాగంలోకి వెళ్లారు. ఆయన తర్వాత బాధ్యతలు చేపట్టిన సంజయ్, అనారోగ్య మనిచెప్పి సెలవుపై వెళ్లాల్సిన అగత్యం ఎందుకొచ్చింది? మార్గదర్శి సంస్థపై కక్ష సాధింపుల కోసం సంజయ్‌ను జగన్ వాడుకున్నారు. గతంలో డీజీపీగా పనిచేసిన సవాంగ్‌ను ముఖ్యమంత్రి ఎంతగా నమ్మించి వంచించారో ప్రజలందరూ చూశారు. ఉన్నత చదువులు చదివిన అధికారుల్ని తన అవసరానికి వాడుకొని, అవసరం తీరాక ముఖ్యమంత్రి ఏ విధంగా పక్కన పెడుతున్నారో అందరూ గ్రహించాలి. గతంలో తండ్రి అధికారం అడ్డుపెట్టుకొని, అవినీతికి పాల్పడి, తన ధన దాహానికి ఎందరో ఐఏఎస్ అధికారుల్ని జగన్ బలిచేశారని సుజాత ఆరోపించారు. సీఐడీ కొత్త బాస్‌గా సీతారామాంజనేయులు అనే అధికారి బాధ్యతలు చేపట్టారు. ఆయన తన హోదా కాపాడుకుంటూ, సక్రమంగా, సమర్థవంతంగా విధులు నిర్వహించాలని కోరుతున్నామన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డో, ముఖ్యమంత్రో, మరొకరో చెప్పింది వినకుండా, ఐపీఎస్ నిబంధనల ప్రకారం సీతారామాంజనేయులు నడుచుకోవాలి. గతంలో ఉన్న అధికారులు వైసీపీ రూల్స్ ప్రకారం నడవబట్టే, వారిని ముఖ్యమంత్రి కూరలో కరివేపాకులా పక్కన పెట్టారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు చట్టప్రకారం, రాజ్యాంగబద్ధంగా నడిస్తేనే ప్రజలకు వ్యవస్థలపై నమ్మకం ఏర్పడుతుంది. ఈ వాస్తవాన్ని సివిల్ సర్వీసెస్ అధికారులు గుర్తెరిగి మసులకుంటే మంచిదని సుజాత హితవు పలికారు.

# లోకేష్ యువగళం పాదయాత్ర ఒక సాహసయాత్ర

- జగన్ గతంలో చేసింది ఉత్త ఫ్యాషన్ షో
- వైసీపీ నేతల దోపిడీతో నామరూపాల్లేకుండా రాష్ట్రం
- లోకేశ్‌కు ప్రజల నుంచి లభిస్తున్న అపూర్వ ఆదరణతో వైసీపీ నేతలకు పిచ్చిపట్టి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారు
- జీవో నెం-1 తీసుకొచ్చి పాదయాత్ర అడ్డుకోవాలని చూశారు
- రాయలసీమ దాటలేడన్నారు.. సింహపురిలో గర్జిస్తున్నాడు
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

ఉదయగిరి (చైతన్యరథం): ప్రజల సమస్యలు, వారి బాధలు అర్థం చేసుకుంటున్న లోకేశ్ సాధ్య సాధ్యాలు ఆలోచించే వారి సమస్యల పరిష్కారంపై హామీలిస్తున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. టీడీపీ ప్రభుత్వం వస్తే ప్రజలకు మేలుచేసి చూపిస్తుంది అనే భరోసా కల్పిస్తున్నారన్నారు. నెల్లూరు జిల్లా ఉదయగిరిలో యువగళం పాదయాత్ర ప్రదేశంలో బుధవారం సోమిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. మత్స్యకారులు లోకేశ్‌కు ఘన స్వాగతం పలికారన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం ఇచ్చినవి తప్ప, ఈ ప్రభుత్వం తమకు ఏమీ ఇవ్వలేదని వారు లోకేశ్‌కు మొరపెట్టుకున్నారు. అలానే రొయ్య రైతులకు న్యాయం చేస్తానని లోకేశ్ హామీ ఇచ్చారు. లోకేశ్ పెద్దస్టార్ హీరో. 154 రోజులనుంచి జనంలో తిరుగుతున్నా, ఆయన క్రేజ్ తగ్గలేదు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో సరాసరిన వారంలో 4 రోజులు మాత్రమే నడిచి, 44 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. లోకేష్ సరాసరిన



100 కిలోమీటర్లు నడిచారు. తనవద్దకు వచ్చే వారందరితో లోకేశ్ మనసువిప్పి మాట్లాడుతున్నారు. లోకేశ్ యువగళం యాత్ర సాహసయాత్రగా మారి, ప్రజలనుంచి ఆయనకు లభిస్తున్న స్పందన చూసి ఓర్వ లేకనే వైసీపీ నేతలు, మంత్రులు పిచ్చివాగుడు వాగుతున్నారని సోమిరెడ్డి అన్నారు.

**మొత్తం రూ. 87వేల కోట్లు కట్టాల్సింది ప్రజలేగా!**

ఎమ్మెల్యేలు, మంత్రుల దోపిడీ ఒకపక్క ముఖ్యమంత్రి దోపిడీ మరోపక్క అని సోమిరెడ్డి విమర్శించారు. విద్యుత్ రంగాన్ని నాశనం చేశారు. స్మార్ట్ మీటర్లు పెట్టే నెపంతో రూ.17వేల కోట్లు కాజేయడానికి సిద్ధమయ్యారు. ఇప్పటికే డిస్కంలకు ఈ ప్రభుత్వం రూ. 70వేల కోట్లు బాకీ ఉంది. మరో రూ. 17వేల కోట్లు దోచుకుంటామని జనంలోకి వెళ్లి చెప్పండి. ఏమంటారో తెలుస్తుంది. 2014-19లో విద్యుత్ సరఫరాలో షార్టేజ్ వచ్చిందని ఇప్పుడు ట్రూఅప్ ఛార్జీలంటూ కరెంట్ బిల్లులు పెంచారు. మరి జగన్ రెడ్డి విద్యుత్ రంగాన్ని నిర్వీర్యంచేసి రూ.87వేల కోట్లు కొట్టేస్తే, ఆ సొమ్మంతా ఎవరుకట్టాలి? రాజారెడ్డో.. రాజశేఖర్ రెడ్డో..కాకాణి గోవర్ధన్ రెడ్డో కట్టరు. ఎప్పటికైనా కట్టాల్సింది ప్రజలే కదా అని సోమిరెడ్డి అన్నారు. రాష్ట్ర రైతాంగాన్ని జగన్మోహన్ రెడ్డి, ఆయన ప్రభుత్వం నిలువునా ముంచేసింది. రొయ్యల రైతుల్ని జోన్, నాన్ జోన్ పేరుతో ముంచేశారు. ధాన్యం రైతులకు కన్నీళ్లు మిగిల్చారు. నెల్లూరు బ్యారేజీ నిర్మాణం టీడీపీ ప్రభుత్వం 90శాతం పూర్తిచేస్తే, మిగిలిన 10 శాతం చేసి గొప్పలు చెప్పుకుంటున్నారు. అలానే సంగం బ్యారేజీని మేం 75 శాతం పూర్తిచేస్తే, మీ ప్రభుత్వం 25 శాతం పూర్తిచేయడానికి నాలుగేళ్లు పట్టింది. రివర్స్ టెండరింగ్ అనిచెప్పి, సోమశిల హైలెవల్ కెనాల్ పనులు ఆపేశారని సోమిరెడ్డి విమర్శించారు.

**సీఎం కార్యాలయం నుండి మంత్రికి అక్షింతలు**

కావలి వైసీపీ ఎమ్మెల్యే వచ్చే ఎన్నికల్లో గెలవదని ఆయన పార్టనర్ సుకుమార్ రెడ్డే చెబుతున్నారని సోమిరెడ్డి అన్నారు. కావలి, బెంగుళూరులో వేలకోట్లు ఉన్న ఎమ్మెల్యే ప్రతాపకుమార్ రెడ్డి, ఎర్రమట్టి అమ్ముకోవడం సిగ్గుచేటు కాదా? బూడిద, మట్టి, ఎర్రమట్టి, కొండలు, ఇలావేటినీ ప్రతాప్ కుమార్ రెడ్డి వదలడం లేదు. రాత్రికాగానే ఆ రోజు వచ్చిన డబ్బులు లెక్కపెట్టకపోతే నెల్లూరు జిల్లా వైసీపీ నేతలు, మంత్రులకు నిద్రపట్టదు. ప్రజలు వైసీపీ నేతల దోపిడీ గురించి చెబుతున్నారు తప్ప, వారుచేసిన మంచి గురించి ఎక్కడైనా చెబుతున్నారా? వైసీపీ నేతలు, మంత్రుల అనుచరులు ఫేస్ బుక్ లోపెట్టే ఫొటోలు, కామెంట్స్ చూస్తుంటే నవ్వొస్తోంది. మొన్న సీఎం కార్యాలయంనుంచి మంత్రికి అక్షింతలు పడ్డాయి. ముత్తుకూరులో లోకేశ్ పాదయాత్రకు అంత ప్రజాస్పందన ఎందుకు వచ్చిందని అడిగితే, ఫోటోలు వీడియోలు మార్ఫింగ్ చేశారని చెప్పి తప్పించుకున్నారు. లోకేశ్ దెబ్బతో మంత్రికే సీఎంపేషీ నుంచి అక్షింతలు పడ్డాయి. ముందుముందు చాలా జరుగుతాయి. లోకేశ్ ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరని సోమిరెడ్డి స్పష్టం చేశారు.

---

# లోకేష్‌తోనే యువతకు భవిష్యత్తు

**- మాజీ మంత్రి కోండ్రు -**

రాజాం (చైతన్యరథం): నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి. విద్యావంతులైన యువతకు ఆధునిక అవసరాలకు తగిన విధంగా నైపుణ్య శిక్షణ ఇప్పించారని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ కోండ్రు మురళీమోహన్ అన్నారు. ఉద్యోగం లభించే వరకు వారందరికీ నిరుద్యోగ భృతి అందజేశారని గుర్తుచేశారు. యువ నేస్తం పథకం ద్వారా దాదాపు 5లక్షల మంది ఉద్యోగాలు కల్పించిన ఘనత లోకేష్ కే చెల్లింద న్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సమర్థంగా అమలు జరిపి. గ్రామీణ ప్రాంతా లలో పనులు కల్పించటం ద్వారా వారి జీవన ప్రమాణాలు పెంపొందినచారన్నారు. నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్రతో వైసీపీ ప్రభుత్వం కు కంటిమీద కునుకు లేకుండా పోయిందని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ అన్నారు. నెల్లూరు జిల్లాలో లోకేష్ పాదయాత్ర 2000 కిలోమీటర్లకు పైగా చెయ్యడం అభినందిచదగ్గ విషయం అన్నారు. నాలుగు వేల కిలోమీటర్లు లక్ష్యంగా సగభాగం దూరానికి పైగా పూర్తి చేసిన లోకేష్ పాదయాత్రతో తెలుగుదేశం పార్టీకు ఉత్సాహం నిపారన్నారు. లోకేష్ పాదయాత్రలో అణగారిన వర్గాల ప్రజలు మహిళలు.



మైనారిటీలు.ప్రజల సమస్యలు తెలుసుకుంటూ యువతను చైతన్యం పరుస్తూ అలుపెరుగని లోకేష్ పాదయాత్ర రాష్ట్రానికి నూతన భవిష్యత్తుగా నిలుస్తుం దన్నారు. నాడు ఎన్టీఆర్, నేడు చంద్రబాబు నాయుడు రాజకీయాలకు ఒక హుందాతనాన్ని పవిత్రతను చేకూరిస్తే ఇప్పుడదే బాటలో లోకేష్ అ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. తన రాజకీయ ప్రస్థానాన్ని ఒక మహాయజ్ఞంలా కొనసాగిస్తున్నార న్నారు. యువగళం పాదయాత్రతో రాష్ట్రంలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోందన్నారు. నిరుద్యోగులు రాష్ట్రంలో కోటిన్నరకు పైగా ఉన్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి 2లక్షల 30వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఏమైందని ప్రశ్నించారు. వైసీపీ నాలుగేళ్ళలో ఒక జాబ్ కాలండర్‌ను అమలు చేయడంలో కాని డీ ఎస్సీ.గ్రూపు 2నోటిఫికేషన్ ఇవ్వడంపై కాని శ్రద్ధ చూపలేక పోయారన్నారు. పరిశ్రమలు మౌలిక వసతులు కల్పనలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందడం మూలంగా కొత్త పరిశ్రమలు రాష్ట్రానికి రాలేక ఉన్న పరిశ్రమలు పక్కరాష్ట్రాలకు తరలిపోతున్నాయని విమర్శలు ఘుప్పించారు.వైసీపీ ప్రభుత్వం పాలనలో నిరుద్యోగ యువతీ యువకులు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారు. ప్రభుత్వ పరిపాలనలో రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కనుమరుగైందన్నారు. వైసీపీ ప్రభుత్వం అన్నిరంగాల్లో వైఫల్యం అయిందని అడ్డగోలుగా నిత్యావసర ధరలు, ఇసుక మాఫియా, రాష్ట్రంలో తీవ్రమైన తాగునీటి సమస్య.రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. భవిష్యత్తులో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రిగా యువనేత నారా లోకేష్ నాయకత్వంను ప్రజలు కోరుకుంటున్నారని. రాష్ట్ర సంక్షేమం అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వంతో సాధ్యం అని కోండ్రు అన్నారు.

చైతన్యరథం

బ్రాహ్మణులు, అర్చకులకు ఇచ్చిన

# హామీలను విస్మరించిన జగన్

- అర్చకుల వయోపరిమితి పెంపు ఎన్నికల స్టంట్‌లో భాగమే
- హిందూమతానికి వ్యతిరేకంగా ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలపై న్యాయస్థానాల్ని ఆశ్రయిస్తాం
- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుచ్చి రామ్‌ప్రసాద్



అమరావతి (చైతన్యరథం): నిత్యం భగవంతుని సన్నిధిలో ఉండి, సర్వేజనా సుఖినోభవంతు అని ఆశీర్వదించే అర్చకుల పరిస్థితి జగన్మోహన్ రెడ్డి పాలనలో దయనీయంగా మారిందని, పాదయాత్రలో, ఎన్నికల వేళ వారికిచ్చిన హామీలు జగన్ విస్మరించారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుచ్చి రామ్‌ప్రసాద్ విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... మేనిఫెస్టోలో అర్చకుల రిటైర్‌మెంట్ వయస్సుని రద్దుచేస్తానని చెప్పిన జగన్, నేటి కేబినెట్ మీటింగ్‌లో తూతూమంత్రంగా నిర్ణయం తీసుకున్నారన్నారు. అర్చకులకు న్యాయం చేస్తానని చెప్పి మాటతప్పిన జగన్, ముమ్మాటికీ బ్రాహ్మణుల ద్రోహేనన్నారు. ఈ రోజు అర్చకుల వయోపరిమితి పెంచుతూ, నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి దాన్ని ఆచరణలో పెట్టేసరికి ఆయన పదవీకాలం ముగుస్తుంది. కేవలం ఎన్నికల స్టంట్ కోసమే చివరి ఆరునెలల్లో తూతూమంత్రంగా తనహామీ అమలుకు జగన్ సిద్ధమయ్యారు. అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీని నాలుగేళ్లపాటు అమలు చేయకుండా జగన్మోహన్ రెడ్డి విస్మరించటం బ్రాహ్మణుల పట్ల ఆయన నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.

## అర్చకులకు నెలకు రూ.10వేల నుంచి రూ.30వేలు ఇస్తానన్న హామీని విస్మరించారు

2019 జీవోలో సూచించిన దానికంటే 25శాతం అదనంగా అర్చకులకు భృతి ఇస్తానన్న హామీని కూడా జగన్ విస్మరించారని బుచ్చిరామ్ ప్రసాద్ అన్నారు. ధూప, దీప నైవేద్యాలు సమర్పించే దేవాలయాల్లో పని చేసే అర్చకులకు జనాభాను బట్టి రూ.10వేల నుంచి రూ.30వేల వరకు ఇస్తానన్నారు. ఈ నాలుగేళ్లలో ఏ దేవాలయంలో పనిచేసే అర్చకుడికైనా రూపాయి ఇచ్చింది లేదు. అర్చకులకు వారు కైంకర్యాలు నిర్వహించే దేవాలయం పక్కనే ఇళ్లస్థలాలు ఇస్తానన్న జగన్మోహన్‌రెడ్డి, ఆ హామీని కూడా గాలికి వదిలేశారు. కరోనా సమయంలో అర్చకులు నానా అగచాట్లు పడినా, ప్రభుత్వం నుంచి వారికి ఎలాంటి సాయం అందలేదు. పురోహితులు, అర్చకులు కరోనా సమయంలో చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. దేవస్థానాల్లో భక్తులు శాస్త్రోక్తంగా నిర్వహించుకునే క్రతువులకోసం కాంట్రాక్ట్ పద్ధతిలో బ్రాహ్మణులు, అర్చకుల్ని పంపిస్తామంటున్న ప్రభుత్వనిర్ణయం హిందూధర్మానికి విరుద్ధం. కొత్తగా టెండర్లు పిలుస్తామని, తొలుత అన్నవరం దేవస్థానంలో దాన్ని ప్రారంభిస్తామని చెబుతున్నారు. కాంట్రాక్ట్ పద్ధతిలో అర్చకుల్ని, పురోహితుల్ని పంపిస్తామనడం ముమ్మాటికీ హిందూ ధర్మాలపై దాడి చేయడమే. హిందువుల్లో బ్రాహ్మణుల వివాహక్రతువు ఒకరకంగా ఉంటే, వైశ్యులు, క్షత్రియులు, ఇతరవర్గాల వివాహాలు మరోరకంగా జరుగుతాయి. కుల, వంశ సంప్రదాయాల్ని బట్టే ఈ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరుగుతాయి. వాటి నిర్వహణ కోసం అన్నవరం ఇతర దేవాలయాలకు వెళ్లే భక్తులు, యాత్రికులు వారితోపాటే వారికి తెలిసిన బ్రాహ్మణులు, అర్చకుల్ని తీసుకెళతారు. దానికి విరుద్ధంగా ప్రభుత్వమే అర్చకుల్ని అందుబాటులో ఉంచుతామని చెప్పడం హిందూ సంప్రదాయాన్ని మంటగలపడం కాదా? హిందువుల మనోభావాలు దెబ్బతీయడం కాదా? పెళ్లిలో ఆర్కెస్ట్రా, భోజనాలు, అలంకరణ వంటివాటిని కాంట్రాక్ట్ ఇవ్వడం సహజంగా జరుగుతున్నదే. కానీ పవిత్రమైన వివాహకార్యక్రమం, ఇతర క్రతువుల నిర్వహణకు అర్చకుల్ని పంపిస్తామనడం, వారికి రూ.5వేల నుంచి రూ.12వేల వరకు చెల్లిస్తామని ప్రభుత్వం నిర్ణయించడం ఎంతవరకు సబబు? దీనికి సంబంధించి నేటి కేబినెట్ సమావేశంలో చర్చించారు. తొలుతగా ఈ విధానాన్ని అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానంలో అమలుచేసేందుకు చంద్రశేఖర్ అజాద్ అనేవ్యక్తి టెండర్లు పిలవడానికి సిద్ధమయ్యారని బుచ్చి రామ్‌ప్రసాద్ విమర్శించారు.

## జగన్మోహన్ రెడ్డి బ్రాహ్మణ, అర్చక ద్రోహిగా మిగిలిపోతారు

బ్రాహ్మణ సమాజాన్ని అవమానించేలా, హిందూధర్మానికి విరుద్ధంగా జరిగే ఇటువంటి చర్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ వ్యవహారంపై అవసరమైతే న్యాయపోరాటం చేయడానికైనా వెనుకాడేది లేదని స్పష్టం చేస్తున్నాం. టీడీపీ ప్రభుత్వం గతంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా, 285 కుటుంబాలకు రూ. లక్షా 63 వేలకోట్లు అందించింది. బ్రాహ్మణ సంక్షేమం కోసం చంద్రబాబు ప్రత్యేకంగా 11 పథకాలు అమలు చేశారు. చంద్రబాబు హయాంలో 45 వేలమంది పేద బ్రాహ్మణులకు పింఛన్లు అందితే, జగన్ వచ్చాక ఆ సంఖ్య 10 వేలకు పరిమితమైంది. జగన్మోహన్ రెడ్డి వచ్చాక నవరత్నాలతో బ్రాహ్మణుల పథకాలన్నీ రద్దుచేశారు. సమాజహితం కోరే బ్రాహ్మణులు, అర్చకులకు తీరని అన్యాయం చేసిన జగన్మోహన్ రెడ్డి బ్రాహ్మణద్రోహిగా మిగిలిపోతారని బుచ్చి రామ్‌ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# టార్గెట్ 2024...టీడీపీ ఎన్నారైల వ్యూహం

'తానా' 23వ సమావేశాల సందర్భంగా ఎన్నారై టీడీపీ యూఎస్ఏ సమావేశం



అమెరికా (చైతన్యరథం): ఏపీలో రాబోయే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహంపై ఎన్నారై టీడీపీ నేతలు, కార్యకర్తలతో ఎన్నారై టీడీపీ కో ఆర్డినేటర్ జయరాం కోమటి, ఎన్నారై టీడీపీ సెల్ డాక్టర్ రవి వేమూరి, టీడీపీ రాజ్యసభ సభ్యుడు, జోన్ 2 కోఆర్డినేటర్ రవి మందలపు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఎన్నారై టీడీపీ నేతలను ఉద్దేశించి టీడీపీ అధినేత చంద్రబాబు ఇచ్చిన సందేశంపై ఈ సమావేశంలో చర్చించారు.అమెరికాలో టీడీపీ ఎన్నారైలు చేపట్టవలసిన కార్యక్రమాల గురించి ఎన్నారై టీడీపీ కో ఆర్డినేటర్ జయరాం కోమటి వివరించారు.

అమెరికాలోని టీడీపీ ఎన్నారైలు పార్టీకి చేస్తున్నసేవ గురించి టీడీపీ రాజ్యసభ సభ్యుడు రవీంద్ర కనకమేడల కొనియాడారు.ఏపీలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, అందులో ఎన్నారైల పాత్ర గురించి ఎన్నారై టీడీపీ సెల్ డాక్టర్ రవి వేమూరి వివరించారు. రాబోయే రోజుల్లో చేపట్టవలసిన కార్యక్రమాల గురించి చర్చించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు చక్కటి సమాధానాలు ఇచ్చి, వారు ఇచ్చిన విలువైన సలహాలను అమలు చేస్తామన్నారు.

జోన్ 2 కోఆర్డినేటర్ మందలపు రవి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఎన్నారై టీడీపీ పాత్ర గురించి వివరించారు.సాయి బొల్లినేని ఈ సమావేశానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. వెంకట్ ఆళ్ల, రావు రాళ్ళపల్లి, జానకిరామ భోగినేని, సూర్య బెజవాడ, బాలాజీ తాతినేని, వంశీ కోట, శ్రీధర్ అప్పసాని, రామకృష్ణ వాసిరెడ్డి తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

చైతన్యరథం

# జగన్ పాలనలో రాష్ట్రం భ్రష్టు పట్టింది

★ భవిష్యత్ కోసం తిరిగి చంద్రబాబును సీఎం చేసుకోవాలి ★ భవిష్యత్ గ్యారెంటీ చైతన్య రథయాత్రలో టీడీపీ నేతలు



అమరావతి (చైతన్యరథం):

**టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు పార్టీ నాయకులు చేపట్టిక భవిష్యత్ గ్యారెంటీ చైతన్య రథయాత్రలు బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అరకు, అమలాపురం, మచిలీపట్నం, రాజంపేట, నంద్యాల పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో యాత్రలు జరిగాయి. ఈ సందర్భంగా నేతలు మాట్లాడతూ జగన్మోహనరెడ్డి పాలనలో రాష్ట్రం భ్రష్టు పట్టిందన్నారు. రాష్ట్రం తిరిగి కోలుకోవాలంటే, మన భవిష్యత్ బాగుండాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు.**

**జోన్ 1లో..**

చైతన్య రథయాత్ర (బస్సు యాత్ర) కార్యక్రమం జోన్ 1 పరిధిలోని అరకు పార్లమెంట్, పాలకొండ నియోజకవర్గంలో నియోజకవర్గ ఇంచార్జి నిమ్మక జయకృష్ణ అధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పార్లమెంట్ పరిధిలోని ముఖ్యనాయకులు, స్థానిక నాయకులతో కలిసి బస్సు యాత్రను ప్రారంభించారు. యాత్ర ప్రారంభించిన అనంతరం వీరఘట్టం మండలం విక్రంపురం గ్రామంలో స్వాగత కార్యక్రమం జరిగింది. అనంతరం పోలిట్‌బ్యూరో సభ్యుడు కిమిడి కళావెంకటరావు జెండా ఊపి బస్సు యాత్ర ప్రారంభించారు. అనంతరం వీరఘట్టం అంబేద్కర్ జంక్షన్లో రోడ్ విస్తరణలో ఇల్లు కోల్పోయిన కుటుంబాలకు భరోసా ఇచ్చిన అనంతరం చిదిమి రోడ్ సందర్శించారు. సింగిపురం జంక్షన్లో తోటపల్లి ఎడమ కాలువను, అసంపూర్తిగా వున్న జంపర్కోట జలాశయాన్ని పరిశీలించి సెల్ఫీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పాలకొండలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. నాన్ అమృత్ స్కీమ్ వద్ద సెల్ఫీ, అనంతరం రైతు బజార్ శిలాఫలకాన్ని పరిశీలించి సెల్ఫీ, అనంతరం సీతంపేట మండలంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను పరిశీలించి సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్కును పరిశీలించారు. బట్టిలి ఎత్తిపోతల పథకం సందర్శించారు. బట్టిలి గ్రామంలో భారీ బహిరంగ సభ జరిగింది. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని అంశాలను బహిరంగ సభలో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం నియోజకవర్గంలో విజయవంతం అయింది.

ఈ కార్యక్రమంలో పోలిట్‌బ్యూరో సభ్యుడు కిమిడి కళా వెంకటరావు, కురుపాం నియోజకవర్గ ఇన్చార్జి తోయక జగదీశ్వరి, పాలకొండ నియోజకవర్గ పరిశీలకులు కలమట, పార్వతీపురం నియోజకవర్గ ఇన్చార్జి బొబ్బిలి చిరంజీవులు, మాజీ స్పీకర్ కావలి ప్రతిభా భారతి, పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి డొంకాడ రామక్రిష్ణ పాల్గొన్నారు. పార్వతీపురం జిల్లా ముఖ్య నాయకులు కురుపాం నియోజకవర్గంలోని అన్ని మండలాల మండలపార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇంచార్జీలు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**జోన్-2లో..**

రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్తూ జోన్-2 టీడీపీ చైతన్య రథయాత్ర బుధవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పార్లమెంటు పరిధిలోని పి.గన్నవరం నియోజకవర్గంలో నిర్వహించారు. నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ గంటి హరీష్ చంద్ర బాలయోగి, కో కన్వీనర్ నామన రాంబాబు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి దొక్కా నాథబాబు, రాష్ట్ర కార్యదర్శి మద్దాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, అయినవిల్లి మండల టీడీపీ అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాస్ అధ్వర్యంలో అయినవిల్లి శ్రీ సిద్ధి వినాయకస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి చైతన్య రథయాత్రకు శ్రీకారం చుట్టారు. అక్కడ నుండి శానపల్లిలంకకు వెళ్ళి నత్తనడక నడుస్తున్న కోటిపల్లి- నర్సాపురం రైల్వేలైన్ వంతెన నిర్మాణం వద్ద హరీష్ సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. తన తండ్రి దివంగత లోకసభ స్పీకర్ జిఎంసి బాలయోగి హయాంలో మంజూరైన రైల్వేలైన్ నిర్మాణం దశాబ్దాలుగా జాప్యం జరగడంపై హరీష్ ఆందోళన వ్యక్తం చేశారు. అక్కడ నుండి సిరిపల్లి, నేదునూరు, ముక్కామల, పుల్లేటికుర్రు, అంబాజీపేట, ముంగండ, పి.గన్నవరం, మొండెపులంక, నాగుల్లంకల మీదుగా వాడ్రేవుపల్లి వరకూ బస్సుయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా దారిపొడవునా పలు ఆలయాల్లో హరీష్ బాలయోగి, నామన రాంబాబు పూజలు నిర్వహించారు. అంబేద్కర్, స్వర్గీయ ఎన్టీఆర్, బాలయోగి, వంగవీటి మోహనరంగా తదితరుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వాడ్రేవుపల్లిలో గటిగంటి వాసు కమ్మ కళ్యాణ మండపంలో సభ నిర్వహించారు.

ఈ సభలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాజకీయ లక్షణాలు లేని జగన్మోహనరెడ్డి కారణంగా రాష్ట్ర పరిపాలన భ్రష్టు పట్టిందన్నారు. ఆయనకున్నది అవినీతి, అరాచక లక్షణాలేనన్నారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ లక్ష కోట్లు దోచేశారని, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ 42 వేల కోట్ల ఆస్తులు అటాచ్ చేసిందని గుర్తు చేశారు. అటువంటి వ్యక్తికి అధికారం కట్టబెడితే ప్రకృతి వనరులన్నీ దోచేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఏ వర్గమూ వైసీపీ పాలనలో సంతోషంగా లేదని చెప్పారు. యువత నిరుద్యోగంతో అల్లాడిపోతోందని తెలిపారు. ఈ దుర్మార్గ పరిపాలనతో రాష్ట్ర భవిష్యత్ అగమ్యగోచరంగా మారిపోతున్న తరుణంలో మన భవిష్యత్తుకు భరోసా ఇస్తూ చంద్రబాబు మినీ మేనిఫెస్టోను ప్రకటించారని తెలిపారు. చంద్రబాబును మళ్ళీ ముఖ్యమంత్రి చేసుకోవడమే లక్ష్యమని యనమల చెప్పారు. జగన్ రెడ్డి రాష్ట్రాన్ని దివాళా తీయించి ఆయన ఆస్తులు పెంచుకున్నారని ఆరోపించారు. రాష్ట్ర సంపదను 16లో..

## నేటి (13-07-2023) భవిష్యత్తుకు గ్యారంటీ టీడీపీ బస్సు యాత్రలు

**జోన్-2:**

అమలాపురం పార్లమెంట్‌లోని రాజోలు నియోజకవర్గంలో మామిడికుదూరు గ్రామం నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-3:**

మచిలీపట్నం పార్లమెంట్‌లోని పెనమలూరు నియోజకవర్గం యనమలకుదూరు నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-5 :**

నంద్యాల పార్లమెంట్‌లోని డోన్ నియోజకవర్గంలో సిమెంట్ నగర్ నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.





# జగన్ పాలనలో రాష్ట్రం భ్రష్టు పట్టింది

15వ పేజీ తరువాయి..

జగన్ సొంత సంపదగా మార్చుకుంటున్న కారణంగా ప్రభుత్వం అప్పుల పాలవుతోందన్నారు. రాష్ట్రం తిరిగి కోలుకోవాలంటే, మన భవిష్యత్ బాగుండాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు.

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, పెద్దాపురం శాసన సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ జగన్ రెడ్డి దుర్మార్గమైన పాలనకు చరమగీతం పాడాలని, చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలని పిలుపునిచ్చారు. పి.గన్నవరం నియోజకవర్గానికి ఇంఛార్జి లేకపోయినా సీనియర్ నాయకులు, యువత సమన్వయం చేసుకుని చైతన్య రథయాత్రను విజయవంతం చేసినందుకు అభినందనలు తెలిపారు. ఎవరికి అవకాశం ఇచ్చినా ఈ నియోజకవర్గాన్ని గెలిపించుకోవాలని, చంద్రబాబును సిఎం చేసుకోవాలని ఆయన కోరారు.

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసిలకు, మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. బీసిలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 33 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత టిడిపిదే అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక బీసి రిజర్వేషన్లను 24 శాతానికి కోసేశారని, దీని వల్ల 16 వేల మంది బీసిలు స్థానిక సంస్థలలో పదవులు కోల్పోయారని చెప్పారు. ఎస్సీలపై హత్యలు, అరాచకాలు పెరిగిపోయాయని, వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు దళిత యువకుడైన తన డ్రైవరును హత్య చేసి డోర్ డెలివరీ చేసే పరిస్థితి అంటే ఈ రాష్ట్ర దుస్థితి ఏమిటో స్పష్టమవుతుందన్నారు.

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల్ని రక్షించాల్సిన నాయకుడు ప్రజా భక్షకుడిగా మారారని జగన్ రెడ్డిపై మండిపడ్డారు. మద్యాన్ని అడ్డం పెట్టుకుని ప్రజల రక్తం తాగుతున్నారని ఆరోపించారు. జగన్ పాలనలో ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఇసుక మాఫియా, మట్టి తవ్వకాలతో అరాచకం సృష్టిస్తున్నారని ఆరోపించారు. ప్రశ్నించిన నాయకుల పైనే కాదు.. మీడియా పైనా అక్రమ కేసులు, వేధింపులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి అవినీతి, అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలలోకి వెళ్ళాలని ఆయన పిలుపునిచ్చారు. టీడీపీ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని ఆయన అన్నారు. అది తప్పు ఇదిగో మన మినీ మేనిఫెస్టో.. ఈ పథకాలను ప్రజలలోకి తీసుకు వెళ్ళండి.. వైసీపీ పథకాలను తలదన్నే పథకాలు మనం అమలు చేస్తామని ప్రజలకు వివరించమని ఆయన పిలుపునిచ్చారు.

శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్, రామచంద్రపురం నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు ప్రారంభమైందే తెలుగుదేశంతో అని చెప్పారు. టీడీపీ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలను రద్దు





చేస్తారని వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆయన తప్పుబట్టారు. వృద్ధులకు, వితంతువులకు పెన్షన్లు ఇచ్చింది తెలుగుదేశం, పేద వారికి పక్కా ఇళ్ళు ఇచ్చింది తెలుగుదేశం.. పేదలకు సగం ధరకే జనతా వస్త్రాలు ఇచ్చింది తెలుగుదేశం... చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తరువాత మరిన్ని సంక్షేమ పథకాలను ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు. ఎస్సీ, బీసిలకు, కాపులకు చంద్రబాబు అమలు చేసిన పథకాలను ఆయన గుర్తు చేశారు.

అమలాపురం పార్లమెంట్ టీడీపీ ఇంఛార్జి గంటి హరీష్ బాలయోగి మాట్లాడుతూ దివంగత లోకసభ స్పీకర్, తన తండ్రి జిఎంసి బాలయోగి ఆశయాల సాధనకు తన వంతు కృషి చేస్తానన్నారు. కోనసీమ రైల్వే ప్రాజెక్టు సహా ఈ ప్రాంత అభివృద్ధి కోసం స్వర్గీయ బాలయోగి తలపెట్టిన ప్రాజెక్టులన్నీ పూర్తి చేసే దిశగా కృషి చేస్తానని తెలిపారు.

సభకు అధ్యక్షత వహించిన అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి మాట్లాడుతూ మినీ మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ హామీల గురించి వివరించారు. ముఖ్యంగా చంద్రబాబు ప్రకటించిన తల్లికి వందనం, మహాశక్తి, దీపం పథకం కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు వరమని ఆమె చెప్పారు. ఈ సభలో మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, మాజీ మంత్రులు గొల్లపల్లి సూర్యారావు, చిక్కాల రామచంద్రరావు, మాజీ ఎంపి ఎజెవి బుచ్చిమహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు బండారు సత్యానందరావు, చిల్లా జగదీశ్వరి, నర్సాపురం టిడిపి ఇంఛార్జి పొత్తూరి రామరాజు, రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధులు మోకా ఆనందసాగర్, పరిపెల్ల రాజేష్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు మెట్ల రమణబాబు, నామన రాంబాబు, డొక్కా నాథబాబు, జిల్లా టిడిపి ప్రధానకార్యదర్శి అల్లాడ స్వామినాయుడు, రాష్ట్ర టిడిపి కార్యదర్శులు పెచ్చెట్టి చంద్రమౌళి, మద్దాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, రాష్ట్ర తెలుగుయువత ప్రధాన కార్యదర్శి చెరుకూరి సాయిరామ్, జోన్-2 మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు రిష్యంత్ రాయ్, జిల్లా తెలుగుయువత అధ్యక్షులు చిలువూరి సతీష్ రాజు, జిల్లా తెలుగుమహిళ అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, టిడిపి సీనియర్ నాయకులు పేరాబత్తుల రాజశేఖర్, పోతుకుర్రు సత్తిబాబురాజు, సలాది బాబూరావు, ఆకుల రామకృష్ణ, పుల్లయ్యనాయుడు, బోళ్ళ ప్రసాద్, తోలేటి సత్తిబాబు, దంతులూరి శ్రీనివాసరాజు, మొల్లేటి శ్రీనివాస్, నేదునూరి వీర్రాజు, కొల్లాబత్తుల అప్పారావు, బొబ్బా ప్రభాత్, పడాల సూపర్, బోళ్ళ వెంకటరమణ, డివివి సత్యనారాయణ, పాలమూరి ధర్మపాల్, జాలెం సుబ్బారావు, నాగాబత్తుల సుబ్బారావు, గోగి రమేష్, వాసంశెట్టి రామకృష్ణ, సర్పంచులు ప్రత్తిపాటి ఉమామహేశ్వరి, బొండాడ నాగమణి, తెలుగుమహిళ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ మద్దుల రాజేశ్వరి, మోకా పార్వతి, మట్టపర్తి భారతి తదితరులు పాల్గొన్నారు.

**జోన్-3లో..**

రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్యూ జోన్-3 టిడిపి చైతన్య రథయాత్ర బుధవారం కృష్ణా జిల్లా మచిలీపట్నం పార్లమెంటు పరిధిలోని గన్నవరం నియోజకవర్గంలో నిర్వహించారు. నియోజకవర్గ పరిశీలకులు వద్రణం హరిబాబు , రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ. జగన్నాధరావు (బుల్లయ్య),ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుల సారథ్యంలో విజయవాడ రూరల్ లోని రామవరప్పాడు రింగ్ రోడ్ సెంటర్ నుండి బస్సుయాత్ర ప్రారంభించారు. అక్కడ నుండి విజయవాడ రూరల్ మండలం,నున్న గ్రామంలోని అంబేద్కర్,ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. పోలవరం కాలువ మట్టి అక్రమ మైనింగ్ తవ్వకాల వద్ద సెల్ఫీ తీసుకొని గన్నవరం మండలం సూరంపల్లి హరిజనవాడలోని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి

17లో..



చైతన్యరథం

# జగన్ పాలనలో రాష్ట్రం భ్రష్టు పట్టింది





16వ పేజి తరువాయి..

పూలమాల వేసి నివాళ్లు అర్పించి అనంతరం న్యూ బైపాస్ మీదుగా ముస్తాబాద్ - కొండపావులూరు మధ్య అక్రమ మైనింగ్ వద్ద సెల్ఫీ తీసుకొని అనంతరం గన్నవరం హెచ్‌సీఎ ల్ కంపెనీ వద్ద సెల్ఫీ అనంతరం, మధ్యాహ్నం గన్నవరం పార్టీ ఆఫీసులో భోజనం చేశారు. లంచ్ అనంతరం బాపులపాడు మండలం గన్నవరం టౌన్ నుండి మల్లవల్లి ఇండస్ట్రీ ఏరియా వద్ద అశోక్ లే ల్యాండ్ ఇండస్ట్రీస్ వద్ద సెల్ఫీ తీసుకొని అనంతరం ఉంగుటూరు మండలం పెద్ద అవుటుపల్లి జోసెఫ్ తంబీ చర్చి లో ప్రత్యేక ప్రార్థనలు జరిపించారు. అనంతరం పెద్ద అవుటుపల్లిలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన నియోజకవర్గ పరిశీలకులు వర్రణం హరిబాబు మాట్లాడుతూ ఒక దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబును కనీసం సస్పెండ్ చేయలేదని విమర్శించారు. పోలీసు రక్షణ కల్పించి మరీ సన్మాన సభలు జరుపుకోవడానికి అవకాశం కల్పించడం సిగ్గుచేటన్నారు.

ఈ కార్యక్రమంలో పోలీట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, శాసన మండలి సభ్యురాలు పంచుమర్తి అనురాధ, జాతీయ అధికార ప్రతినిధి గొట్టిపాటి వెంకట రామ కృష్ణ ప్రసాద్, మాజీ మంత్రి దేవినేని ఉమా, పెనమలూరు నియోజకవర్గ ఇంచార్జి బోడె ప్రసాద్, గుడివాడ నియోజకవర్గం ఇంచార్జి రావి వెంకటేశ్వర రావు,పెడన నియోజకవర్గ ఇంచార్జి కాగిత కృష్ణ ప్రసాద్, పామర్రు నియోజకవర్గ ఇంచార్జి వర్ల కుమార్ రాజా, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వెధవ్యాస్, రాష్ట్ర కార్యనిరవాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, రాష్ట్ర కార్యనిరవాహక కార్యదర్శి బచ్చుల సుబ్రహ్మణ్యం (బోస్ ), రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, గన్నవరం మండల పార్టీ అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వర రావు, బాపులపాడు దయాల రాజేశ్వరరావు, ఉంగుటూరు మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ రెడ్డి, విజయవాడ రూరల్ మండల పార్టీ అధ్యక్షులు గొడ్డలి చిన రామారావు, పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్, గూడవల్లి నరసయ్య, యార్లగడ్డ సుచిత్ర, ఆసిలేటి నిర్మల ,పొదిలి లలిత, మాల్యారి సత్య కళ్యాణి, కుర్ర నరేంద్ర, కోనేరు సందీప్, గుజ్జర్లపూడి బాబు రావు, పిన్నమనేని వేబకటేశ్వర రావు, పిన్నమనేని బాబ్జి, నిమ్మగడ్డ సత్యసాయి, లావు వంశీ కృష్ణ, వీరంకి గురుమూర్తి, కరసాని భాగ్యరావు, అంగర రంగనాథ్, పోతన స్వామి, మండలి వెంకట్రామ్ రాజా, ఆచంటి సునీత, అర్జ నగేష్, కోనేరు నాని, బాధర్ల కిషోర్ (వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి ), కొండేటి కొండలరావు (రాష్ట్ర రైతు అధికార పతినిధి ),కొండేటి వెంకటేశ్వర రావు, కిరణ్ కలపాల( రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు ), జాస్తి శశిధర్, మేడే పల్లి రమ్య తదితరులు పాల్గొన్నారు.

**జోన్ 4లో..**

రాజంపేట పార్లమెంట్‌లో భవిష్యత్తు గ్యారెంటీ చైతన్య రథయాత్రకు రాజంపేట నియోజకవర్గం రాజంపేట మండలం ఎస్ఆర్ పాళ్లెంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి గుడి దగ్గర బాణాసంచా, కేరళ డ్రమ్స్, డీజే, బైక్ ర్యాలీ తో నియోజకవర్గం, మండల, గ్రామ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు. గుడి దగ్గర నుంచి కాలినడకన 2కిలోమీటర్లు మేర పాదయాత్ర చేసి ఈద్గా దగ్గర సెల్ఫీ చాలెంజ్ చేశారు. ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన మీటింగ్‌లో నేతలు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ముస్లింలకు కల్పించిన ప్రయోజనాల గురించి వివరించారు. ఈద్గా మసీదుల అభివృద్ధికి, షాదీ మహాల్, రంజాన్ తోఫా ఇలాంటి పథకాల ద్వారా ముస్లింలకు మేలు చేసింది తెలుగుదేశం ప్రభుత్వమే అన్నారు. అక్కడి నుంచి ర్యాలీగా బయలుదేరి తిరుమల కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మధ్యాహ్నం భోజనం అనంతరం ర్యాలీగా రాజంపేట పట్టణం కూచివారిపల్లి వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అక్కడి నుంచి బయలుదేరి షిరిడీ సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలో రాజంపేట రైల్వే బ్రిడ్జి దగ్గర సెల్ఫీ దిగి తరువాత కిలోమీటర్ మేర పాదయాత్ర, బైక్ ర్యాలీ చేసుకుంటూ పట్టణంలోని ఎన్టీఆర్, గాంధీ, జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బోయనపల్లి దగ్గర ఏర్పాటుచేసిన రచ్చబండ కార్యక్రమానికి చేరుకున్న రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గం ముఖ్య నాయకులకు, తెలుగుదేశం కుటుంబ సభ్యులకు కార్యాకర్తలు బాణాసంచాతో ఘన స్వాగతం పలికి రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. రచ్చబండ కార్యక్రమంలో భవిష్యత్ గ్యారెంటీ మేనిఫెస్టో కరపత్రాలను ఆవిష్కరించారు. అక్కడే పల్లె నిద్ర నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, శాసన మండలి మాజీ చైర్మన్ షరీఫ్, మాజీ ఎమ్మెల్సీ, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు, మాజీ ఎమ్మెల్యే షాజహాన్, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పంతంగాని నరసింహ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి, నగరి నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ చెన్నూరు సుధాకర్, ఆర్టీసీ మాజీ రీజనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్, రాజంపేట పార్లమెంట్ బీసీ సంఘం అధ్యక్షుడు సురేంద్ర యాదవ్, రాష్ట్ర ,నియోజకవం, మండల, గ్రామ, క్లస్టర్, యూనిట్, బూత్ నాయకులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కలసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**జోన్ -5లో**

నంద్యాల నియోజకవర్గ ఇంచార్జ్ భూమా బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఇంచార్జి ఇంటిదగ్గర నుంచి బైక్ ర్యాలీ చేసి నంద్యాల పట్టణంలోని ప్రథమ నందీశ్వర దేవాలయంలో పూజలు చేసి భవిష్యత్తు భరోసా బస్సు యాత్ర ప్రారంభించారు. అనంతరం అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నందమూరి నగర్ వంతెన దగ్గర సెల్ఫీ ఛాలెంజ్ చేసారు. అనంతరం పాదయాత్రగా వెళ్లి టిడ్కో ఇళ్ళు దగ్గర సెల్ఫీ ఛాలెంజ్ చేసారు, శ్రీనివాస సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎన్టీఆర్ షాదీ ఖానా దగ్గర సెల్ఫీ ఛాలెంజ్ చేసారు, తరువాత నంద్యాల పంప్ హౌస్ దగ్గర సెల్ఫీ ఛాలెంజ్ చేసి ప్రెస్ మీట్ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఇంచార్జి మండ్ర శివానంద రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ భూమా బ్రహ్మానంద రెడ్డి ,రాష్ట్ర కమిటీ సభ్యులు వి.రామచంద్రరావు, జిల్లెల శ్రీరాములు, రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జయ సూర్య, రాష్ట్ర మహిళా కమిటీ సభ్యురాలు జైనాబి, నంద్యాల టౌన్ మహిళా అధ్యక్షురాలు విజయ గౌరి , నంద్యాల పట్టణ, రూరల్, గోస్పాడు మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులతో పాటు జిల్లాలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయి

**- నందికొట్కూరులో టీడీపీ నేతల భవిష్యత్తుకు గ్యారెంటీ**



నందికొట్కూరు (చైతన్యరథం): టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, మహానాడు వేదికగా చంద్రబాబునాయుడు విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాలు పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ నేతలు వ్యాఖ్యానించారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బుధవారం బ్రాహ్మణ కొట్కూర్, మండలం కోనేటి అమ్మపల్లె, పంచాయతీ గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దామోదరరెడ్డి, కోనేటమ్మ పల్లె టీడీపీ నాయకుడు రఘురామిరెడ్డి, బీ.హర్షవర్ధన్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, కురువ వెంకటేశ్వర్లు, భూపాల్ రమేష్ వినోద్, నాగన్న ప్రకాశం, కృష్ణ, రంగస్వామి, దర్శన, నాగ స్వామి, చంటన్న, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# మాట తప్పను.. మడమ తిప్పను.. అర్ధం ఇదేనా సీఎం ?

● అంగన్వాడీలకు ఇచ్చిన మాట తప్పిన సీఎం...! ● టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



అమరావతి (చైతన్యరథం): మాట తప్పను.. మడమ తిప్పను అనే పదానికి అర్ధం ఇదేనా సీఎం అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు ప్రశ్నించారు. ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేవిధంగా పాలన సాగించే ప్రభుత్వాలను చూసాము కానీ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను వంచించే ప్రభుత్వంగా చరిత్రలో నిలిచిపో యే ప్రభుత్వాన్ని నేడు రాష్ట్రంలో చూస్తున్నామని గంటా నూకరాజు వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు చేస్తున్న న్యాయమైన పోరాటానికి గంటా నూకరాజు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా వివిధ వర్గాల ప్రజలకు అనేక హామీలు ఇచ్చారని, వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారని అన్నారు. జగన్ రెడ్డి సర్కార్ ఇచ్చిన హామీల్లో మోసపోయిన వారిలో అంగ న్వాడీలు కూడా ఉన్నారని అన్నారు. వైసీపీ అధికారం లోకి వచ్చి నాలుగేళ్ల దాటుతున్నా అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని అన్నారు. అధికారంలోకి వస్తే జీతాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పిన సిఎమ్ నేడు ఎందుకు మౌనం వహిస్తున్నారని నిలదీశారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది మహిళా అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు రోడ్డు ఎక్కి 36గంటల పాటు నిర్విరామంగా వారి హక్కుల కోసం పోరాటం చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తుందని అన్నారు. వారు చేస్తున్న పోరాటం న్యాయబద్ధం అని మీకు తెలియదా..? అని అడిగారు. పక్క రాష్ట్రం తెలంగాణ కంటే కనీసం వెయ్యి రూపాయలు అయినా జీతం ఎక్కువ వచ్చేవిధంగా చేస్తానని పాదయాత్ర సందర్భంగా హామీ ఇచ్చారని కానీ నేడు తెలంగాణ కంటే రెండువేలు తక్కువ ఇస్తున్న సంగతి మీకు తెలుసా అని ప్రశ్నించారు. చాలీచాలని వేతనాలు ఇచ్చి రకరకాల యాప్‌లతో, పర్యవేక్షణ పేరుతో వేధింపులకు గురిచేయడం తగదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా భావించి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు నిలిపివేసిందని అన్నారు. వారు ప్రభుత్వ ఉద్యోగులు అయితే గ్రాట్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఈ.ఎస్.ఐ సదుపాయం ఎందుకు కల్పించడం లేదని అడిగారు. అంగన్వాడీలకు ఇచ్చిన హామీ మేరకు వారికి కనీసవేతనం 26,000/- లు ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి అంగన్వాడీల యొక్క న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని గంటా నూకరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# యువగళం పాదయాత్రకు బయలుదేరిన తెలుగు తమ్ముళ్లు

- టీడీపీ నాయకులు చింతల శ్రీనివాసులు పిలుపు

- యువగళం పాదయాత్రకు 50 వాహనాలతో భారీ కాన్వాయ్ ఏర్పాటు



ఉదయగిరి (చైతన్యరథం):ఆంధ్రావని అభివృద్ధి కొరకు ఇవ్వగలం పాదయాత్రతో ప్రజలతో మమేకమవుతూ ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూ ఉదయగిరి నియోజకవర్గంలోని కొండాపురం మండలంలో ముందుకు సాగుతున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువవగళం పాదయాత్రలో పాల్గొనేందుకు మండలంలోని టీడీపీ నాయకులు కార్యకర్తలు యువవదలమై కదిలి రావాలని ప్రముఖ వ్యాపారవేత్త సీతారాంపురం మండల టిడిపి నాయకులు చింతల శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఆయన ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొలినేని వెంకట రామారావు ఆదేశాల మేరకు 50 ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి 500 మంది టిడిపి నాయకులు కార్యకర్తలను లోకేష్ పాదయాత్రకు తరలించారు. ఈ సందర్భంగా చింతల శ్రీనివాసులు బసినేనిపల్లి గ్రామంలో బుధవారం మాట్లాడుతూ కుప్పంలోని వరదరాజుల స్వామి పాదాల చెంత తొలి అడుగుతో ప్రారంభమైన నారా లోకేష్ యువగలం జనగణమై మహాప్రభుజనమై అరాచక పాలకుల గుండెల్లో సింహ స్వప్నమై ప్రజలను చైతన్య పరుస్తూ లక్ష్యం దిశగా దూసుకుపోతుందన్నారు. ప్రజల కష్టాలు వింటూ కన్నీళ్లు తుడుస్తూ సాగుతున్న యువగళం పాదయాత్ర ఉదయగిరి నియోజకవర్గంలోని కొండాపురం మండలంలో కొత్తపల్లి వద్ద చారిత్రాత్మక 2000 కిలోమీటర్ల మజిలీకి చేరుకోవడం జీవితంలో మరుపురాని ఘట్టమన్నారు. అనంతరం బసినేనిపల్లి గ్రామంలో యువకులం పాదయాత్రకు రెండవ రోజు బయలుదేరనున్న భారీ వాహనాల కాన్వాయను జెండా ఊపి ప్రారంభించారు.

# వచ్చే ఎన్నికల్లో వైసీపీ తుడిచిపెట్టుకుపోతుంది

- మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్



గూడూరు (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో వైసీపీ తుడిచిపెట్టుకుపోతుందని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అన్నారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో ప్రతిపక్ష నేతలపై కేసులు బనాయించి దాడులు జరిపించడం తప్ప రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని, రాష్ట్రం అవినీతిలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. వైసీపీ నేతలు అక్రమ సంపాదనకు అలవాటు పడి రాష్ట్రాన్ని దోచుకు తిన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ తుడిచి పెట్టుకు పోవడం ఖాయమన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగలం పాదయాత్ర 2000కి.మీలు పూర్తి చేసుకున్న సందర్భంగా, లోకేష్‌కు సంఘీబావంగా గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి నాయకులు కార్యకర్తలతో కలసి పాశం సునీల్ కుమార్ సంఘీబావ ర్యాలి నిర్వహించారు.

# టీడీపీ ఇంటింటి ప్రచారానికి విశేష స్పందన



చంద్రగిరి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్ధి పులివర్తి నాని సతీమణి సుధారెడ్డి చంద్రగిరి పట్టణంలో మొదటి రోజు ఇంటి ఇంటి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. చంద్రగిరి నాగాలమ్మ, సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. పాతపేటలో ప్రతిఇంటికి వెళ్లి మహానాడులో ప్రకటించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను గురించి ఓటర్లకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని గత తొమ్మిది సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోలేదని అన్నీ వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధి రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు సీఎంగా గెలిపించుకోవాలని అందుకు ప్రతి నియోజకవర్గంలోని టీడీపీ కార్యకర్త చంద్రబాబు ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి వాళ్లకు వివరించాలని కోరారు.

# యువగళం పాదయాత్ర జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు మాలేపాటి

కావలి (చైతన్యరథం): కావలి పట్టణంలో బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి నియోజకవర్గం లోకేష్ పాదయాత్రను విజయవంతం చేసిన అభిమానులు కార్యకర్తలకు, నాయకులకు, రూరల్ ప్రజానీకానికి, పోలీస్ అధికారులకు ప్రజలందరూ కూడా ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. లోకేష్



పాదయాత్రకు జనంలేరంటూ వైసీపీ అసత్య ప్రచారం చేయడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమని ఆరోపించారు. సోషల్ మీడియాలో రాసినోళ్లకు, మాట్లాడినోళ్లకు కళ్ళున్నాయా అంటూ ప్రశ్నించారు. లోకేష్ బాబుకి వస్తున్న ప్రజాదారణ చూసి ఓర్వలేకనే పిచ్చిపిచ్చిగా మాటలు మాట్లాడుతున్నారని ఇటువంటి చౌకబారు వ్యాఖ్యలు చేస్తే తోలు తీస్తానని హెచ్చరించారు. వైసీపీ నాయకులు చేస్తున్న ఇటువంటి దుష్ప్రచారాలు చేయడం మాని, కావలి నియోజకవర్గంలో జరగాల్సిన అభివృద్ధిపై దృష్టి సారించాలని హితువు పలికారు.

ప్రాంతీయం

చైతన్యరథం

# కొండవీడు కోటలో మంత్రి రజిని దోపిడి రూ.20 కోట్లు

- టోల్‌గేట్ వసూలు తప్ప కొండవీడు కోటకు వైసీపీ చేసిందేమీ లేదు
- కొండవీడు కోట అభివృద్ధిపై వైకాపా ప్రభుత్వానికి, రజనికి ప్రత్తిపాటి సెల్ఫీ ఛాలెంజ్

**చిలకలూరిపేట (చైతన్యరథం):** కొండవీడు అగడ్తను మింగేసి మంత్రి రజని రూ.20 కోట్ల దోపిడీకి పాల్పడ్డారని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. కొండవీడు కోట అభివృద్ధి పనులపై వైసీపీ ప్రభుత్వానికి, మంత్రి రజనికి ప్రత్తిపాటి సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. పుట్టకోట వద్ద మట్టి తవ్వ కాలు, కొండవీడు కోట నగరవనం, ఘాట్ రోడ్ శిలాఫలకాల వద్ద ప్రత్తిపాటి సెల్ఫీ దిగారు. కొండవీడు కోటపై లక్ష్మీనరసింహస్వామి, శివాలయాలను ప్రత్తిపాటి దర్శించుకున్నారు. అనంతరం వెదుళ్ల, ముత్యాలమ్మ చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడుతూ... రాజధాని అమరావతి ప్రాంతంలో ప్రపంచ పర్యాటక కేంద్రం ఉండాలనే దూర దృష్టితో టీడీపీ హయాంలో రూ.90 కోట్లతో కొండవీడు కోటను అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. చంద్రబాబు ప్రత్యేక దృష్టితో కొండవీడు కోట ఘాట్ రోడ్, నగరవనం అభివృద్ధి చేసినట్లు తెలిపారు. వైసీపీ పాలనలో కొండవీడు కోటపై చెత్త డబ్బాలు తప్ప మరేమీ కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వ నాలుగున్నరేళ్లలో మంత్రి రజిని అధికారులతో కలిసి ఐదుసార్లు కొండవీడు కోటకు వచ్చి సోషల్ మీడియాలో హడావుడి చేశారే తప్ప ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి పనుల శిలాఫలకాలను ధ్వంసం



చేయడం తప్ప మరేమీ చేయలేదన్నారు. కొండవీడు కోటపై రూ.20 కోట్ల అభివృద్ధి పనులకు చంద్రబాబు జీవో కూడా జారీ చేశారని... ఆ పనులను కూడా పూర్తి చేయలేక పోయారని ప్రత్తిపాటి విమర్శించారు. టీడీపీ హయాంలో వివాదరహిత స్థలంలో విద్యుత్ ఉపకేంద్రం మంజూరు చేసి శంకుస్థాపన కూడా చేశామని... ఉద్దేశపూర్వకంగా కావాలనే ఆ స్థలాన్ని కాదని మరో చోటకు వివాదం చేశార న్నారు. కొండవీడు కోటపై విద్యుత్ సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన 3 ట్రాన్స్‌ఫార్మర్లను, దీపాలను కూడా తీసుకెళ్లారని.. అమ్ముకోవడానికి అవకాశం ఉన్న ప్రతి దాన్ని తీసుకెళ్లి విక్రయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొండవీడు కోట అభివృద్ధికి మంత్రి రజిని చేసింది ఏమీ లేకపోయినా టోల్‌గేట్ పెట్టి రూ.10 రుసుము వసూలు చేసుకుంటున్నారని అన్నారు. ప్రపంచ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉన్న కొండవీడు కోటపై పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ప్రత్తిపాటి మండిపడ్డారు. కొండవీడు కోటను అభివృద్ధి చేయకపోగా కొండవీడు అగడ్తను మింగేసి రూ.20 కోట్ల దోపిడీకి పాల్పడ్డారని ప్రత్తిపాటి ఆరోపించారు.



కొండవీడు అగడ్తలో 300 అడుగుల లోతున మట్టి తీసి అమ్ముకోవడం దారుణమని అన్నారు. యడ్లపాడు మండలంలో రోడ్లు అత్యంత అధ్వా నంగా ఉన్నాయని... కనీసం యడ్లపాడు-ఫిరంగి పురం రోడ్డు కూడా వేయలేరా అని ప్రశ్నించారు. తన హయాంలో వేసిన రోడ్లు తప్ప మంత్రి రజిని వేసిన ఒక్క రహదారి అయినా ఉందా అని ప్రశ్నించారు. రహదారులు కూడా వేయించలేక పోయిన రజినికి మంత్రి పదవి ఎందుకని... సహజవనరులు కొల్లగొట్టడానికా? వసూళ్లకా? దోచుకోవడానికా? అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు చేసిన పనులు కూడా చేయలేక పోతున్న మంత్రి రజిని సిగ్గుపడాలని.. ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో రజిని ఉన్నారని పుల్లారావు ధ్వజమెత్తారు.

## పల్లిపాడు నుండి టీడీపీలోకి 200 కుటుంబాలు చేరిక

**కోవూరు (చైతన్యరథం):** మాఫియాల అడ్డాగా మారిన కోవూరు నియోజక వర్గాన్ని కాపాడుకోవడం కోసం తెలుగుదేశంలో చేరామని ప్రకటించారు. ఇందుకూరుపేట మండలం పల్లిపాడు గ్రామ మాజీ సర్పంచ్ నెల్లూరు రవీంద్రా రెడ్డి, అయన అనుచరులు 200 కుటుంబాలు ఇందుకూరు పేట మండల పార్టీ అధ్యక్షుడు రావెల్ల వీరేంద్ర అధ్వర్యంలో కోవూరు నియోజకవర్గ ఇంచార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, కోవూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. తొలుత పోలంరెడ్డి దినేష్ రెడ్డి వారిని కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర భవిష్యత్తు కోవూరు నియోజకవర్గ అభివృద్ధి



తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అని నమ్మి నేడు రవీంద్రా రెడ్డి పార్టీలో చేరారని నేడు పార్టీలో చేరిన అందరికీ సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్నీ పంచాయితీల నుండి అనేక మంది నాయకులు పార్టీలో చేరడానికి సిద్దంగా ఉన్నారని ఊహించని రీతిలో చాలా మంది పార్టీలో చేరుతారని తెలిపారు.

## డానియల్, కృష్ణమోహన్‌లకు నివాళులర్పించిన ఇన్‌ఛార్జ్ శావల దేవదత్

**తిరువూరు (చైతన్యరథం):** గంపలగూడెం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇటీవల స్వర్గస్తులైన ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు స్వర్గీయ విస్రం డానియల్ , విసన్నపేట మాజీ ఎంపీటీసీ సభ్యులు స్వర్గీయ మాగంటి కృష్ణమోహన్ (చిట్టి బాబు) చిత్రపటానికి పూలమాల వేసి తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి శావల



దేవదత్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు రేగళ్ల వీరారెడ్డి , మాజీ జెడ్పిటిసి సభ్యులు దిరిశాల వెంకటకృష్ణా రావు , యనమద్ది పుల్లయ్య చౌదరి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి బూరుగు నారాయణ, కాజా రవికుమార్, దొంతాల బుచ్చి రామయ్య , గువ్వల వెంకటేశ్వర రెడ్డి , మందడపు జానకి రామ్, ఇనుగంటి మధుసూదన్ రావు, మానుకొండ రామకృష్ణ (ఎంఆర్‌కె), ఉన్నం రమేష్ టీడీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## పోలవరం కాలువపై భారీగా మట్టి తవ్వకాలు

- మండిపడ్డ టీడీపీ నేత కాగితకృష్ణప్రసాద్



**మచిలీపట్నం(చైతన్యరథం):** భవిష్యత్తుకు గ్యారెంటీ తొలిదశ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లడమే లక్ష్యంగా చైతన్య రథయాత్ర బస్సుయాత్రలో భాగంగా బుధవారం కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గ రామవరప్పాడు రింగు దగ్గర నుంచి ప్రారంభమైంది. సూరం పల్లి గ్రామం పరిధిలో వద్ద పోలవరం కాలువ ప్రాంతానికి చేరుకున్న యాత్ర... పోలవరం కాలువపై అధికార పార్టీ నేతలు దోచుకున్న మట్టి తవ్వకాల వద్ద రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మరియు పెడన నియోజకవర్గం టీడీపీ ఇన్ ఛార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ సెల్ఫీ దిగి జగన్ రెడ్డి ప్రభుత్వానికి విసిరారు. ఈ బస్సు యాత్రలో మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ, మండల నాయకులు, ముఖ్య నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది

- రైతులకి భారీ రాయితీతో 2వ విడత టాక్టర్లను పంపిణీ కార్యక్రమం చేపట్టిన ఎంపీ కేశినేని నాని

విజయవాడ (చైతన్యరథం): రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, రైతు బాగుండాలంటే వ్యవసాయం బాగుండాలని విజయవాడ టీడీపీ ఎంపీ కేశినేని నాని వ్యాఖ్యానించారు. బుధవారం విజయవాడలోని కేశినేని నాని భవన్ వద్ద రైతులకి భారీ రాయితీతో కూడిన 2వ విడత టాక్ట్రర్లను పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీ కేశినేని నాని చేపట్టారు. ఈ సందర్భంగా కేశినేని నాని మాట్లాడుతూ... ఒకప్పుడు మన దేశానికి బియ్యం ఇంపోర్ట్ చేసుకునే పరిస్థితి ఉండేదని, కానీ నేడు మన దేశంలో ఉత్పత్తి పెరిగినా రైతులకు గిట్టుబాటు ధర రావడం లేదన్నారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పటి నుంచి రైతు బాగుండాలనే ఆశయంతోనే తెలుగుదేశం పార్టీ పని చేస్తుందన్నారు. చంద్రబాబు హాయాంలో రాయితీతో అనేక మంది అన్నదాతలకు ట్రాక్టర్లు సబ్సిడీపై అందజేయడం జరిగిందన్నారు. టీడీపీ అధికారంలో లేకపోయినా రైతులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే మొదటి విడతగా 30, రెండో విడతగా 25 ట్రాక్టర్లు రాయితీతో అందిస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా టీడీపీ తరుపున రైతులకు భారీ డిస్కౌంట్ ఇచ్చి ట్రాక్టర్లు అందిస్తున్నామని నాని పేర్కొన్నారు. రైతులకు ఖర్చు తగ్గి ఆదాయం పెరగాలని, రాష్ట్రంలో వెయ్యికిపైగా ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ ద్వారా అందిస్తామని, రైతులందరు దీనిని సద్వినియోగం చేసుకోవాల న్నారు. వ్యవస్థలో మంచి, చెడు రెండు ఉంటాయని, వైసీపీ ప్రభుత్వం నియమించిన వాలంటీర్స్ వ్యవస్థ ప్రజల కోసం పనిచేయాలన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చినా వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామని, పార్టీలకు అతీతంగా వాలంటీర్లు పనిచేయాలని సూచించారు. ప్రజాప్రతినిధి అయినా.. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల కోసం పని చేయాల్సి ఉంటుందని కేశినేని నాని పేర్కొన్నారు.






గుడివాడ టీడీపీ ఇన్ ఛార్జ్ రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... రైతు కష్టాలు తెలిసిన వ్యక్తిగా ఎంపీ కేశినేని నాని తన సొంత నిధులతో పలవురు రైతులకు రాయితీతో ట్రాక్టుర్లు అందజేయడం చాలా సంతోషంగా ఉందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, కష్టపడి పండించిన పంటకు కనీసం గిట్టుబాటు ధర కల్పించడం ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. జగన్ రెడ్డి పాలనలో రైతులు దారుణమైన పరిస్థితుల్లో ఉన్నారని, ఒక్క ఛాన్స్ అని నమ్మించి మోసం చేసిన జగన్... రైతులకు కనీసం ధాన్యం సేకరించడానికి జూట్ బ్యాగ్ లు ఇవ్వలేని దుస్థితిలో ఉండటం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో టాఫే ట్రాక్టర్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ సాజిక పాల్, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ సోమశేఖర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గన్నే నారాయణ ప్రసాద్(అన్న), కోగంటి రామారావు, ఎన్టీఆర్ జిల్లా టిడిపి కార్యదర్శి శ్రీ వాసం మునెయ్య, కొండపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిబాబు, మాజీ డెప్యూటీ మేయర్ గోగుల వెంకట రమణ, కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధితులకు అండగా నిలిచిన టీడీపీ నేత వర్మ

- అర్హులైన వారికి టిడ్కో గృహాలు కేటాయించాలని డిమాండ్



పిఠాపురం (చైతన్యరథం) : టీడీపీ హయాంలో నిర్మించిన టిడ్కో గృహాలను లబ్ధిదారులకు మంజూరు చేయకుండా వాటిని పాడుపెట్టిన జగన్... వేల కోట్లు ఖర్చు చేసి మరి రంగులు అద్దుకోవడం దుర్మార్గమని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి వర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. పిఠాపురం టౌన్ లోని 15 వార్డు మోహన్ నగర్ కాలనీలో ఈనెల 10వ తేదిన అగ్ని ప్రమాధం సంభవించి పలు ఇళ్లు పూర్తిగా కాలిబూడిదైయ్యాయి. ఈ నేపథ్యంలో బుధవారం 15వ వార్డులో పర్యటించిన వర్మ బాధిత కుటుంబాలను పరామర్శించి రూ.5000 ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ... టీడీపీ హయాంలో ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వమే వ్యక్తిగత లోన్లు ఇచ్చేదని, కానీ వైసీపీ ప్రభుత్వం ఇళ్లు నిర్మించుకునేందుకు కనీస సాయం చేయకపోగా టీడీపీ హయాంలో నిర్మించిన ఇళ్లను కూడా కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు. ఇటీవల అగ్ని ప్రమాధంలో ఇంటికి కోల్పోయిన బాధితులకు ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని వర్మ డిమాండ్ చేశారు.

అనంతరం అనారోగ్యానికి గురైన పలువురు కార్యకర్తలను పరామర్శించిన వర్మ... ఇటీవల మరణించిన పార్టీ కార్యకర్త ఇంటికి వెళ్లి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం టౌన్ రెడ్డం భాస్కరరావు, వార్డు కౌన్సిలర్ రాయుడు శ్రీను, నాయకులు గొర్ల సత్తిబాబు, దుర్గాడ విజయలక్ష్మి, వోగేటి మురళి, నల్లా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

### ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే
# టీడీపీకి 108 స్థానాలు గ్యారెంటీ

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గడ్డ రామకృష్ణారెడ్డి



నంద్యాల (చైతన్యరథం): ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే టీడీపీకి 108 స్థానాలు గెలుచుకోవడం ఖాయమని, జగన్ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. పాదయాత్ర పేరుతో రాష్ట్రం నలుమూలల నుంచి ఎక్కడెక్కడ వనరులు ఉన్నాయో తెలుసుకుని వాటిని అధికారంలోకి వచ్చాక దోచుకోవడమే జగన్ రెడ్డి లక్ష్యమని కాబట్టే దోచుకో... దాచుకో తప్ప నాలుగేళ్లలో సాధించిందేమి లేదన్నారు. అమాయక ఆడబిడ్డలను మహిళలను ఓదారుస్తున్నట్టుగా మభ్యపెట్టి అధికారంలోకి వస్తే రాష్ట్రంతో పాటు విద్యార్థులు, ఉద్యోగస్తులు, నిరుద్యోగులు, బడుగు బలహీన వర్గాల భవిష్యత్తును మార్చి పడేస్తామంటూ బూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ప్రజల్ని గాలికొదిలేశారని మండిపడ్డారు.

# గ్రావెల్ దందాపై శాటిలైట్ చిత్రాలు బయట పెట్టాలి

- తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకునేది లేదు
- వెంకటాచలం మండల టీడీపీ అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్



**సర్వేపల్లి (చైతన్యరథం):** మసిపూసి మారేడు కాయ చేసి ప్రజలను మభ్య పెట్టాలంటే అది జరిగే పనే కాదని, ప్రజలు అంత అమాయకులుగా లేరనే విషయాన్ని అధికార పార్టీ నేతలు గ్రహిస్తే మంచిదని వెంకటాచలం మండల టీడీపీ అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్ పేర్కొన్నారు. వార్త పత్రికల్లో తప్పుడు కథనాలు, సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేయిస్తుండేది ఎవరో ప్రజలందరికీ తెలుసునని, గ్రావెల్ దందా చేసేది మీరైతే.. తప్పుడు ప్రచారం మాపై ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. గ్రావెల్ మాఫియా ఎవరి హయాంలో ఎంత మేర జరిగిందో తెలియాలంటే శాటిలైట్ చిత్రాలు బయటకు తీయాలని, ఎవరి హయాంలో గ్రావెల్ దోపిడీ జరిగిందో అంత తెలిసిపోతుందన్నారు. శవాలమీద చిల్లర వేరుకునే వాళ్లకుడా మా నాయకుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని విమర్శిస్తుంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో సర్వేపల్లి నియోజకవర్గంలోని పొదలకూరు మండలంలో ప్రభగిరిపట్నం కొండ, చిట్టేపల్లి తిప్ప, తోటపల్లి, గూడూరు మండలంలో కోడూరు చెరువు, ముత్తుకూరు మండలంలో పైనాపురం చెరువు, వెంకటాచలం మండలంలో సర్వేపల్లి రిజర్వాయర్, కసుమూరు కొండ, ఈదగాలి, రామదాసు కండ్రిగ, కంటేపల్లి గ్రామాలలో ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన పట్టా భూములు, కనుపూరు చెరువులో గ్రావెల్ దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. గ్రావెల్ దందా చేస్తుంది వైసీపీకి చెందిన వాళ్లేనని ప్రజలందరికి తెలిసినా అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడం దారుణమన్నారు. అధికార పార్టీ నేతలు మా పార్టీపై చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆపకపోతే చర్యలు తీసుకుంటామని రాజా యాదవ్ హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం, మా నాయకుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సర్వేపల్లి ఎమ్మెల్యేగా అఖండ మెజార్టీతో గెలుపొందడం తథ్యమని రాజా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కొణ్రకూటి పార్థసారథి నాయుడు, దాసి చక్రధర్, సండి రమణయ్య, గుమ్మ రాజగోపాల్, నలబాలపు వెంకటాద్రి, సండి రమేష్, గుండుబోయిన వెంకటేశ్వర్లు, తురక కృష్ణయ్య, మంగళంపురి రవి, ఆరుముళ్ళ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరు నెలలు ఓపికపట్టండి
# మన ప్రభుత్వం వస్తుంది

- గుంటూరు తూర్పు నియోజకవర్గంలో యానాది కాలనీ, దుర్గానగర్ కాలనీలలో నసీర్ పర్యటన



**గుంటూరు (చైతన్యరథం):** అధికారంలోకి రావడం కోసం సీఎం జగన్మోహన్‌రెడ్డి చెప్పని అబద్ధం లేదు... చేయని మోసం లేదు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వ్యక్తి ఈ రోజు రాష్ట్ర ప్రజల్ని గాలికొదిలేశారని గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్, జాతీయ అధికార ప్రతినిధి మహ్మద్ నసీర్ అహ్మద్ మండిపడ్డారు. బుధవారం తూర్పు నియోజకవర్గంలోని యానాది కాలనీ, దుర్గానగర్ కాలనీల్లో నసీర్ పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను నసీర్ దృష్టికి తీసుకొచ్చారు. కాలనీల్లో కనీస సౌకర్యాలైన తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ దీపాలు లేక అనేక అవస్థలు పడుతున్నామన్నారు. కాలనీ వాసుల ఇబ్బందులపై నసీర్ స్పందిస్తూ వైసీపీ అధికారంలోకి వచ్చాక పేదలు మరింత పేదలుగా మారారని, ఒక్క రూపాయికే ఇళ్లు ఇస్తామని హామీ జగన్... అధికారంలోకి వచ్చాక మాట మార్చి వేల రూపాయాలు ప్రజల నుంచి వసూల్ చేశారని అన్నారు. టీడీపీ హయాంలో నిర్మించిన టిడ్కో గృహాలను ఇంత వరకు లబ్ధిదారులకు కేటాయించకుండా వాటిని నాశనం చేస్తున్నారని అన్నారు. నగరంలో వర్షం కారణంగా కాలనీల్లోని రోడ్లపైకి మురుగు నీరు రావడంతో స్థానికులు అనేక అవస్థలు పడుతున్నా కార్పొరేషన్ సిబ్బంది కనీసం పట్టించుకున్న పాపాన పోవడం లేదన్నారు. ఒక వైపు విషజ్వరాలతో ప్రజలు అల్లాడిపోతున్న అధికార పార్టీ నేతలు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం దారుణమన్నారు. ఆరు నెలలు ఓపికపడితే టీడీపీ అధికారంలోకి వస్తుందని పేదలందరికి టిడ్కో గృహాలు మంజూరు చేస్తారని నసీర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలొ కార్పొరేటర్ ఎల్లావుల అశోక్, సయెద్ ఉస్మాన్, పఠాన్ జమీరు, షేక్ రియాజ్, రెహ్మాన్, ఖలీల్ మిరజా గఫ్ఫార్, రెహ్మాన్, ఇలియాస్, రియాసత్, ఆరిఫ్, ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి తిరుగుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేయమని అభ్యర్థన

- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి



**కమలాపురం (చైతన్యరథం):** గ్రామంలో ఇంటింటికి తిరుగుతు తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓట్లు వేయమని అభ్యర్థిస్తూ కమలాపురం మండలం పొడదుర్తి పంచాయతీలోని పొదదుర్తి, వెంకటాపురం, యర్రబల్లి, కొత్తపల్లి గ్రామాల నందు 'భవిష్యత్తుకు గ్యారంటీ' అనే కార్యక్రమానికి శ్రీ పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి హాజరవడం జరిగినది. తెలుగుదేశం అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యము, సంవత్సరమునకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితము, మహిళలకు 18 సంవత్సరములు పూర్తయిన వారికి నెలకు 1500 రూపాయలు వారికి వచ్చే బెనిఫిట్స్ తెలియజేస్తూ ఇంటింటికి తిరిగి గ్రామస్థులను కలుసుకోవడం జరుగుతున్నది. ఈ కార్యక్రమం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేశారు.



జగ్గయ్యపేట పట్టణంలో శ్రీరాం తాతయ్య అధ్వర్యంలో నిర్విరామంగా 373 రోజులుగా కొనసాగుతూ పేదవారి ఆకలి తీరుస్తున్న అన్నా క్యాంటీన్

చైతన్యరథం

# ఉత్తరాది అతలాకుతలం

## 100 మందికిపైగా మృతి

న్యూఢిల్లీ: గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు ఉత్తర భారతాన్ని అతలా కుతలం చేశాయి. అల్లకల్లోలం సృష్టిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా కురుస్తున్న కుంభవృష్టి వానలతో ప్రజలు అల్లాడుతున్నారు. దేశ రాజధాని ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కశ్మీర్, ఉత్తరా ఖండ్, ఉత్తర ప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్‌లలో వర్షాలు బీభత్సం సృష్టించాయి. నదులు, వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో మౌలిక సదుపాయలకు, సహాయక చర్యలకు అంతరాయం ఏర్పడుతోంది. ఇప్పటి వరకు 100 మందికిపైగా మృతి చెందినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

అత్యధికంగా హిమా చల్ ప్రదేశ్‌లోనే 80మంది వరకు ప్రాణాలు కోల్పో యారు. దీంతోపాటు ఆ రాష్ట్రంలో భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. పలుచోట్ల రోడ్లు కొట్టుకు పోవడం, కొండచరియలు విరిగి పడటం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. హిమాచల్ పర్వత ప్రాం తాల్లో దాదాపు 300మంది పర్యాటకులు చిక్కుకు పోయారు. పంజాబ్‌లో 15 మంది, ఉత్తరా ఖండ్‌లో గత 24గంటల్లో కొండ చరియలు విరిగిపడి 9 మంది చనిపోగా.. 13 మంది గాయపడ్డారు. హిమాచల్ ప్రదేశ్‌లో జరిగిన ఆస్తినష్టమే రూ.4,000 కోట్లకు పైగా ఉంటుందని అంచనా.

## 1978 తర్వాత యమున ఉగ్రరూపం

మరోవైపు ఢిల్లీలో యుమునా నది ఉగ్రరూపం దాల్చింది. ప్రమాదకర స్థాయి అయిన 205.33 మీట ర్లను దాటి 207.18మీటర్లకు చేరింది. గత పదేళ్లలో ఇదే అత్యధికం. చాలావరకు లోతట్టు ప్రాంతాలు జల మయమయ్యాయి. ఈ నీటిమట్టం 207.49 మీటర్లకు చేరే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఈస్థాయి నీటిమట్టం 1978లో నమోద్కెంది. హరియాణా రాష్ట్రం భారీస్థాయిలో నీటిని దిగువకు వదులుతుండటంతో పాత యుమున వంతెనపై ట్రాఫిక్‌ను పూర్తిగా నిలిపి వేశారు. ఢిల్లీలో వర్షాల కారణంగా ఇప్పటివరకు ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు.

## ఉత్తరాఖండ్‌లో రెడ్ అలర్ట్

ఉత్తరాఖండ్‌లో నాలుగు జిల్లాలకు బుధవారం ప్రభుత్వం రెడ్‌అలర్ట్ ప్రకటించింది. నైనిటాల్, చం పావత్, ఉదమ్‌సింగ్‌నగర్, పౌరీగఢ్‌వాల్ జిల్లాలకు ఇది వర్తిస్తుంది. హరిద్వార్, దేహ్రదూన్, తెహరీ గఢ్ వాల్, రుద్రప్రయాగ్ జిల్లాలో ఆరెంజ్ అలర్ట్‌లు జారీ చేశారు. మరోవైపు పంజాబ్‌లో ఘగ్గర్ నదిపై ఉన్న మూనక్ వద్ద ఓ ఆనకట్ట మూడు చోట్ల దెబ్బతింది. దీంతో పలుగ్రామాలు నీటమునిగాయి. మరమ్మతు లు నిర్వహించకపోవడతోనే ఈఆనకట్ట దెబ్బతిన్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. ఫుల్లాడు, మక్రౌద్, చందు వద్ద అనకట్టకు గండ్లుపడ్డాయి. ఘగ్గర్ నదిలో ప్రమా దకర స్థాయి కంటే రెండు అడుగులు ఎత్తులో నీరు



ప్రవహిస్తోంది.

## వరద బాధితులతో కలిసి సీఎం భోజనం

కసోల్, మణికరణ్, ఖీర్ గంగా, పుల్గా ప్రాంతా ల్లో హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్‌వీందర్ సింగ్ సుఖు ఏరియల్ సర్వే నిర్వహించారు. కులు లోని సైన్జ్ ప్రాంతంలోనే దాదాపు 40 దుకాణాలు, 30 ఇళ్లు కొట్టుకుపోయాయి. కులులో చిక్కుకు పోయిన పర్యాటకులతో ముఖ్యమంత్రి సంభాషించి, వారితో కలిసి భోజనం చేశారు.

## 15 వరకు పాఠశాలలు బంద్

హిమాచల్‌ప్రదేశ్‌లో అన్ని ప్రభుత్వపాఠశాలలను ఈనెల 15వరకు మూసివేస్తున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో సంభవించిన విపత్తుల నేపథ్యంలో బాధిత కుటుంబాలందరికీ ముఖ్యమంత్రి రూ.లక్ష పరిహారాన్ని ప్రకటించారు.

## వరదల్లో చిక్కుకొన్న ఇజ్రాయెల్ పర్యాటకులు

ఇజ్రాయెల్ నుంచి వచ్చిన 100 మందికి పైగా పర్యాటకులు భారీవర్షాల కారణంగా వరదల్లో చిక్కు కున్నారు. ఈ విషయాన్ని ఆ దేశ విదేశాంగశాఖ వెల్లడించినట్లు టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్ పత్రిక పేర్కొంది. ఆందోళనకు గురైన వారి బంధువులు బాధితులతో సంప్రదించేందుకు యత్నిస్తుండగా సాధ్యం కావడంలేదని అధికారులు పేర్కొన్నారు.

భారత్‌లో చాలా చోట్ల వర్షాలకు కమ్యూనికేషన్ వ్యవస్థలు దెబ్బతినడంతో ఈ పరిస్థితి తలెత్తిందని ఢిల్లీలోని ఇజ్రాయెల్ కాన్సులేట్ భావిస్తోంది. భారత లోని అధికారులతో కలిసి పర్యాటకుల జాడను గుర్తించేందుకు యత్నిస్తున్నట్లు ఆ దేశ విదేశాంగ శాఖ వెల్లడిరచింది. తమ దేశస్థులకు ప్రమాదం జరిగినట్లు ఇప్పటి వరకు ఎటువంటి సమాచారం లభించలేదని పేర్కొంది.

## హిమాచల్ ప్రదేశ్‌లో భారీగా నష్టం

ఒక్క హిమాచల్ ప్రదేశ్‌లోనే గతమూడు రోజు ల్లో వరద ఉద్ధృతికి, కొండ చరియలు విరిగిపడిన ఘటనల్లో 80మంది మృత్యువాత పడ్డారు. రాష్ట్రం లో 1,300 రోడ్లు, 40 ప్రధాన బ్రిడ్జిలు దెబ్బతిన్నా యి. 1,284 రూట్లలో బస్సు సర్వీసులను నిలిపి వేసినట్లు అధికారులు వెల్లడిరచారు. వరదలకు, కొండ చరియలు విరిగిపడటం, రోడ్లు దెబ్బతినడం కారణంగా చండీగఢ్-మనాలి, సిమ్లా-కల్కా జాతీయ రహదారులు మూసివేయడంతో సిమ్లా మనాలితో సహా అనేక ప్రాంతాలలో నిత్యావసర వస్తువుల సరఫరాకు అంతరాయం ఏర్పడిరది. సిమ్లా, సిర్మౌర్, కిన్నౌర్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వరదలు వచ్చే అవకాశం ఉందని వాతా వరణశాఖ హెచ్చరించింది. హిమాచల్ ప్రదేశ్‌లో ప్రతికూల వాతావరణం కారణంగా చంద్రేతల్ ప్రాంతంలో 300 మందికి పైగా చిక్కుకు పోయారు. వారిలో అత్యధికులు పర్యాటకు లే ఉన్నారు. ఈ రాత్రికి వారిని సురక్షిత ప్రాంతా లకు తరలించే అవకాశాలున్నాయి. పలు రాష్ట్రాల్లో వర్షాలు తగ్గడంతో సహాయ చర్యలు ముమ్మరం చేశారు. హర్యానాలోని అంబాలాలో ఓగురుకుల పాఠశాల హాస్టల్లోకి వరద నీరు ప్రవేశించడంతో 730 విద్యార్థినులను సురక్షిత ప్రాంతానికి తరలిం చారు. ఉత్తరాఖండ్‌లోని చమోలి జిల్లా సరిహద్దు లోని జుమ్మాగఢ్ నదిపై ఉండే ఓ వంతెన వరద ధాటికి కొట్టుకుపోయింది.

# బెంగళూరు ప్రతిపక్షాల భేటీకి 24 పార్టీలు

### అందరికీ ఆహ్వానం పలికిన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే

బెంగళూరు (కర్ణాటక): కర్ణాటక రాజధాని బెంగళూరులో ఈ నెల 17-18 తేదీల్లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించనున్న రెండో ప్రతిపక్ష ఐక్య సమా వేశానికి కనీసం 24రాజకీయ పార్టీల అగ్రనేతలు హాజరు కానున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు బీజేపీకి వ్యతిరేకంగా ఐక్య ఫ్రంట్‌ను ఏర్పాటుచేసే క్రమంలో ప్రతిపక్ష పార్టీల ప్రయత్నా లకు ఎనిమిది కొత్తపార్టీలు తమ మద్దతు తెలిపా యి. గత నెల బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన ప్రతిపక్షాల తొలి సమావేశం తర్వాత, కర్ణాటక లోని బెంగళూరులో జరగనున్న రెండవ సమా వేశానికి 24రాజకీయ పార్టీల అగ్రనేతలు హాజరుకానున్నారు అని సంబంధిత వర్గాలు తెలిపాయి. మరుమలార్చి ద్రవిడ మున్నేట్ర కజగం (ఎండీ ఎంకే), కొంగు దేశ మక్కల్ కట్చి(కేడీఎంకే), విడుతలై చిరుతైగల్ కట్చి(వీసీకే), రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ (ఆర్ఎస్‌పీ), ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్, ఇండి యన్ యూనియన్ ముస్లిం లీగ్, కేరళ కాంగ్రెస్ (జోసెఫ్), కేరళ కాంగ్రెస్(మణి) కొత్తగా ఈ సమా వేశంలో చేరబోతున్నాయి. ప్రతిపక్ష పార్టీల సమా వేశానికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ కూడా హాజరుకానున్నారు. ముఖ్యంగా ఎండీఎం కే, కేడీఎంకే పార్టీలు గతంలో బీజేపీకి మిత్ర పక్షలుగా ఉండటం గమనార్హం. ఈ సమావేశానికి హాజరు కావాలంటూ వివిధపార్టీల నేతలను కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే ఆహ్వానించారు. గతనెల 23న బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ అధ్యక్షతన పాట్నాలో జరిగిన విపక్ష సమావేశంలో తాము పాల్గొన్న విషయాన్ని కాంగ్రె స్ అధ్యక్షుడు ప్రతిపక్ష పార్టీ అగ్ర నేతలకు రాసిన లేఖలో గుర్తుచేశారు. ఆసమావేశంలో.. మన ప్రజా స్వామ్య రాజకీయా లకు ముప్పు తెస్తున్న వివిధ ముఖ్యమైన అంశాలపై చర్చించగలిగాము. వచ్చే సార్వత్రికఎన్నికలలో ఐక్యంగా పోరాడేందుకు ఏకగ్రీవంగా ఒక అంగీకా రానికి వచ్చాము. సమావేశం బాగా విజయవంత మైంది అని ఖర్గే తన ఆహ్వాన లేఖలో పేర్కొన్నారు. జూన్ 23న పాట్నాలో 15కి పైగా పార్టీలు హాజ రైన తొలి ప్రతిపక్ష ఐక్యత సమావేశాన్ని బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఏర్పాటు చేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, ఎన్సీపీ అధినేత శరద్‌పవార్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# రన్‌వే పై అదుపుతప్పిన విమానం



బెంగళూరు: బెంగళూరు ఎయిర్ పోర్టులో సాంకే తిక కారణాల వల్ల వెన క్కు మళ్లిన ఓ విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్ సమయంలో రన్‌వేపై అదుపు తప్పింది. అయి తే ఎట్టకేలకు విమానం సురక్షి తంగా ల్యాండ్ అవడంతో ప్రమాదం తప్పింది. హిందు స్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ఎయిర్‌పోర్టు నుంచి బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి బయ ల్దేరిన ప్రీమియర్ 1ఏ విమానం వీటీ-కేబీఎన్‌లో సాం కేతిక సమస్య తలెత్తింది. ఈ విమానం టేకాఫ్ అయిన తర్వాత ముందు వైపునున్న నోస్ ల్యాండింగ్ గేర్ వెనక్కు రాలేదు. దీంతో విమానాన్ని వెంటనే వెనక్కి మళ్లించారు. కాగా, ఎమర్జెన్సీ ల్యాండిరగ్ సమయంలో రన్‌వేపై నీరు నిలిచి ఉండగా, ఆ నీటిలోనే విమానం ముందుకెళ్లింది. అప్పటికే నోస్ ల్యాండింగ్ గేర్ సరిగా లేకపోవడంతో ఒక్కసారిగా ముందుకు దొర్లింది. దీంతో విమానం ముందు భాగం రన్‌వేను తాకి కొంతదూరం అలాగే ముందుకెళ్లింది. ఎట్టకేలకు విమానం సురక్షితంగా ల్యాండ్ అయినట్లు డీజీసీఏ వెల్లడించింది. ఘటన సమయంలో విమానంలో ఇద్దరు పైలట్లు మాత్రమే ఉన్నారు. ప్రయాణికులెవరూ లేరని డీజీసీఏ తెలిపింది.


చైతన్యరథం

# జపాన్, నాటో కొత్త ఒప్పందం

## సైబర్-సెక్యూరిటీ సహా పలు రంగాల్లో భాగస్వామ్యానికి అంగీకారం

టోక్యో: సైబర్-సెక్యూరిటీ సహా పలు రంగాల్లో కలిసి పనిచేసేందుకు జపాన్, నాటో మధ్య అంగీకారం కుదిరింది. లిథుయేనియా రాజధాని విల్నియస్‌లో జరుగుతున్న నాటో శిఖరాగ్ర సమావేశంలో జపాన్ ప్రధాని ఫుమియో కిషిడా కూడా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో జపాన్, నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ (నాటో) కొత్త భాగస్వామ్య కార్యక్రమానికి అంగీకరించడాన్ని జపాన్ ప్రధాని ఫుమియో కిషిడా బుధవారం స్వాగతించారు.

సైబర్-సెక్యూరిటీతో సహా కొత్త రంగాలలో సహకారాన్ని మరింతగా పెంచుకోవడానికి ఎదురుచూస్తున్నానని నాటో చీఫ్ జెన్స్ స్టోల్టెన్‌బర్గ్‌తో కలిసి ఒక సంయుక్త ప్రకటనలో కిషిడా పేర్కొన్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంతో నాటో అనుబంధం




పెరుగుతున్నందున ఆ సంస్థతో సహకారాన్ని మరింతగా పెంచుకోవాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. చైనా తన సైనిక ఉనికిని ప్రమాదకరంగా పెంచుకుంటున్న నేపథ్యంలో ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చురుకుగా ఉండాలని నాటో భావిస్తోంది. అందులో భాగంగానే ఆసియాతో కొత్త భాగస్వామ్య కార్యక్రమాలు పెంచుతోంది.

చైనా భారీ సైనిక సమీకరణ, అణు బలగాల విస్తరణపై నాటో ఆందోళన చెందుతోందని, మరో పక్క ఉత్తర కొరియా క్షిపణులను ప్రయోగించడాన్ని ఖండిస్తున్నట్లు నాటో చీఫ్ స్టోల్టెన్‌బర్గ్ ప్రకటనలో తెలిపారు. నాటోకు జపాన్ కంటే దగ్గరగా మరే ఇతర భాగస్వామి లేదని ఆయన అన్నారు, ఆసియా కు యూరప్ ఎంత ముఖ్యమో, ఐరోపాకు ఆసియా కూడా అంతే ముఖ్యం అన్నారు. కాగా లిథువేనియా రాజధాని విల్నియస్‌లో జరిగిన రెండురోజుల శిఖరాగ్ర సమావేశంలో నాటో విడుదల చేసిన ప్రకటనపై చైనా స్పందిస్తూ తమ సైనిక కూటమి ప్రయోజనాలు, భద్రతను నాటో సవాలు చేసిందని పేర్కొంది. ఆసియా-పసిఫిక్ ప్రాంతం లోకి తూర్పు వైపు నాటో కదలికలను తాము వ్యతిరేకిస్తున్నట్లు చైనా పేర్కొంది. బీజింగ్ హక్కులకు భంగం కలిగించే ఏ చర్యనైనా దృఢమైన ప్రతిస్పందనతో ఎదుర్కొంటామని హెచ్చరించింది.

## 11 రష్యా డ్రోన్‌లను కూల్చేశాం: ఉక్రెయిన్

కీవ్(ఉక్రెయిన్): తమ దేశం పైకి వస్తున్న రష్యాకు చెందిన 11డ్రోన్‌లను కూల్చి వేశామని ఉక్రెయిన్ బుధవారం ప్రకటించింది. లిథుయేనియా రాజధాని విల్నియస్‌లో అధ్యక్షుడు వోలోడి మిర్ జెలెన్స్కీతో నాటో నాయకులు సమావేశానికి సిద్ధమవుతున్న తరుణంలో, రాజధాని కీవ్‌పై వరుసగా రెండవ రాత్రి రష్యాడ్రోన్‌లు దూసుకువచ్చాయని, వాటిలో 11డ్రోన్‌లను మంగళవారం రాత్రి కూల్చి వేసినట్లు ఉక్రెయిన్ తెలిపింది.

మొత్తం 15కమికేజ్ డ్రోన్లు ఈ దాడుల్లు పాల్గొన్నాయి. వాటిలో పదకొండు ధ్వంసమ య్యాయని ఉక్రెయిన్ వైమానిక దళం తెలిపింది. మధ్య ఉక్రెయిన్‌లోని చెర్కాసీ ప్రాంత గవర్నర్ ఇగోర్ టబురెట్స్ మాట్లాడుతూ ఒక డ్రోన్ భవనాన్ని ఢీకొట్టడంతో మంటలు చెలరేగి ఇద్దరు వ్యక్తులు కాలినగాయాలతో ఆసుపత్రి పాలయ్యారని తెలిపారు. రాజధాని కీవ్‌పైనా డ్రోన్ దాడి జరిగిందని మిలటరీ అధికారులు తెలిపారు. అయితే ఎన్ని డ్రోన్‌లు ఈ దాడిలో పాల్గొన్నాయో చెప్పలేదు. కీవ్ చుట్టూ ఉన్న గగనతలంలో ఉన్న అన్ని శత్రు లక్ష్యాలు గుర్తించి, ధ్వంసం చేశామన్నారు. మంగళవారం నాటి నాటో శిఖరాగ్ర సదస్సు మొదటి రోజున, ఒడెసా ప్రాంతంలోని దక్షిణఓడరేవులో ధాన్యంనిల్వలను లక్ష్యంగా చేసుకుని రష్యా డ్రోన్ దాడులు జరిపిందని ఉక్రెయిన్ తెలిపింది. రెండు రోజుల్లో మొత్తం 26 రష్యా డ్రోన్‌లను కూల్చివేసినట్లు ఉక్రెయిన్ సైన్యం మంగళవారం తెలిపింది.

# చైనాలో భారీ వరదలు

**40,000 మందికి పైగా ప్రజలు తరలింపు**

**పదుల సంఖ్యలో మృతులు**

**దెబ్బతిన్న వందలాది ఇళ్లు**



బీజింగ్: వరదల కారణంగా చైనాలోని సిచువాన్ ప్రావిన్స్‌లో 40,000 మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు జాతీయ మీడియా బుధవారం తెలిపింది. దేశంలోని అనేక ప్రాంతాలలో భారీ వర్షపాతం నమోదయింది. గత కొద్ది రోజులుగా అసాధారణ రీతిలో భారీవర్షాలు వివిధ ప్రాంతాలను కకావికలం చేశాయి. వరదలు, మట్టి ప్రవాహాలతో పదుల సంఖ్యలో ప్రజలు మృతి చెందారు. వందలాది ఇళ్లు దెబ్బతిన్నాయి. మౌలిక సదుపాయాలు దారుణంగా దెబ్బ తిన్నాయి. ప్రపంచంలోని అనేక ఇతర ప్రాంతాల్లోనూ ఇలాంటి పరిస్థితులే నెలకొనటం పట్ల అంతటా ఆందోళన వ్యక్తమవుతోంది. వాతావరణ మార్పుల వేగం గురించి కొత్త భయాలను పెంచుతోంది. సిచువాన్ ప్రావిన్స్‌లోని యాన్ నగరంలో సుమారు 14 గంటల్లో 300.7 మిమీ వర్షం కురిసింది. ఆకస్మిక వరదలు, బురద ప్రవాహాలు ఇళ్లను నాశనంచేశాయి. హెనాన్ ప్రావిన్స్ రాజధాని జెంగ్‌జౌలో భారీవర్షాల కారణంగా నాలుగు అంచెల హెచ్చరిక వ్యవస్థలో అతి తీవ్రమైన రెడ్ అలర్ట్‌ని జారీచేశారు. ఇక్కడ పలు ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైంది. చైనా వాతావరణ యంత్రాంగం ప్రకారం, జియాంగ్సు ప్రావిన్స్‌లోని గ్వాన్యున్ కౌంటీలో సోమవారం రాత్రి 275.4 మిమీ వర్షం పడింది. టిబెట్ ప్రాంతం సహాపలు ప్రావిన్సులకు గురువారం ఉదయం వరకు భారీ వర్ష హెచ్చరికలు జారీ చేశారు. ఆ ప్రాంతాల్లో కొన్ని గంటల్లో 70 మి.మీ కంటే ఎక్కువ వర్షం కురిసే అవకాశం ఉందని, అలాగే ఉరుములు, ఈదురు గాలులు, వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉందని జాతీయ వాతావరణ కేంద్రం తెలిపింది. జూలై అంతటా తీవ్ర వాతావరణ, భౌగోళిక విపత్తుల గురించి అధికారులు పదేపదే హెచ్చరిస్తున్నారు.

# మెక్సికో పేలుళ్లలో ముగ్గురు పోలీసు అధికారులు మృతి

## 10 మందికి గాయాలు

గ్వాడలజారా(మెక్సికో): మెక్సికో దేశంలోని జాలిస్కోలో మంగళవారం జరిగిన పేలుళ్లలో ముగ్గురు పోలీసు అధికారులు మరణించారు. 10 మంది గాయపడ్డారు. మెక్సికో రాష్ట్ర ప్రాసిక్యూటర్ల కార్యాలయానికి చెందిన పోలీసు అధికారులు, సిబ్బంది కారులో వెళుతుండగా ఈపేలుడు జరిగింది. భద్రతా అధికారులు ప్రయాణిస్తున్న వాహనం సమీపంలో పేలుడు సంభవించింది. ఈ దాడిలో ముగ్గురు పోలీసు అధికారులు మృతిచెందారు. అలాగే 10



మంది గాయపడ్డారని గవర్నర్ ఎన్రిక్అల్ఫారో ట్విట్టర్‌లో తెలిపారు. వ్యవస్థీకృత నేరసమూహాల సామర్థ్యం చాటే సంఘటన ఇది అన్నారు. ఇది మెక్సికన్ రాష్ట్రానికి వ్యతిరేకంగా వ్యవస్థీకృత నేరముఠాలు విసిరిన సవాలుగా భావిస్తున్నామన్నారు. పశ్చిమ రాష్ట్రం మెక్సికోలో అత్యంత శక్తివంతమైన మాదక ద్రవ్య స్మగ్లింగ్ ముఠాలకు జాలిస్కో స్థావరంగా మారింది. ఈ ముఠాలు దేశవ్యాప్తంగా విస్తరించి కార్యకలాపాలు జరుపుతున్నాయి. మెక్సికోలో కార్-బాంబ్ దాడులు చాలాఅరుదు. 2006లో మాదక ద్రవ్యాల వ్యతిరేక దాడిని దేశ మిలిటరీ ప్రారంభించినప్పటి నుండి, మెక్సికోలో 3,40,000లకు పైగా హత్యలు,దాదాపు 100,000 అదృశ్యాలు నమోదయ్యాయి.

## పోలీసు జాగిలం కరిచిందంటూ కోర్టుకెక్కిన దొంగ

లండన్: దొంగిలించిన మోటార్‌సైకిల్‌ను పారిపోతున్న వ్యక్తిని పోలీసులు వెంబడించి పట్టుకునే క్రమంలో పోలీసు జాగిలం తనను కరిచిందంటూ ఆ దొంగ ఎదురు కేసు పెట్టాడు. ఇంగ్లాండ్‌లో జరిగిన ఈ ఉదంతానికి సంబంధించిన వివరాలు..ఈస్ట్ యార్క్‌షైర్‌లోని ఒకమాల్‌లోని పార్కింగ్ ప్రాంతం నుండి గతనెలలో 24ఏళ్ల సోనీ స్టో అనే యువకుడు మోటార్‌సైకిల్‌ను దొంగిలించాడు. అతడు బర్గర్‌కింగ్ అవుట్‌లెట్ వద్ద కనబడటంతో పోలీసులు వెంబడించారు. ఈ క్రమంలో రెండు పోలీసు జాగిలాలు అతడి వెంటపడి మోటార్ సైకిల్ నుండి కిందకి దించాయి,వాటిలో ఒకటి సోనీ స్టో కడుపు మీద కరిచింది. పోలీసు పెట్రోలింగ్ కారుఅతనిని ఢీకొట్టడంతో ఎడమ కాలు విరిగింది. తనను రెండు పోలీసు కుక్కలు కరిచాయని స్టో తరువాత కోర్టులో కేసు వేశాడు. తన గాయానికి కుట్లు కూడా పడ్డాయని చెప్పాడు. తనకు పరిహారం ఇప్పించాలని కోరాడు. దీనిపై కోర్టు ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. కాగా మోటార్‌సైకిల్ దొంగిలించిన నేరానికి స్టోకు కోర్టు నాలుగున్నర సంవత్సరాల శిక్ష విధించింది. మూడు సంవత్సరాల మూడు నెలలపాటు డ్రైవింగ్ చేయకుండా నిషేధించింది.

# కియా పెనుగొండకు రాక "బాబు" భగీరథ ప్రయత్నమే

630మెయిల్స్.. 5సార్లు ద్వైపాక్షిక భేటీలు..
సౌత్ కొరియాకు 3సార్లు ప్రతినిధి బృందాలు..
ఒకసారి స్వయంగా తానే పర్యటన..
2సార్లు కంపెనీ ప్రెసిడెంట్‌తో మీటింగ్స్..





## ఒప్పించారు.. మెప్పించారు... సాధించారు...

**2014లో**
"కియా" కబురందింది..

**2015లో**
ప్రతినిధి బృందాలను పంపడం..

**2016లో**
తానే స్వయంగా వెళ్లడం..

**2017లో**
ఏప్రిల్‌లో ఒప్పందం..

**2017లో**
నవంబర్‌లో కన్‌స్ట్రక్షన్

**2018లో**
ఫ్రేమ్ ఇన్‌స్టలేషన్..




## 2019లో ట్రయల్ ప్రొడక్షన్.. ఫస్ట్ కియా కార్ ఆన్ రోడ్స్..

